శ్రీ కె. ఎల్. నరసింహారావు : అధ్యక్ష, వారు చెప్పింది correct కాదు. Ordinance రద్దు కావడానికి constitution ను అనుసరించి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి అసెంబ్లీ సమావేశము అయిన తరువాత ఆరు వారాల లోపల దానిని pen చేయకపోతే, అసెంబ్లీలో అది approve చేయకపోతె, అది రద్దు అవుతుంది. రెండవది— resolution ద్వారా దానిని disapprove చేస్తే రద్దు అయిపోతుంది, ఇప్పుడు resolution ద్వారా disapprove చేస్తాము అనుకోంచె; ఈ వేళటి వరకు దాని life legal గా ఉన్నట్లే. కాని resolution pass అయి మరు క్షణం నుంచి మాత్రమే దాని life పోతుంది. అందువల్ల resolution pass అయ్యేదాకా ఆ ordinance order తోనే ఉంటుంది; గాని resolution pass అయిన తరువాత ఆ ordinance రద్దు అయిపోతుంది. అది రద్దు అయినప్పుడు in between time ఏదైతే ఉన్నదో దాని విషయంలో గవర్నమెంటు వేరేబిల్లు తీసుకు రావలసి వస్తుంది, అట్లా కాకుంటా మేము దాంట్లో retrospective effect పెట్టలేదు. కాబట్టి resolution కు ఏమీ దక్కరాదని చెప్పడం సరియైనదికాదు.

Mr. Speaker: Mr. Gopalakrishnayya, with regard to your point that your resolution should take priority over the Government Bill, I am disallowing it. So far as the admissibility of the resolution itself is concerned, I am not now giving my ruling.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసన్నపేట): అధ్యక్ష, ఒక-చిన్న మనవి ఒక సభ్యుడు 3rd December న ఒక resolution move చేశారు. ఆ resolution ఏమిటో అది ఇంతవరకు సభ్యులకు circulate చేయబడలేదు. అది మళ్ళీ ఇప్పుడు చర్చకు వచ్చింది కాబట్టి, దానిమీద మాట్లాడడానికి సభ్యులందరికీ హక్కు ఉంటుంది.

అది తమ Chamber లో గనుక dispose of చేసి disallow చేసినట్లయితే ఆ సమస్యేలేదు, అనుకొంటే కాని అది House లో చర్చకు వచ్చింది. కాబట్టి సభ్యులందరికీ కూడా హక్కు ఉంటుంది. కనుక ఆ resolution యొక్క copy అందరికీ ఇవ్వాలని కోరుతున్నాను,

Mr. Speaker: Just now, I have read it. If it is admitted then I will have it circulated to all the Members When I disallow it, it will not be circulated to the Members.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు: దీని copy circulate చేస్తే దాన్నిగురించి చర్చకు ఏమైనా అవకాశంఇస్తే బాగుంటుందని అది సభ్యులయొక్క right అని మనవి చేస్తున్నాను.

Mr. Speaker: As I have just now said, if it is admitted, then I will have it circulated to all members. Otherwise, it will not be circulated.

Sri Vavilala Gopalakrishnayya: I object taking that into consideration.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు: House లో చర్చ జరిగింది. అందుకని మనవి చేస్తున్నాను.

Mr. Speaker : చర్చ జరగడంలేదు, because he has raised it.

Sri T. K. R. Sarma (Kurnool): Under the proviso to Rule 128-E of the Assembly Rules, the report of the Regional Committee has not been given to any of the members, as such it will not be possible for us to discuss. Rule 128 (E) says:

"(1) After the presentation of the report of the Regional Committee on a Bill, the member-in-charge may move that the Bill as reported by the Regional Committee be taken into consideration:

Provided that any member of the Assembly may object to its being taken into consideration if a copy of the report has not been made available for the use of members for seven days and such objection shall prevail, unless the Speaker allows the report to be taken into consideration."

Mr. Speaker: I have given permission and I do not think that is a question. It is only with my permission they are doing it now.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: బిల్లు ఏమో మొన్ననే ఇచ్చారు అనుకొంటే.. Report మాత్రము Table మీద పెట్టారు.

Mr. Speaker: That is all right.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: కాగితము Table మీద పెట్టారుగాని అది move చేసి పెట్టారా అనేది question.

Mr. Speaker: That is all right. After all these are all very minor things.

(*Mr Deputy Speaker in the Chair.*)

డా. ఎం చెన్నారెడ్డి: అధ్యక్ష, ఈ బిల్లు Joint Select Committee కి పంపేటప్పుడు దాన్నిగురించి Joint Select Committee లో చర్చలు జరిగినప్పుడు కూడా ఈ నాడు మనకు జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు కలిగిస్తున్నటువంటి అనుభవాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని, వీలున్నంతవరకు పంచాయితీ రాజ్‌యొక్క సిద్ధాంతాన్ని, తత్వాన్ని ప్రజలకు ఎక్కువ అనుగుణ్యంగా ఉపయోగపడేటట్లు చేయాలనేటటువంటి సంకల్పంతో ఈ నివేదిక ఈనాడు సభవారి అంగీకారానికిగాను సమర్పింప బడుతున్నది. ఈ నివేదికలో ఈ బిల్లులో మేము కొన్ని ముఖ్యమైన మార్పులుచేస్తూ యీ House ముందు పెట్టినప్పుడు Joint Select Committee లో ఇంకా ఎక్కువ వివరాలపైన కూడా చర్చలు జరిగినాయి. ఆ చర్చలను దృష్టిలో పెట్టుకొని తగినన్ని మార్పులు చేయడానికి ప్రయత్నం చేసినాము. ఈ House కు ఈ రిపోర్టు ఇదివరకే circulate చేయబడి అన్ని విషయాలపైన సమగ్రంగా చదువుకొనడానికి అవకాశము దొరికిన తరువాత ఇది చర్చకు పెట్టబడినది. దీనిలోని ప్రతి clause ను విశదీకరించి, చెప్పడానికి, ప్రయత్నిస్తున్నాను. ఈ సభయొక్క సమయము ఎక్కువగా తీసుకోకుండా, కొన్ని ముఖ్యమైన విషయాలను క్లుప్తంగా మనవిచేస్తూ, ఈ బిల్లును సభవారు అంగీకరించాలని నేను ప్రతిపాదిస్తున్నాను. ప్రధానంగా, ఈ Joint Select Committee లో వచ్చిన dissenting note తో మొదలు పెట్టాలని అనుకొంటున్నాను. రెండు dissenting notes ఈ reports లోనే ఉన్నాయి. ఆ dissenting notes లో ఉండేటటువంటి వివరాలు క్లుప్తంగా మనవి చేస్తాను. నిజంగా ఇది చాలా కోపంగా వ్రాయబడిందేమో అని నేను అనుకొంటున్నాను. తొందరపాటుగా వ్రాశారేమో లేక గవర్నమెంటు

ఎమైనసరే Joint Select Committee లో కొందరు గౌరవనీయ సభ్యులు చెప్పినమాటలు వినటానికి సిద్ధం కాలేదు, అంగీకరించలేదు అనేటటువంటి ధోరణిలో ఇది వ్రాయబడిందని నాకు ఆశ్చర్యము, బాధ కలుగుతున్నది. "....we, the following Members of the Joint Select Comittee to which this matter has been referred, are constra ned to append a joint note of dissent to its Report....We regret to state that the earnestness shown by the Government in referring this matter to the Joint Select Committee for a thorough reconsideration of its provisions so as to bring about a real improvement in it was belied by the stubborness with which the Government opposed almost every significant amendment proposed by us during the deliberations of the Joint Select Committee. ఎన్ని వాళ్లు తెచ్చింది, ఎన్ని నిరాకరించింది అనేది చెప్పడానికి వివరాలు మాత్రము తృప్తి పరచడం లేదు. కాని వారు వ్రాసినటువంటి మాటలు మాత్రము చాలా ఘాటుగా ఉన్నవని నేను మనవి చేస్తున్నాను. వారు చెప్పిన ముఖ్యమైన విషయాలలో కొన్ని ప్రభుత్వము అంగీకరించలేదని చెప్పేటటువంటి విషయాలు ఏమిటా అని అర్థం చేసుకోటానికి నేను ప్రయత్నం చేసినాను. ఈ నివేదికను అనేక పర్యాయాలు చదివాను. ప్రత్యేకించి ఈ dissenting note ను బాగా చదివి అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేశాను. ఇందులో ఉన్నటువంటి మాటలు ఈ report లో 11 వ పేజీలో ఈవిధంగా ఉన్నది: "so far no attention has been paid to these vital issues" అని ఉన్నది. Vital issues వారు rise చేసింది Constitution of Panchayat Samithis and Zilla Parishads గురించి వీటిలో direct elections తప్ప మరొక మార్గం లేదని, office bearers ఏవిధంగా ఉండాలనేటటువంటి దానిపైన కొందరు మిత్రులకు కొన్ని set ideas ఉన్నట్లుగా మాత్రం కన్పడుతూఉన్నది. ఈ బిల్లు ఈ విధంగా రాకపూర్వము, House లో అనేక పర్యాయాలు discussions, వివిధ రాజకీయ ప్రతినిధులతో, మిగతా సభ్యులతో చర్చలు జరిగినప్పుడుకూడా ఒక విషయంపైన అదేవిధంగా చెప్పినమాట నిజమే. వీటిలో direct elections జరిగితేనే బ్రహ్మాండంగా ఉంటుంది. direct elections జరగకపోతే మాత్రం చిక్కులు వస్తాయి అనే ధోరణిలో చెప్పారు. రెండవ dissenting note లో మరొక గౌరవనీయ సభ్యుడు "Although almost all the members of the Committee thought that the election of the President may best be directly by the people of the Samithi area, the creation of an electoral college consisting of all the Panchas in the Samithi area for the purpose of electing the President

and also for no-confidence motion was considered favourably as the next best expedient అని చెప్పారు. ఈనాడు మనకు కొన్ని పంచాయితీ సమితుల, జిల్లాపరిషత్తుల ఎన్నికలు అనుభవములో కన్పడినాయి, ఈ ఎన్నికలలో చాలా questionable methods ఉపయోగించి జీపులలో సభ్యులను సేకరించి వారిని మోసుకొనిపోయి డబ్బుకూడా ఖర్చుపెట్టి ఇతరత్రా వ్యవహారాలు చేసేటువంటి పద్ధతి మంచిదికాదని అందరు అనుకొంటున్నారు, కాని దానిని ఎట్లా మార్చాలి, దానిని ఎట్లా నిర్మించాలి అనేటువంటి తాపత్రయం ఉండడం సహజమే, అది పొరబాటేమీకాదు, అయితే ఈ పద్ధతిని మార్చి ఇంకొకపద్ధతి పెట్టినందువల్ల మెరుగైన పరిస్థితి ఏర్పడుతుందా. దీనికంటె అది మంచిదికాదా అనేది తెలుసుకోకుండానే ఇది బాగాలేదు కాబట్టి మరొకటి పెట్టుకొంటాము అని ఇంకొకదానికి పోవడం అంటె మరొక చిక్కు-పరిస్థితిలోకి పోవడం అవుతుందేమో, అనుభవంలేనటువంటి దానిలోనికి పోవడం మంచిదికాదేమో అని నా అభిప్రాయము. ఇప్పటికి మనకు ఒక ఎన్నికల అనుభవమాత్రం ఉన్నది. దీనిలోని లోపాలను అర్థంచేసుకొని క్రమంగా ఏదైనా చేసుకొంటే బాగుంటుందిగాని కేవలం ఈ direct elections అనేది అన్ని రోగాలను నిర్మూలించేటటువంటిది. సర్వరోగ నివారిణి, పరమ ఔషధం మాత్రం కాజాలదని నేను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు, direct elections చేస్తే, ఈ పంచాయితీ సమితి ప్రెసిడెంటును direct గా ఎన్నుకొంటే, ఈ పంచాయితీలకు సమితులకు ఏవిధంగాను సంబంధంలేకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని కొందరు అభిప్రాయపడుతున్నట్లు చెప్పుతున్నారు. పంచాయితీలకు సంబంధం లేకుండ అచ్చంగా పంచాయితీ సమితి అనేది ఒక సంస్థ అని నేరుగా ప్రజలతో ఎన్నుకోబడిన ప్రతినిధులతో కూడినదే పంచాయితీ సమితి అయితే, దాని అధ్యక్షులనుకూడ నేరుగా అక్కడ 60 వేలమంది ప్రజలలో 30, 35 వేల ఓటర్లు కలిసి ఎన్నుకుంటే ఆయన అధ్యక్షుడు అవుతాడు. మిగతావి 10, 20, 30, కాన్స్టిట్యూయన్సీస్‌గా డివైడ్ చేస్తె ఒక వెయ్యి, రెండువేలుగా ఉండేవారు ఒక్కొక్క మెంబరును ఎన్నుకునే పంచాయితీ సమితులు కావాలనుకొన్నప్పుడు పంచాయితీ కమిటీల అధ్యక్షులతో దీనికి సంబంధం లేకుండాపోయి actual functioning కు ఇబ్బంది వస్తుందనే సంగతి నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. పంచాయితీ ప్రెసిడెంటును పెట్టుకోవాలనుకొన్నప్పుడు కొంతమందిని నేరుగా ఎన్నుకొనే వారిని పెట్టుకోవాలి, అది బాగుంటుందనే వాదనకూడ చెప్పబడింది. మహారాష్ట్ర చట్టంలో ఈ విషయం చాల సమగ్రంగా ఉన్నది, వారు ఆచరణలో పెట్టారు. కొంతమంది సభ్యులు ఇది చాల విప్లవాత్మకరమైనదని, అభివృద్ధికరమైన మార్గమని చెప్పే అభిప్రాయంతో ఉన్నారు. రీజినయల్ కమిటీలోను, ఇది స్పష్టగా చెప్పారు. మహారాష్ట్రములో జిల్లాకౌన్సిలుకు ఎన్నుకోబడే ఐదుగురు సభ్యులు

పంచాయితీ ప్రెసిడెంట్సు అందరూ కలిసి కాకుండ కొంతమందిని, అదికూడ electoral colleges గా divide అయి పంచాయితీ సభ్యులందరు కలిసి ఎన్నుకొనగా వచ్చే ప్రెసిడెంట్సుగా ఉండి, వారితో కూడిన పంచాయితీ సమితి ఏర్పడుతుంది. ఈ విధంగా ఏర్పడ్డ తరువాత వారు 15, 20, మంది కలిసి వారిలో ఒకరిని పంచాయితీ సమితి అధ్యక్షులుగా ఎన్నుకోవలసి యుంటుంది. జీప్స్‌లో మోసుకుపోయేదానికి నివారణోపాయం కనబడుటలేదు. కనుక అది మార్గం కాలేదని నేను మనవిచేస్తున్నాను. Compromise చేసుకొని direct గా ఎన్నుకోబడినవారిని, indirect గా ఎన్నుకోబడిన వారిని కలుపుకు చేసినా, లేక అచ్చుగా పంచాయితీ సమితి ప్రెసిడెంటును నేరుగా ప్రజలచేత ఎన్నుకోబడినప్పటికీ సాధక బాధకాలు ఉన్నవి. కాబట్టి డైరెక్టు ఎలెక్షన్ బ్రహ్మాండంగా ఉన్నదని డైరెక్టు ఎలెక్షనుకు ఈ ప్రభుత్వం భయపడుతోందని, చిత్రించటం న్యాయంకాదు. ఈ సాధకబాధకాలు లేకపోతే తప్పనిసరిగా మార్పులు చేయటానికి ఇతర సూచనలు అంగీకరించినట్లే, దీనిని కూడ ప్రభుత్వం అంగీకరించేదని మనవి చేస్తున్నాను. కాని ఇది ఆచరణయోగ్యం, లాభదాయకం కాదు. పంచాయితీ సిద్ధాంతాన్ని అమలులో పెట్టటానికి ఇప్పుడున్న పరిస్థితిని మెరుగు పరచే విధంగా ఇది ఉపయోగపడదు అనే గాఢ విశ్వాసముతో దీనిని విరాకరించటం జరిగింది.

Co-option of Members మంచిపద్ధతి కాదు. Co-option చేయుట న్యాయంకాదని తీవ్రమైన ధోరణిలోచెప్పారు. "...the very basis on which the members are coopted— — is questionable and has militated against the avowed democratic character of these bodies" అని చాల తీవ్రంగా అన్నారు, కాని దాని తరువాత ఏమన్నారంటే:

"To make these bodies truly representative of all interests and of all classes, provision may be made for limited representation of Scheduled Castes and Tribes, Women and the Co-operative Societies without resorting to co-option of large number of members to these bodies. ."

ఇందులో "Co-option of large number of members" వద్దన్నాడు. ఆ principle కు వప్పుకుంటూ "large number" వద్దన్నారు. ఎవరుకావాలో అదికూడ వారే చెప్పారు, "representation of Scheduled Castes and Tribes, Women and the Co-operative Societies"— ఉండాలి. మిగతావి పెట్టుట మంచిదికాదని చెప్పారు, దేనినైతే విమర్శిస్తున్నామని ఆ పేరా మొదట్లో ప్పారో, దానిని సమర్థిస్తూ ఆ పేరా పూర్తిచేశారు. ఇది self-contradictory గా

ఉన్నదని మనవి చేస్తున్నాను. మేము ఇదివరకుఉండే పద్ధతి పైననే Scheduled castes, tribes, women కు co-option పెట్టినాము. వారు చెప్పిన విధంగా "large number కాదు. Scheduled Castes వారు ఇద్దరు అన్నప్పుడు, వారు పంచాయితీ అధ్యక్షులుగా రావటానికి వీలులేకుండ ఉన్నదని, అక్కడ జనాభాకు తగినట్లుగా వారి representation లేదని చెప్పేవాదన కూడ వింటున్నాము మరొకప్రక్క స్త్రీలకు రెండు స్థానాలైనా ఇవ్వకూడదు అని చెప్పారు ఆనాడు ఈ శాసనసభలో మొదట ఈ చట్టం తెచ్చినప్పుడు ఒక స్త్రీమెంబరు సరిపోదు. ఇద్దరు కావాలని చెప్పి, ఈ నాడు Co option సంఖ్య ఎక్కువ ఉన్నదని ఆక్షేపణ తెలుపుతున్నారు. ఇది అర్థంకాకుండ ఉన్నది. అయితే method of election for co-option ఏమిచేస్తున్నారని, proportional representation ఉన్నదా అని, లేక మరొకమార్గం ఉన్నదా అని, ఆక్షేపణచేస్తే నాకు అర్థం అయ్యేది. Co option చేసే పద్ధతి మంచిదికాదని చెబితే అర్థము చేసుకునేవాడిని. జాయింట్ సెలెక్టు కమిటీ చర్చలు జరిగినప్పుడు మరొక స్త్రీ సభ్యురాలు ఎక్కువ కావాలని, ఒక హరిజన సభ్యుడు ఎక్కువ కావాలని—ముగ్గురు ముగ్గురు చొప్పున ఉంటే బాగుంటుందని చెప్పారు. జాయింట్ సెలెక్టుకమిటీ చర్చలు ఇక్కడ చెప్పుట ధర్మంకాదని తెలుసు. అది గుర్తుయందుంచుకొని స్థూలంగా ఒకమాట చెబుతున్నాను. అది సభ్యులందరూ అంగీకరించలేదు. జనరల్‌గా డెమాక్రటిక్ పద్ధతిన ఎన్నికలు అంగీకారమాఅంటే అది అంగీకరించబడ్డది జిల్లాపరిషత్తులకుకూడ మరొక ఇద్దరిని కోఆప్ట్ చేసుకోవాలని అంగీకరించబడినది. కాని చివరకు అన్ని విషయాలపైన నిర్ణయం తీసుకోబడుతుందనేది జాయింట్ సెలెక్ట్‌కమిటీలో ప్రభుత్వం తరపున స్పష్టం చేయబడినది. అన్ని విషయాలు చర్చించుకొన్న తరువాత final meeting లో Conclusion కు వద్దామని అన్ని విషయాలు చేసినప్పుడు, చివరకు కొన్ని విషయాలపైన ప్రభుత్వం అంగీకరించలేదనేమాట యదార్థము. అది Standing Committee ఎన్నికలకు సంబంధించి—తరువాత మనవిచేస్తాను. గౌ. సభ్యులందరు చాల అసంతృప్తిగా ఉంటే, వారికి బాధ కలిగించకూడదని, మెజారిటీఉన్నదని ప్రభుత్వం పట్టుదలచూపించదని, ఈ Co-optionలో ఎక్కువ సంఖ్యనుపెట్టే క్లాజును ప్రభుత్వం withdraw చేసిందని మనవిచేస్తున్నాను. అందువల్ల Co-option సంఖ్య పెంచనప్పుడు దానిపైన ఆక్షేపణ ఈ నివేదికలో రావటానికి అవకాశమేలేదని మనవి చేస్తున్నాను.

స్టాండింగ్‌కమిటీస్‌కు ఎన్నికల గురించి ఆపోజిషన్‌పార్టీస్‌నుగాని. ఇండివిడ్యుయల్స్‌కుగాని సరైనస్థానం యివ్వటంలేదని, పంచాయితీసమితి అధ్యక్షుడుఉండే పార్టీకి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడుతోందని చెప్పారు. ఒకటి స్పష్టముగా అంగీకరించాలి.

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1962

ఇదివరకే చట్టములో ఒక గౌర. సభ్యుడు ఒక కమిటీకన్నా ఎక్కువ కమిటీలలో ఉండకూడదనే నిబంధన పెట్టబడింది. దానిని ఆచరణలో పెట్టితే 7½ మంది సభ్యులున్న గుంటూరు జిల్లాపరిషత్తులోతప్ప మిగతాజిల్లా పరిషత్తులన్నింటిలో ఆక్కడ ఎన్నికమిటీలున్నవో వాటన్నింటికి కావలసినంతమంది సభ్యులున్నారు. ఏ సభ్యుడూ అసలు కమిటీలోలేకుండా పోయే పరిస్థితి ఏర్పడలేదు. కాని "మాఇష్టం వచ్చిన కమిటీలో ఉంటాము, ముఖ్యమైన కమిటీలలో మా ముఖ్యులను తీసుకొనుటలేదు. ఫైనాన్సుకమిటీలో మమ్ములను తీసుకోకుండా, ఏ Women's Committee లోను తీసుకొంటున్నారు" అని గౌ. సభ్యులు కె. యల్. నరసింహారావుగారు మొన్న ఒక సందర్భంలో చెప్పారు. ఆ విధంగా సభ్యులకు బాధ కలగటమనేది అర్థం చేసుకోగలం. అసలు ఏ కమిటీలోను పెట్టకుండా చేస్తున్నారని వాపనలేదు. అందువల్ల proportional representation పెట్టితే వారను కొన్న కమిటీలలో రావటానికి వీలుంటుందని, ఆ విధంగా అవకాశం ఇవ్వాలని చెప్పే మాట, అది సబబే అని నేను జాయింట్ పెలెక్టుకమిటీ మీటింగ్‌లో అన్నమాట నిజమే. ఏ కమిటీలోను స్థానం దొరకని పరిస్థితి గుంటూరుజిల్లాలో తప్ప ఇంకెక్కడా ఏర్పడలేదు. అందువల్ల కొత్తగా చేయవలసిన అవసరం కనబడుటలేదని చెబితేకోపము చూపిస్తూ ఆకో ఆప్షన్ ఈ రెండూ వదులుకొంటామని చెప్పారు. రీజియనల్ కమిటీలో చర్చలు జరిగినప్పుడు గౌ. సభ్యులకు మనవి చేశాను. తీవ్రపట్టుదల ఉన్నప్పుడు, ఈరెండూ సర్దుకోవటానికి వీలుంటుంది. ఈ రెంటికీ లంకె ఎందుకు పెట్టాలి? జాయింట్ పెలెక్ట్ కమిటీలో Co-option to the Zilla Parishad ? పెట్టుకొందాము—అనే మాటలు స్పష్టంగా అంగీకరించబడిన విషయం కమిటీ సభ్యులందరు అంగీకరిస్తారు. అది ఏకగ్రీవంగా అని చెప్పటలేదు. ఎంత అంగీకరించబడినా సామరస్యం కలిగించుటకు withdraw చేశాము. ఈ రెండు తప్పకుండ కావాలంటే రేపటిచర్చలలో ఆలాంటి అభిప్రాయాలు వెల్లడి అయితే రేపు క్లాజువారీ చర్చ జరిగేటప్పుడు official amendment తీసుకురావటానికి సిద్ధముగా ఉన్నానని మనవి చేస్తున్నాను.

"కో-ఆప్షన్ చేసుకొనే విషయంలో చాలాపెద్దమాటలు అసహ్యకరమైన పదాలువ్రాస్తున్నారు, ఎక్స్‌పీరియన్స్ ఇన్‌ఎడ్మినిస్ట్రేషన్‌ఇన్‌పబ్లిక్‌లైఫ్ అనే పదాలుపెట్టి ఇంకో ఇద్దరిని తీసుకువస్తున్నారు; అదంతా ఎందుకు" అని చెబితే, ఆ పదాలవల్ల కోపమెందుకని "ఎక్స్‌పీరియన్స్ ఇన్ రూరల్ డెవలప్‌మెంట్" అని పెట్టాము. "ఎక్స్‌పీరియన్స్ ఇన్ రూరల్ డెవలప్‌మెంట్" అనే మాట సమగ్రమైనదికాదని ఎవరైనా అంటే నేనుచెప్పలేను. గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో అభిరుచిగలవారెవరైనా సరే - వారు పంచాయితీ అధ్యక్షులుగా రాకున్నాసరే, వారినికో-ఆప్ట్ చేసుకొనే వీలుకలుగజేయాలనే ఆలోచనతో ఇది పెట్టబడింది.

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1962

వారు కొన్ని అల్టర్‌నేటివ్ ప్రపోజల్స్‌కూడ పెట్టాపని చెప్పారు, వారు వ్రాసింది చూస్తుంటే నాకు రెండవ ప్రపంచయుద్ధం టైములో ఇంగ్లండ్‌లో ఇంగ్లీషువారు అన్నమాట జ్ఞాపకం వస్తున్నది. రేషనింగ్ కంట్రోళ్లు ఉన్న ఆ రోజుల్లో వారు బ్రేక్‌ఫాస్ట్ ఎట్లా ఉండేదో వర్ణించారు. ''ఎగ్‌అండ్‌బ్రెడ్''యే వారికి బ్రేక్‌ఫాస్ట్ ఉండేదట. ఇక్కడ నీరు చూపిస్తున్న పైటర్ ఇస్యూస్ ''డైరక్ట్‌ఎలక్షన్స్ - స్టాండింగ్‌కమిటీస్‌కు కో-ఆప్షన్ తప్ప మరేమీ కనుపించటంలేదు. మిగిలినవన్నీ వైటల్ ఇస్యూస్ కావనే అభిప్రాయం యీగౌరవ నీయులైన 9 మంది సభ్యులు అనుకొంటే నేను చెప్పలేను. అయితే వారిలో గోపాల కృష్ణయ్యగారు కొంత భిన్నమైన అభిప్రాయం కలిగిఉన్నారు. అయినే వీటి టరమ్ మూడు సంవత్సరాలా-ఐదు సంవత్సరాలా-అన్న విషయం గురించి కూడ నేను కొంత చెప్పవలసి ఉన్నది. జనరల్ ఎన్నికలు ఐదు సంవత్సరముల కొకసారి పెట్టుకొన్నప్పుడు - వీటికి మూడు సంవత్సరాలటరమ్ పెట్టుకొంటే – మనం ప్రతి సంవత్సరమ్ దేనికోదానికి ఎన్ని కలపేరుమీద గ్రామాలకు మనం పోవలసివస్తుంది. అది ఎవరికీ కూడ మంచి వాతావరణం కల్పించినట్లుకాదు. మనం విలేజ్ పంచాయితీలకు కూడ ఐదు సంవత్సరాల కాలపరిమితినే పెట్టుకొన్నాము. పంచాయితీసమితులకు, జిల్లాపరిషత్‌లకు కూడ ఐదు సంవత్సరాల కాల పరిమితి పెట్టుకోవాలనే విషయాన్ని జాయింట్ సెలక్ట్‌కమిటీ రిపోర్టులో డిసెంట్‌నోట్ వ్రాసిన తొమ్మిదిగురులో ఎనిమిదిమంది అంగీకరించారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాత్రం ఐదు సంవత్సరాలు ఉండకూడదు; మూడు సంవత్సరాలే వాటి కాలపరిమితి ఉండాలి అన్నారు, వారి అభిప్రాయం ఏదైనా కావచ్చును కాని, నేను ఒక విషయం యీ హవుస్‌ముందు వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. 1962 లో తిరిగి 1967 లో జనరల్ ఎన్నికలు జరుగుతున్నప్పుడు–యీరెండింటిమధ్య సరిగారెండున్నరసంవత్సరాలకుతగ్ గ్రామపంచాయితీలకు ఎన్నికలు జరుపుకొని, జిల్లాపరిషత్‌లను పంచాయితీసమితులను ఏర్పాటు చేసుకొంటే - జనరల్ ఎన్నికల తర్వాత తిరిగి రెండున్నర సంవత్సరాలకు ప్రజలు దేశంలో వివిధ సమస్యలపై తమ అభిప్రాయాన్ని ప్రకటించే ప్రజాస్వామ్య పద్ధతిని ప్రవేశపెట్టినవారము అవుతాము. అమెరికాలో ఒకసారి అధ్యక్షుని ఎన్నిక, మరొకసారి సెనెట్ ఎన్నికలు జరుపుకొనే పద్ధతిన, మిడ్‌టరమ్ ఎలక్షన్స్ తీరుగా – వీటికి రెండు జనరల్ ఎలక్షన్స్‌మధ్య ఎన్నికలు జరిపే పద్ధతి పెడితే బాగుంటుందని మన అసెంబ్లీ కౌన్సిల్ గౌరవసభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను మేము అర్థంచేసుకొని, వారి అభి ప్రాయం ప్రతిబింబించేటట్లుగానే వీటికి ఐదు సంవత్సరాల టరమ్ పెట్టాముగాని మరొకటి కాదు. దానిని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అంగీకరించకపోవటం నాకు కొంత బాధకలుగుతున్నది. వాటి కాలపరిమితి 3 సంవత్సరాలకు బదులు 5 సంవత్సరాలు చేయ టం కూడ ఒక ముఖ్యమైన విషయమని మనవి చేస్తున్నాను. పరశురామనాయుడుగారు

డిసెంట్‌నోట్‌లో కొన్ని ముఖ్యమైన విషయాలు లేవదీశారు, "డైరక్ట్‌ఎలక్షన్స్ లేకపోతే పోనీ – ఎన్‌లార్జ్‌మెంట్ ఆఫ్ ఎలక్టోరల్ కాలేజి అయినా చేయండి, విలేజ్ పంచాయత్స్ ప్రెసిడెంట్స్‌యే కాకుండా, ఆ పంచాయితీలో ఉండే గౌరవనీయ పంచాయితీ సభ్యులంది రితో కలిపి ఎలక్టోరల్ కాలేజి చేయండి; 30, 40 మందిని మోసుకుపోయేదానికి బదులు, 300, 400 మందిని మోసుకపోవటం కొరకు డబ్బు ఖర్చుపెట్టరు. అందువల్ల డబ్బు ఖర్చు పెట్టే మనస్తత్వం లేకుండా పోతుంది" అని చాలా తీవ్రంగా వాదించారు. అది నిజం ఎంతవరకు అవుతుందో నేను చెప్పలేనుగాని, డబ్బు ఖర్చుపెట్టేతత్వం దీనితో పోతుందనే విశ్వాసం నాకు మాత్రంలేదు. ఇందులోఉన్న కుళ్లు తొలగించలేని నిస్సహాయస్థితిలో మనంఉండే పరిస్థితి రాకూడదని పరశురామనాయుడుగారు చెప్పారు. నేనువారితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. కాని మేము మాత్రం నిస్సహాయస్థితిలో ఉండటంలేదు. మనం నిజమైన, సరిఅయిన, సమగ్రమైన నీతివంతమైన ప్రజాభిప్రాయాన్ని నిర్మాణం చేయటానికి ప్రయత్నం చేయాలి. అప్పుడే యీ అవినీతికరమైన పద్ధతులు పోతాయి. అంతేగాని, ఒక్కొక్కరికి 100 రు. లు ఇచ్చుకొని, 30 మందికి మూడువేలరూపాయలు ఇందుకొరకు ఖర్చుపెట్టుకొనే దౌర్భాగ్యపు స్థితి యీ దేశంలో ఉంటే, 30 కు బదులు 300 మంది చేత ఎన్నుకోబడాలన్నప్పటికీ, 300 మందికి 100 రు. చొప్పున 30 వేల రూపాయలు ఖర్చుపెట్టరనే పూచీ ఏమిటని నేను అడుగుతున్నాను. సమగ్రమైన, నీతివంతమైన ప్రజాభిప్రాయాన్ని నిర్మాణం చేయటానికి మన మందరము, అన్నిపార్టీలవారు తమతమ పలుకుబడి ఉపయోగించి ప్రతిఒక్కరికి తెలియజెప్పి నీతివంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. అంతకన్నా నాకు వేరేమార్గం కనుపించటంలేదు. ఆ విధంగా ఏ పార్టీ అయినా, ఏ వ్యక్తి అయినా ముందుకువస్తే, అది ప్రభుత్వం హర్షిస్తుంది; దేశం హర్షిస్తుంది. మనం ప్రజలకు లాభం చేసినవారం అవుతాము. జిల్లాపరిషత్ అధ్యక్షులను, సమితి అధ్యక్షులను 30 మంది బదులు, 300 మందిచే ఎన్నుకోబడేటట్లు చేసినంత మాత్రమున అక్కడ నీతివంతమైన వాతావరణం వస్తుందని అనుకోవటంతప్పు. కాబట్టి ధైర్యంగా మనం చెడుమ ఎదుర్కొందాము. కొన్నిచోట్ల అన్యాయాలు జరుగుతున్నవి. కొన్నిచోట్ల పంచాయితీ ప్రెసిడెంట్స్‌కు కావలసినంత డబ్బుఇస్తామనిచెప్పిలాలూచీలు జరుగుతున్న పరిస్థితులున్నవి. తాము పంచాయితీసమితి అధ్యక్షులు కాకపోతే కొంప మునిగిపోతుందని తావత్ప్రయపడుతూ, ఆ మనస్తత్వంతో వ్యవహారాలు జరుగుతున్న సంగతులు మనకందరకూ తెలుసు. వాటిని మనం ఎదుర్కోవాలంటే సరిఅయిన, నీతివంతమైన ప్రజాభిప్రాయాన్ని నిర్మాణం చేయటానికి మనం పూనుకోవాలి. "మినిస్టర్స్, ఐ. ఏ. ఎస్ ఆఫీసర్స్ ఒక్కొక్క డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వ్యవహారాలే చూస్తారు. కాని సమితి ప్రెసిడెంట్, అన్నివిష

యాలు సమగ్రంగా క్షుణ్ణంగా తెలుసుకొని వ్యవహారాలు చేయవలసి ఉంటుంది; అందువల్ల అనుభవజ్ఞులకు, ఆయాజిల్లాల్లో పలుకుబడికలవారికి సమితిప్రెసిడెంట్, పరిషత్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలు కలిగించాలి, లెజిస్లేటర్స్ పరిషత్‌లలో సమితులలో పదవులు నిర్వహించరాదని చెప్పటం మంచిదికాదు, అది సవ్యమైందికాదు అని చెప్పారు. మనప్రధాన మంత్రి పదేపదే ఆ అభిప్రాయాన్ని చెబుతూఉన్నారనేది దృష్టిలో పెట్టుకొనివారు ఆ విధంగా చెప్పారని నాకు అనిపిస్తున్నది. వారు ప్రధానమంత్రిగారన్నట్లు చెప్పలేదుగాని, ఆ విధంగా వారు భావించినట్లు అర్థమవుతున్నది. మన ప్రధానమంత్రిగారు సెంట్రల్ కన్‌సల్‌టేటివ్ కమిటీ అధ్యక్షులుగా అ అభిప్రాయం చెప్పటం తప్పుగాని, పొరపాటుగానికాదు. లెజిస్లేటర్స్‌కు, ఎం. పీ లకు జిల్లాపరిషత్‌లలో సమితులలో పదవులు ఉండటం లాభమా, నష్టమా, అన్నది మనం చూసుకోవాలి. వీరు లేకపోతే రాజకీయాలు ఉండవు అనేమాట నేను అనను. కొన్నిరాష్ట్రాలలో మాదిరిగా లెజిస్లేటర్స్‌ను, ఎం. పీ. లను అసలు సభ్యులుగా కూడలేకుండా చేసేపద్ధతిని మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థించటంలేదు. వారు సభ్యులుగా ఉండాలనే అభిప్రాయమే ఉంది. లెజిస్లేటర్స్‌ను, పార్లమెంట్ సభ్యులను, పంచాయితీసమితి జిల్లాపరిషత్ అధ్యక్షులను వేరువేరుగాపెట్టి ఒక వాటర్‌టైట్‌కంపార్ట్‌మెంట్‌గా చేసే ప్రయత్నం యిదేశంలో తయారైతే అదిప్రమాదానికి దారితీస్తుందని నేను హెచ్చరిక చేస్తున్నాను. వారిద్దరూ కలిసి పోయేటట్లుగా మనం ప్రయత్నం చేయాలి. ఇది సరియైనదికాదు. వీరిద్దరు కలిసిపోయే తత్వంతో మనం చేసుకోవాలి. ఇది వేరు, అది వేరు అనే పద్ధతిలో పోతూఉండటం మంచిదికాదు. అసెంబ్లీసభ్యుడు తన constituency nurse చేసే అవసరం ఉన్నప్పుడు ఊరికిపోయి ఏమికావాలి అని అడిగినప్పుడు బావి కావాలి, రోడ్డు కావాలి వ్యవసాయ బావికి అప్పుకావాలి, అని చెపుతూ ఉన్నప్పుడు యివన్నీ పంచాయితీ సమితులకు సంబంధం ఉన్నాయి. నాకేమి సంబంధం లేదన్నప్పుడు అసెంబ్లీసభ్యుడు చిక్కుపరిస్థితిలో పడతాడు. బాధపడుతాడు. Isolate అవుతున్నా నేను, ప్రజలతో సంబంధంలేదు. నన్ను వీరంతా హేళనచేస్తున్నారు, అనే బాధవల్ల అసహ్యించుకొనేభావం ఏర్పడే వాతావరణం ఎన్నడూ తయారు కానివ్వకూడదు. అందుకనే పంచాయితీ సమితిలో జిల్లాపరిషత్‌లో అసెంబ్లీసభ్యులు, పార్లమెంటు సభ్యులు తప్పకుండా ఉండాలి. వారు శ్రద్ధతీసుకొని అందులో కలుగజేసుకోవాలి. మనకు ఉండే మూడు సంవత్సరాల అనుభవంలో పంచాయితీ సమితి అధ్యక్షునికి full time work అయిపోతున్నది. జిల్లాపరిషత్ చైర్మన్‌కు almost full time work అయిపోతున్నది. అసెంబ్లీ సభ్యులు సంవత్సరం మొత్తంమీద 4, 5 మాసాలు అసెంబ్లీ వ్యవహారంలో నిమగ్నులై ఉంటే. పార్లమెంటు సభ్యులు-ఏడు మాసాలవరకు పార్లమెంటు కార్యక్రమంలో నిమగ్నులైఉంటే వారు పంచాయితీ సమితి జిల్లావరిషత్ వ్యవహారాలు

సరైన ధోరణిలో చూడలేకుండా పోతున్నారు అనే సంగతి ఎవడు కాదంటారని నేను అడుగుతున్నాను. Division of work, co-ordination of work చేసుకోడానికి యిది ఉపయోగపడుతున్నది గాని మరేమికాదు. M. L As ఉండడంవల్ల administration లో influence చేసుకుంటారు. Government తో దగ్గరగా relation పెట్టుకొని మంత్రికి, ఆఫీసర్‌లకు మరింత సన్నిహిత సంబంధం కలిగించడానికి పంచాయితీ సమితి అధ్యక్షుడు M. L. A. గా ఉంటే ఎక్కువ ఉపయోగపడుతాడు అనే ఆలోచన శ్రీ పరశురామనాయుడుగారు తమ dissent note లో ప్రకటించారు. నిజానికి అది కాదు. వ్యతిరేకంకూడ కావచ్చు. ప్రత్యేకంగా జిల్లాపరిషత్ level లో కాకున్నా పంచాయితీ సమితి level లో అసెంబ్లీ సభ్యులపైనగాని లేక మరెవరిపైనగాని aspersions చేసే ఉద్దేశం నాకులేదని స్పష్టంగా మనవి చేస్తున్నాను. కాని సామాన్యంగా జరిగేటటువంటి అవకాశాలు ఏమి ఉన్నాయో నేను మనవి చేస్తున్నాను. అసెంబ్లీ సభ్యుడు పంచాయితీ అధ్యక్షుడుగా ఉండి అక్కడ ఉండే B. D. O., Extension staff మీద control చేస్తూ చూసుకో, నేను మంత్రికి దగ్గరగా ఉన్నాను అని బెదరించినట్లయితే అది చెడ్డ effect కాజాలుతుంది. కాని, అతడు పంచాయితీ సమితిలో interested member గా ఉండి active member గా ఉండి, పంచాయితీ సమితికి కావలసిన పనులలో interest తీసుకొని, వాటిని సక్రమంగా maintain చేయడానికి ఉపయోగపడగలుగుతాడు అనే విశ్వాసం ప్రభుత్వానికి ఉన్నది, పంచాయితీ సమితిలో Voting right లేనప్పటికీవచ్చి చర్చలలో పాల్గొనవచ్చు తప్పనిసరిగా వీరందరికి మీటింగులకు నోటీసులుపంపించాలని ఉన్నది. కాని ఈ రోజు ఉన్న పరిస్థితి చూసుకుంటే ఎన్నోచోట్లలో అసెంబ్లీసభ్యులకు పంచాయితీ సమితి అధ్యక్షులు, B. D. O లు పంపించడంలేదు. అది నేను కూడ అంగీకరిస్తున్నాను. ఎందుకని అంటే వీళ్లు రావడంలేదని. అది సరైనదికాదు సమర్థించడానికి నేను పూనుకోవడంలేదు. అది తప్పు. దానికి తగిన చర్య తీసుకోడానికి నేను ప్రతిసారి orders యిచ్చి పట్టుదలగా చూస్తూఉన్నాను. వీరు వచ్చి కల్పించుకోవడంలేదుగదా అని చెప్పడం జరుగుతోంది. అసెంబ్లీ సభ్యులు కూడ మేము అక్కడికిపోతే మాకు right of vote లేదు. మేము పోయేది ఏమిటి అనేభావంతో ఉన్నారు. ఆ భావం పోగొట్టడానికి పంచాయితీ సమితులలో వీరికి right of vote కలిగించడానికి ఈ బిల్లులో పెట్టబడ్డది. అది ప్రధానమైనది అంటారా, కాదా? అది dissent note వ్రాసిన వారికి, గౌరవసభ్యులకు వదలిపెడుతున్నాను. ఇంకొక విషయం కూడ ఉన్నది. పంచాయితీ సమితి అధ్యక్షులు, జిల్లాపరిషత్ అధ్యక్షులుగా ఉండేటటువంటివారు ఈ Act pass కాగానే ఎందుకు వెంటనే రాజీనామా యివ్వకూడదు, 1964 వరకు ఎందుకు పెట్టారు అన్నారు. ఇది కూడ ప్రధానమైనవిషయం.

వెంబడే వీరందరు రాజీనామా యిచ్చి వ్యవహారం ముగించాలని చెప్పేపద్ధతి బాగానేఉన్నది. కాని యివన్నీచేసి జనవరి ఫిబ్రవరి నెలలో ఎన్నికలు పెట్టుకోడానికి వీలు ఉండదు. ఆ విధంగా రాజీనామా యిచ్చి ఖాళీ పడిన స్థానాలలో ఎన్నికలు ఫిబ్రవరి మార్చిలో జరిగి 1964 జూన్, జులై వరకు మనం తిరిగి ఎన్నికలు జరుపుకోవలసి ఉంటుంది. పంచాయితీ ఎన్నికలు, మిగతావాటికొరకు సంసిద్ధపడవలసి ఉంటుంది. రాజీనామా యిచ్చి ఎన్నికలు జరిపిన తరువాత ఎంతగా ప్రతిష్టంభన ఏర్పడుతుందో అందరికి తెలుసు. అది democracy లో తప్పనిసరి ఎన్నికలు జరిగిన తరువాత పనిచేయడం మొదలుపెట్టేటప్పటికి కొన్ని నెలలు పడుతుంది. ఈ విధంగా జరిగినప్పుడు అనవసరంగా సంవత్సరంలో, 5, 6 మాసాలు పోతాయి. ఈ విధంగాపెట్టడంకన్న 1964 లో మొత్తం రాష్ట్రంలో అన్నిపంచాయితీ సమితులలో, జిల్లాపరిషత్‌లలో irrespective of the terms ఎన్నికలు జరుగుతాయి. అక్టోబరులో వచ్చిన పంచాయితీ సమితికి, 1963 ఏప్రిల్‌లో వచ్చిన పంచాయితీకి తప్పనిసరిగా 1964 లో ఎన్నికలు జరుగుతాయని నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడు అమలులో పెట్టకపోతే యిప్పుడు ఈ బిల్లులో తెచ్చారు. ఎందుకు, ఇది లేకుండా ఉంటే బాగా ఉండేదిగదా అనవచ్చు బిల్లులోతెచ్చి ఆపింది యిది ఒక్కటేకాదు. ఈ బిల్లులో కొన్ని Sections immediate గా అమలులోకి వచ్చేవి. కొన్ని Sections 1964లో అమలులోకివచ్చేవి ఉన్నాయి. ఇదిఒక్కటేకాదు మిగతా Sections కూడ అనువర్తించబడేట్లుగా ఈ Act తయారు చేయబడ్డ సంగతి సభ్యుల దృష్టికి తెస్తున్నాను, ఇది యిప్పుడు తేవడం అవసరం అని ప్రభుత్వం అనుకొన్నదని కూడ మనవిచేస్తున్నాను. ఇది యిప్పుడు ఈ విధంగా తేవడం వల్ల పంచాయితీ సమితి, జిల్లా పరిషత్‌లలో, అసెంబ్లీ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు లేక రాజ్యసభ సభ్యులు, యిదివరకు పదవులలో ఉండేవారు, యిక ముందు ఉందాము అనుకొనేవారికి one year notice యిస్తున్నాము. ఎన్నికలకు పూర్వం జిల్లా పరిషత్ అధ్యక్షులందరు ఏమైనా సరే అసెంబ్లీ సభ్యులు పదవులలో ఉండకూడదని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన పరిస్థితి ఉన్నది. దాని తరువాత తిరిగి చర్చలు జరిగినప్పుడు యిది పోకూడదు, యిది ఉంటే ఫరవాలేదు అని చెప్పేవాదన ఉన్నది. ఈ విధంగా ఒక అనిశ్చితమైన వాతావరణం ఉంటే రాజకీయంగా నిర్ణయాలు చేసుకోడానికి అవకాశం దొరకదు. ఒక్కొక్క రాజకీయపార్టీ నేను యీ candidate ను జిల్లా పరిషత్‌కు తయారు చేసుకోవాలి. పంచాయితీ సమితికి సిద్ధం చేసుకోవాలి. యితనిని అసెంబ్లీ వదులుకోమని చెపుతాను, ఇతనిని కౌన్సిల్ వదులుకోమని చెపుతాను. అని full notice యిచ్చేటటువంటి మంచిపద్ధతి అవలంబించాలి. దేశంలో ప్రజలుకూడ తయారు కావాలి. ప్రజలుకూడ తెలుసుకోవాలి. We need not take them by surprise, we

not take the political parties by surprise అనేందు కొరకు యిదిచెప్ప బడ్డది అని మనవి చేస్తున్నాను. ఇప్పుడు కొంతమంది పదవులలో ఉన్నారు. వారిని ఎట్లాగైనా నిలుపుకోవాలని చేసినది కాదు.ఇది కాంగ్రెసుపార్టీకి లాభకరం కూడ కాదు. ఆసెంబ్లీలో ఈనాడు 87 మంది పంచాయితీ సమితి అధ్యక్షులు ఉన్నారు. అందులో అత్యధిక సంఖ్యాకులు కాంగ్రేసేతరులు ఉన్నారు. వీరికి వారికి అని కాకుండా అందరికి fair notice యివ్వాలనేదాని కొరకు ఈ విధంగా amendment తీసుకువచ్చి House ముందు పెట్టబడ్డది. ఇంకా కొన్ని ప్రధానమైన విషయాలు ఉన్నాయి. నేను వాటిని ప్రధానమైనవి అనిభావిస్తాను. వాటిని గురించి కూడ క్లుప్తంగా మనవిచేసితరువాత ఈ బిల్లును consideration కు పెడతాను. పంచాయితీ ప్రెసిడెంటు ఉన్నాడు. పంచాయితీకి అధ్యక్షుడుగా ఉండి పంచాయితీ సమితి ప్రెసిడెంటుషిప్‌కు పోటీచేస్తాడు. ఇప్పుడు ఉన్న Act లో పంచాయితీ సమితి ప్రెసిడెంటుగా, పంచాయితీ ప్రెసిడెంటుగా పనిచేసే పద్ధతి ఉన్నది. ఒక కేసులో పంచాయితీ ప్రెసిడెంటుగా ఉండి పంచాయితీ సమితి ప్రెసిడెంటు కావడం జిల్లాపరిషత్ అధ్యక్షుడుకూడ కావడంతో మధ్యనఉండే పంచాయితీ సమితి అధ్యక్షపదవి పోతుంది. జిల్లాపరిషత్ అధ్యక్ష పదవి, పంచాయితీ ప్రెసిడెంటు పదవి రెండు ఉండిపోయినాయి. యిది anomalres గా ఉన్నది. పంచాయితి సమితి అధ్యక్షుడు జిల్లాపరిషత్ అధ్యక్షుడు కాగానే పంచాయితి సమితి అధ్యక్షపదవి పోతుంది. పంచాయితి సమితి సభ్యుడుగా మాత్రమే ఉంటాడు. క్రొత్తగా ఎన్నుకోబడే పంచాయితి సమితి అధ్యక్షుడు కూడ జిల్లా పరిషత్‌సభ్యుడు అవుతాడు. అటువంటి పరిస్థితి పంచాయితీ అధ్యక్షులకు కూడ కల్పిస్తే బాగాఉంటుందనే ఆలోచనతో పంచాయితీ అధ్యక్షుడు, పంచాయితీ సమితి అధ్యక్షుడు అయితే automatic గా పంచాయితీ అధ్యక్ష పదవిపోతుంది. పంచాయితీబోర్డు సభ్యుడిగా మాత్రమే ఉంటాడు. అక్కడ తిరిగి పంచాయితీ అధ్యక్షుడు ఎన్నుకోబడతాడు ఇక్కడ పంచాయితి సమితి అధ్యక్షుడుగా ఉంటాడు. అక్కడ member గా ఉంటాడు. Panchayat President ship automatic గా పోగొట్టబడే మార్పు చేయబడ్డదని మనవి చేస్తున్నాను. పంచాయితీ, పంచాయితీ సమితులలో సరిగా taxes వసూలు చేయడంలేదు. దానికి ఏ విధమైన ఏర్పాట్లు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. Panchayat Act ను amend చేసేటప్పుడు కొన్ని groups of villages కు ఒక Executive Officer ను యివ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఇంకా యితర సాధక బాధకాలు ఉంటే వాటిని కూడ ఆలోచన చేస్తుంది Land Revenue Collect చేసే అధికారంకూడ వీరికే యివ్వడానికి ఆలోచన చేస్తున్నాము. పంచాయితీ కమిటీ సభ్యులు, పంచాయితి సమితి సభ్యులు, వారు arrears

లో ఉండి యింకెవరినో అడిగితే బాగుండదు. కాబట్టి ఒక condition పెట్టాము. వారు arrearsలో ఉంటే వారి membership automatic గా పోతుంది. వారు arrears లేకుండా చేసుకొని ఆదర్శంగా ఉండాలి. వారు ఆదర్శంగా ఉంటేనే వారు పోయి అడగటానికి సరైనబలం, అధికారం దొరుకుతుందనే ఆలోచనతో అదిచేయ బడ్డది. వరుసగా మూడు సార్లు మీటింగులకు రాకపోతే జరగవలసిన దానిని గూర్చిహడ మనకు కలిగిన అనుభవాలను దృష్టిలో వుంచుకొని మార్పులు చేసుకొనడం జరిగింది. ఇంకా మరికొన్ని మార్పులు చేసుకోవాలనే సంకల్పంకూడా వుంది, ఆమార్పు లన్నింటినీ సభ్యులు జాగ్రత్తగా గమనించ వచ్చును. అప్పుడు వారికి అన్ని విషయములు విపులముగా తెలుస్తాయి. కొన్నిచోట్ల అసలు మీటింగుకు పిలవడం లేదని complaints కూడా వస్తున్నాయి. వారు నిజంగా గనుక పిలువకుండా ఆవిధంగా ప్రవర్తించి వున్నట్లయితే అంతకంటే అసహ్యకరమైన విషయం యింకొకటి వుండదని మనవి చేస్తున్నాను. దానికి, సంబంధించి ఆక్టులోనే సవరణ తీసుకురావలయుననుకుంటున్నాం. నాలుగవ నెల మొదట తేదీ లోపల ఆ విధంగా మీటింగుకు పిలవకపోతే అయిదో నెల మొదటి తేదీకి ఆయన ప్రెసిడెంటు పదవినుండి తొలగిపోవలసి వస్తుంది. వెంటనే Straight గావెళ్లి ఎలక్షన్సు కూడా జరపడం జరుగుతుంది. ఇంకొక విషయాన్ని కూడా నాదృష్టికి కొంతమంది గౌరవ సభ్యులు తీసుకువచ్చారు. సిటీమునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినవారు హైదరాబాదు జిల్లాపరిషత్తులో సభ్యులుగా వున్నారు, మంచినీటిబావులు, ఎరువులు, యితర వ్యవసాయ మునకు సంబంధించిన విషయాలు, వారెరిగి పర్యవేక్షించడానికి అవకాశముంటుందని చెప్పారు. మునిసిపల్ కార్పొరేషన్ వ్యవహారాలకు సంబంధించి ఒకబిల్లు రాబోతున్నది. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. మునిసిపల్ వ్యవహారాల శాఖ మాత్యులు యీ విషయాలను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకున్నారనికూడా మనవిజేస్తున్నాను.

రాజ్యసభ సభ్యులు గాని, లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యులుగాని. వారు ఎక్కడివారు అయినప్పటికి పార్టీలు ఎక్కడ తక్కువయితే వారిని అక్కడకు పంపించడం జరుగు తున్నదనే అభిప్రాయం వుంది. అది వాంఛనీయమైన విషయం ఎంతమాత్రం కాదు. ఇది ఓటర్లకొరకు కక్కుర్తిపడి చేస్తున్నట్లుగా వుంటుంది. ఇది మంచివిషయం కాదనే సంగతి ప్రభుత్వానికి బాగా తెలుసు. రాజ్యసభ సభ్యుడుగాని, లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యుడు గాని తన నియోజకవర్గములోని ఏదో ఒక పంచాయితీ సమితిలో వుండవచ్చును. అక్కడి చర్చలలో participate చేయవచ్చును. కాని వోటు చేయటానికి అవకాశం మాత్రం వుండదు. ఆ యా సిటీ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో వున్న వారికి రూరల్ ప్రాబ్లమ్స్‌తో చాలా దగ్గరి సంబంధం వుంటుందిట్టికాబ వారు అక్కడనే వుంటే బాగుం

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1962

టుందని మనవి జేస్తున్నాను. ఈ విషయంలో ప్రతివాడు అంగీకరిస్తారని అనుకుంటున్నాను. మునిసిపల్ వ్యవహారాల శాఖామాత్యులు యీ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్నారని మనవి జేస్తున్నాను ఆ ఎలివాత సభ్యులకు కూడా తాము ఎక్కడ పనిచేయాలో యేదీ స్పష్టంగా తెలిపివుంచే వాడు చక్కగా పనిచేయడానికి, ఎలక్షన్లు కొరకు మానసికంగా తయారవడానికి కూడా అవకాశముంటుంది. అలాగే ఏదయినా పంచాయితీసమితి అధ్యక్షుడుగానో, జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగానో వుండదలచుకొంటె నేరుగా పంచాయితీ కమిటీ అధ్యక్షుడుగా యింకొక నియోజకవర్గంనుండి ఎన్నుకోబడాలి. ఆ తరువాత జిల్లాపరిషత్తు అధ్యక్షుడుగానో, పంచాయితీ సమితి అధ్యక్షుడుగానో ఎన్నుకోబడినట్లయితే 15 రోజుల లోపల శాసనసభ సభ్యత్వాన్ని వదులుకోవలసిన పరిస్థితి వున్నదని మనవి జేస్తున్నాను. ఇంకొక రెండు మూడు ముఖ్యమైన విషయాలు కూడా యీ సమయంలో మనవిజేయ దలచుకున్నాను.

స్టాండింగ్ కమిటీకి అధ్యక్షుడుగా కలెక్టరును యింకా వుంచారే, ఎందుకు మార్చ కూడదు, జిల్లాపరిషత్తు అధ్యక్షుడినే స్టాండింగు కమిటీకికూడ అధ్యక్షుడుగా ఎందుకు పెట్టరు అనిచాడ కొంతమంది అన్నారు. ఇది ఒక సమస్య. దీనిపైన బాగా ఆలోచన చేయబడింది. ఇప్పుడు డెవలప్‌మెంటులో జిల్లా లెవెల్‌లో ఆఫీసర్సు ప్రత్యేకంగా కోటలు, గోడలు కట్టుకొని ఎవరికివారు రాజ్యాలు చేస్తూన్నారనే మనస్థత్వంతో వున్నట్లు కనబడుతోంది. దానిని బ్రద్దలు కొట్టాలి, బ్రద్దలుకొట్టినవాడే డెవలప్‌మెంటులో సరైన కంజీన్‌యల్ వాతావరణం తయారవుతుంది అనే విశ్వాసముతో ప్రభుత్వం వున్నది. అందుకనే ఎడ్మినిస్ట్రేషనులో లీడర్‌షిప్ తయారుచేయడంకొరకు అందరికీ సహకారం యిచ్చి సరైనపద్ధతిలో పనిచేయించే తాహతు, శక్తి, అనుభవంవుండి పనిచేసే ఒక ఇన్‌స్టిట్యూషనును డెవలప్‌మెంటు చేయాలని కలెక్టరునే వుంచడం జరుగుతున్నది. ఈనాడే ఆ ఇన్‌స్టిట్యూషనును ఒక ప్రక్కకుపెట్టి వ్యవహారం చేయాలంటే కలెక్టరు ప్రభుత్వానికి ఐస్ అండ్ యియర్స్‌లా వున్నారు. ఒక ప్రక్క నానఫీషియల్స్ అంతా ఐస్ అండ్ యియర్స్‌గా వుంటున్నారు. కాని అఫీషియల్‌సైడున కలెక్టరుకూడ వుండడం అవసరం. మునిసిపాలిటీల వ్యవహారాలలోకూడ ఆయన కలుగజేసుకో గలుగుతాడు. కాని యిప్పుడు ఆయనకు ఏమీ సంబంధంలేదు కాబట్టి కలుగజేసుకోవడం లేదనేదికూడ మనకు కనబడుతోంది. జిల్లాపరిషత్‌నుంచికూడ ఆయనను ఒక ప్రక్కకు పెట్టేస్తే వీటి విషయంలోకూడ శ్రోక్యం కలుగజేసుకోకుండాపోయే పరిస్థితి వస్తుంది. అయితే ఏం, నానఫీషియల్స్‌కు శక్తిలేదా, ధైర్యంలేదా, వారు బలహీనులా అంటే అట్టువంటిదేమీలేదు. వారికి యీనాడు ఎంతశక్తివుందంటున్నారో అంతకు రెండింతలుందని నేను ఒప్పుకోవాలి

తయారుగా వున్నాను. కాని యీ రెండు శక్తులను క్రోడీకరించాలి. సమస్యలు మన శక్తికి మించిపోతున్నాయి. మనం యింకా మీదకు లేచివున్న శక్తినంతా క్రోడీకరించి పనిచేయడం అవసరం అందువల్లనే అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లో కలెక్టరును స్టాండింగ్ కమిటీలకు అధ్యక్షులుగావుండే పద్ధతిని మెయిన్‌టెయిన్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. బాగా చర్చించిన తరువాతనే యీ బిల్లులో యీ విషయానికి సంబంధించి మార్పులుచేయకుండా వుంచామని మనవిచేస్తున్నాను.

జిల్లాపరిషత్తు ఫంక్షనింగు గురించి ప్రత్యేకంగా చెప్పారు. అనేక పర్యాయాలు చర్చలు జరిగాయి. అమెండుమెంటు ఆక్టువల్ల ఏమి జరిగింది. జిల్లాపరిషత్ ఒక డెలిబరేటివ్‌బాడీ, మీటింగుకు రావాలి. స్టాండింగు కమిటీచేసిన తీర్మానాలు దాని ముఖాన పారేస్తారు; అవి చూచుకొని వెళ్ళిపోవాలి. అడగడానికిగాని, చర్చించడానికిగాని వీలులేదు అని కొందరు గౌరవసభ్యులు చెప్పారు. కాని అది సరైనదికాదు. జిల్లాపరిషత్ సమావేశాలు, పంచాయతి సమితుల సమావేశాలు ఒకరోజుకాకుండా, రెండురోజులు జరుపుకొని వివరాలన్నీ చర్చించాలని స్పష్టమైన అర్థర్సు యివ్వబడ్డాయి. స్టాండింగు కమిటీచేసినది అంగీకరించాలి కదా, అనేది సరైన వాదనకాదు. స్టాండింగు కమిటీలు చేసినదానిని ఇన్‌కరెక్టగా చేసినా యని అనుకుంటే చర్చచేయడమేకాదు, మార్పుచేసే అధికారం కూడ జిల్లాపరిషత్తుకువున్న దని మనవి చేస్తున్నారు. అది ఏ చట్టంలో వుంది, ఎక్కడవుంది అని సభ్యులు ప్రశ్నించ వచ్చు. కాని స్టాండింగు కమిటీలకుండేపవర్స్ రూల్స్‌తో రెగ్యులేట్ అవుతున్నాయి. ఆ రూల్సులోమార్పు కావాలంటే పరిశీలించి డిపార్టుమెంటువారు స్పష్టంగా వుండేటట్లు చేస్తారు. పని సౌలభ్యంకొరకు, సౌకర్యంకొరకు యిట్లావుంచాము కాని స్టాండింగ్ కమిటీలకే అధికారమంతా యిచ్చి జిల్లాపరిషత్తులను లెక్కచేయకుండా వుంచాలనే వుద్దేశం ఏమీలేదు. స్టాండింగ్‌కమిటీలు — జిల్లాపరిషత్తులోను, పంచాయతి సమితులలోను ఒకేసబ్జక్ట్సుకు సంబంధించి ఒకే విధంగా వుండాలనేదికూడ సవరింపబడింది. ఇప్పుడు 7 స్టాండింగ్‌కమిటీలున్నాయి. ఇకముందు కూడ వుంటాయి. స్టాండింగ్‌కమిటీల సబ్జక్ట్స్ గ్రూపింగ్ మార్చబడ్డది. హరిజనుల అభివృద్ధికి, స్త్రీల అభివృద్ధికి, షెడ్యూలు ట్రయిబ్స్ అభివృద్ధికి సంబంధించి రెండు స్టాండింగ్ కమిటీలున్నాయి. వాటికి ఇంకా అదనంగా అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం ఏమి చేయగల్గుతుందో ఆలోచించి చేస్తుందని మనవి చేస్తున్నారు. వెనుకబడ్డవారి అభివృద్ధికిగాని, స్త్రీల అభివృద్ధికిగాని అవసరమైన అవకాశాలు కలుగజేసి, జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల మెంబర్సు కూడిన ఒక కమిటివేసి బాగా శ్రద్ధతీసుకునేపద్ధతివుంది. రెండు కమిటీలు పెట్టడం జరిగింది. ప్రొవిజన్ ఫర్ డిస్‌క్వాలిఫికేషన్ రెన్సివలేనే రిమూవల్ ఆఫ్ అన్‌టచెబిలిటీ కూడ వుండాలనేది ఇదివరకే చేసిన ఆక్టులో

వుంది. సాధ్యమైనంతవరకు సమగ్రంగా వుండేటట్లు చేసిన జాయింటు సెలక్టుకమిటీ రిపోర్టును యీ హవును అంగీకారానికి ప్రతిపాదిస్తున్నాను.

I beg to move : 'That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill 1962, as reported by the Regional Committee be read a second time"

Mr Deputy Speaker : Motion moved.

శ్రీమతి ఎ కమలాదేవి (ఆలేరు) : అధ్యక్ష, పంచాయతి సమితులు జిల్లా పరిషత్తుల చట్టం అమలులోకి వచ్చినతరువాత అనుభవం దృష్ట్యా యీ సవరణ బిల్లు తెచ్చారు. బిల్లు తెచ్చేముందు ప్లానింగు మంత్రిగారు పార్టీలను, జిల్లాపరిషత్తు అధ్యక్షులను, పార్టీలలోని ముఖ్యులను పిలిచి సమావేశాలు జరిపారు. అందరి అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. గత 3 సంవత్సరాల అనుభవంలో — యీ చట్టం అమలు చేయడంలో—మనకు వచ్చిన అనుభం ఏమిటి ? ఎన్నికల విధానంలో యీ బిల్లులో వచ్చిన మార్పు ఏమిటి అనేది మంత్రిగారు యిప్పుడే చెప్పారు. ఈ బిల్లువల్ల మనం బయట జరుగుతున్న అవకతవకలను సరిదిద్ద గలిగామా అన్నదే యిక్కడ ముఖ్యమైన క్వశ్చన్. అదిమాత్రం చేయలేదని తేలిపోతున్నది. ఎం. ఎల్. ఏల ఓటు విషయంలోను, వారిని డెప్యూట్ చేసే విషయంలోను ఎదుర్కొనే అవకతవకలను మాత్రం చక్కదిద్దగలిగాము. ఎం. ఎల్, ఏలు, ఎం. ఎల్. సి. లను జిల్లా పరిషత్తులకు పంపించడంలో అధికారంలో వున్న పార్టీ తన మెజారిటీని అక్కడ ఎక్కువ చేసుకోవాలనే ఉద్దేశంతో చేస్తున్నదని అపోజిషన్ పార్టీ చెప్పేదానిని గురించిగాని మరెందువల్ల నైనాగాని యీ మార్పు చేశారు. సిటీలో వున్న ఎం. ఎల్, ఏ. లు జిల్లా పరిషత్తులలో, సమితులలోని ప్రదేశాలకు గాని, ప్రజలకు గాని ఏమీ చేయలేక పోతున్నారనే అభిప్రాయం పెలిబుచ్చడం వల్ల కార్పొరేషనులో వారికి మెంబర్‌షిప్ యివ్వడం జరిగింది. కో-ఆప్షన్ విషయంకూడ వున్నది. ఎం. ఎల్. ఏ. లు ఎం. పీ. లు జిల్లా పరిషత్తు చైర్మనులుగా గాని, సమితుల అధ్యక్షులుగా గాని వుండడం సరైనదేనా అన్న సమస్యకూడ వచ్చింది. జిల్లా పరిషత్తుల కాలం పొడిగించే సమయంలో యీ సవరణ తేవడం జరిగింది. సెలెక్టు కమిటీకి పోవడం జరిగింది. మంత్రిగారు చెప్పినట్లు యిందులో చిన్న చిన్న మార్పులు చేశారు. ఎం. పీలు, ఎం. ఎల్. ఏలు జిల్లా పరిషత్తులకు చైర్మనులుగా వుంటే సక్రమంగా జరుప గలుగుతారా లేదా అన్నప్పుడు ఒకవేళ నడపగల్గినా ఒకరే ఎం. ఎల్. ఏ. గాను, జిల్లా పరిషత్తు చైర్మనుగాను వుంటూ, గుత్తాధికారం వున్నట్లుగా వుండడం సరైనది కాదని మార్పులు చేశాము. ఇవన్నీ 1964 లో [illegible] ఒకటి రెండు సంవత్సరాలలో [illegible]

గారు ఆలోచించి యింకా కొన్ని మార్పులు తేవాలని నా మనవి. ఈ నాడు ఎన్నికల విధానం ఏమిటి? అసలు యీ బిల్లుకు ఆధారం ఎన్నికలు. ప్రజాస్వామ్యంలో వికేంద్రీకరణ మన్నప్పుడు అసెంబ్లీ సభ్యులుగా రావడానికి ప్రజల దగ్గరనుంచి డైరెక్టుగా ఓట్లు పొందుతున్నాము. అదే పద్ధతిలో జిల్లా పరిషత్తులకు పంచాయితీ సమితులకు కూడ ఎన్నికలు జరగాలనేది మా పార్టీయొక్క అభిప్రాయం ఇంతకు ముందు సమితులు. జిల్లా పరిషత్తులు లేనప్పుడు జిల్లా బోర్డులకు, మునిసిపాలిటీలకు — హైదరాబాదు డిస్ట్రిక్టుబోర్డుల ఆక్టు పాస్ చేసుకున్నాము. అప్పుడు ఎన్నికల పద్ధతి పెట్టుకున్నాము. జిల్లాబోర్డులకు నామినేషన్స్ రద్దుచేస్తూ, ఎన్నికలే జరుపాలని చట్టం చేశాము. కాని, అవీ అమలులోకి రాక ముందే ఆంధ్రప్రదేశ్ ఏర్పడడం, యీ జిల్లా పరిషత్తుల చట్టం రావడం జరిగింది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అనేది డైరెక్టు ఎన్నికలలోనే వున్నదని మా పార్టీ అభిప్రాయం. దీనిని మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ఈ నాడు గ్రామాలలో వుండే ఎన్నికల పద్ధతి ఏ విధంగా ఉంది? సమితి ఛేర్మెన్ కావాలన్నా జిల్లాపరిషత్తు ఛేర్మెన్ కావాలన్నా గ్రామపంచాయతీ ఎన్నికలనుంచి ప్రయత్నం ఉంటుంది. ఇదివరలో గ్రామపంచాయతీ ఎన్నికలంటే గ్రామంలోని తగాదాలనుబట్టి వ్యక్తులనుబట్టి గ్రామాల హద్దువరకే ముడిపడి ఉండేవి. ఈ నాడు సమితి ప్రెసిడెంటు కావాలంటే గ్రామ పంచాయతీ ఎన్నికలలోనే సమితి ప్రెసిడెంటు కావాలనే ఉద్దేశంతో పాల్గొని అక్కడ కూడా క్రిందుమీదు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రామపంచాయితీ ఎన్నికలకు నామినేషన్ వేసినప్పుడే సమితిఛేర్మెన్ కావాలను కున్నవాడు గ్రామాలలో కూర్చుని ఆగ్రామంలో తనకు అనుకూలమైన వానిని support చేసి అతడు ఏ విధంగా ఎన్నిక అవుతాడా, ఏ విధంగా తన గ్రూపుకు సమితిలో మెజార్టీ తేవడమా అనే ఉద్దేశంతో start అవుతాడు. పంచాయితీబోర్డు ఎన్నికలకు నామినేషన్లు కాగానే కొంతమంది ఆఫీసర్లను పట్టుకుని చిన్న చిన్నతప్పులున్న చోట్ల నామినేషన్లు రద్దుచేయించి తన గ్రూపుకు మెజార్టీవచ్చేపద్ధతి చూసుకుంటాడు. ఉదాహరణ చెబుతాను, భద్రాచలం గ్రామంలో పర్ణశాల అనే గ్రామం ఉంది. బచ్చయ్య అని అసలు పేరుంటే బుచ్చయ్య అని వోటర్లలిస్టులో తప్పుపడింది. అక్కడ కూర్చున్న ఆఫీసరుకు అతనిపేరు బచ్చయ్య అని వోటర్లలిస్టులో తప్పుపడిందని తెలుసు. గ్రామంలోని పెద్దలందరికీ తెలుసు, అయినా అతని నామినేషన్ రద్దుచేయిస్తే తను అనుకున్నవాడు వస్తాడుకదా అని అక్కడ ఆఫీసరును పట్టుకుని నామినేషన్‌ను రద్దుచేయించడం జరిగింది. అలాగే ముత్యాలు అనేపేరు ముత్తయ్యగా పడింది. గ్రామలెవెలులో అసలుపేరు వ్రాసుకుంటేనే మంచిదనే ఉద్దేశంతో అసలు పేరే వ్రాసుకోవడం జరిగింది. అటువంటి పంచాయితీబోర్డు సభ్యులలో నుంచి ప్రెసిడెంటు ఎన్నిక కావాలంటే ఒక్కపార్టీకి

చెందిన ఇద్దరు సభ్యుల నామినేషన్ కొట్టివేస్తే అవకతవకలు ప్రెసిడెంటు అయిపోతాడు, పంచాయితీబోర్డు ప్రసిడెంట్లను తనవాళ్లను తెచ్చుకోవాలనే ప్రయత్నాలు జరుగగా సమితి లెవెలులోనికి వస్తుంది. అక్కడి సమస్యను మంత్రిగారు కూడా వివరంగా చెప్పారు. జీపులలో మోసుకొని పోతారు, డబ్బు ఇస్తారు, లక్షరూపాయిలు కూడా ఇచ్చిన ఘటనలుఉన్నాయని మంత్రిగారుచెప్పారు. ఈ పద్ధతిని పోగొట్టడానికి చేసిన ప్రయత్నంఏమిటి? ఈబిల్లులో అటువంటి అవకాశమేమీ కల్పించడంలేదు. ఆఫీసుబేరర్సు అందరిని డైరక్టుఎలక్షన్లు ద్వారా ఎన్నుకోవడం ద్వారానే ఈ పద్ధతిని పోగొట్టగలమని కమ్యూనిస్టుపార్టీ పాలసీ. శాసనసభలకు ఎన్నికలు జరుపుతున్న మాదిరిగానే, పంచాయతీ సమితికి డైరక్టు ఎన్నికలు జరిపితే డబ్బు యిచ్చి వోట్లు కొనుక్కునే సమస్య ఉండకపోవడమేకాకుండా పంచాయితి సమితి ప్రెసిడెంటు పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లుకు లొంగుబాటుకాకుండా గ్రామ లెవెలులోని రాజకీయ కలుషితాన్ని సమితి లెవెలుకు తీసుకురాకుండా గ్రామ అభివృద్ధిని దెబ్బకొట్టే పద్ధతిలేకుండా పోతుంది. మంత్రిగారు చెప్పారు. అందుకే డైరెక్టు ఎన్నికలు పెడితే ప్రజలలోనికి పోయి వోట్లు అడుక్కుంటాడు. అటువంటివాడు సమితి ఛేర్మెన్‌గా వచ్చినపుడు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పద్ధతిలో గ్రామ లెవెలులో నిర్వహించగలుగుతాడు. సమితి ప్రెసిడెంటుకాగానే పంచాయితీబోర్డు సభ్యులు ఆయనచుట్టూ తిరుగుతూంటారు. ఏ సమస్యపై కావాలన్నా వోటు వేశాము కాబట్టి చేస్తావా, చేయవా అంటారు. లక్షల డబ్బు ఖర్చు చేస్తారు. పంచాయితీబోర్డు ప్రెసిడెంటు ఎన్నికలు ప్రకటించగానే వారందరిని ఒకచోట పెట్టడం, వేలరూపాయలు ఖర్చుచేయడం, వోట్లుకొని ప్రెసిడెంటుకావడం జరుగుతుంది. ఈ పద్ధతి మారిస్తేనేకాని ప్రజలకు సేవచేయాలనుకున్నవాడు డబ్బు ప్రాధాన్యత లేకుండానే ఎన్నికై రాలేడు. డబ్బు ఖర్చుచేసి ఎన్నికైవచ్చినవాడు ఆ డబ్బుమ ఎట్లా ఖర్చీచేసుకోవెడమా అనే ఉద్దేశంతోనే start అవుతాడు. ఇటువంటిది పోవాలంటేడైరెక్టు ఎన్నికలపద్ధతి ఉంటేనే జరుగుతుంది. జిల్లాపరిషత్తులు కూడా ఇదే విధంగా ఉన్నాయి మహారాష్ట్రలోపున్న యాక్టుఉంది. మాకు పెల్ల్‌కమిటీలో ఇచ్చారు. అందులో డైరెక్ట ఎన్నికలున్నాయి. పదివేలమందికో పదిహేను వేలమందికో ఒక్కక్కరివి డైరక్టఎలక్షను ద్వారా ఎన్నుకుంటారు. వారినుంచి జిల్లాపరిషత్తు ఛేర్మెన్‌ను ఎన్నుకుంటారు. మనం ఇక్కడ సమితి ఛేర్మెనుల ద్వారా ఎన్నుకుంటున్నాము. ఇక్కడ కూడా అదేపద్ధతి పెట్టుకుంటే బాగుంటుంది. నిజానికి జిల్లాపరిషత్తుపని పోస్టుఆఫీసుపని, ప్రభుత్వంజిల్లాపరిషత్తుకు డబ్బు allot చేస్తుంది. జిల్లాపరిషత్తు ప్రతి సమితికి ఫలానా పనికి ఇంత, పబ్లిసిటీకి ఇంత, ఎడ్యుకేషన్‌కు ఇంత అని ఈ విధంగా పోస్టుఆఫీసు పనిచేయడమే జరుగుతుంది. స్టాన్‌డింగ్‌కమిటీలలో కూర్చుని పోస్టుఆఫీసు పనిచేస్తారు. అన్ని జిల్లాలలోని సమితులు

పూర్తిగా ఏర్పడిన తరువాత జిల్లాపరిషత్తులకు ఉండే పని ఏమిటో అర్థం కావడంలేదు. జిల్లాపరిషత్తుకు ఉన్నపనుల పోస్టుఆఫీసు పని, డబ్బు allot చేసేపని, టీచర్లను transfer చేసేపని తప్ప మరొకటిలేదు. జిల్లాలోఉండే హైస్కూల్సు, మిడిల్ స్కూల్సు జిల్లాపరిషత్తు చేతుల్లో ఉంటాయి. ఏ టీచరుపైన ఇష్టంలేకపోయినా సంవత్సరానికి రెండు మూడుసార్లు కూడా ట్రాన్సఫరు చేస్తున్నారు జిల్లాపరిషత్తులలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బ కొట్టేది మరొకటిఉంది. జనరల్‌బాడీకి reviews ఇస్తారు. రెండుమూడునెలలు మీటింగులు అయినా reviews మీద discussion చేయాలంటే వీలుండదు. స్టాన్‌డింగ్ కమిటీచేసే దానిని జనరల్‌బాడీ ఏమైనా వ్యతిరేకించగలదా అంటే మంత్రిగారు తప్పని సరిగా మార్చగలదు అని చెప్పారు. రీజినియల్‌కమిటీలో చెప్పారు. Act ను చూడవద్దు అన్నారు. Act లో లేనపుడు ఏజిల్లాపరిషత్తు ఛేర్మెన్‌పర్మిషన్ ఇస్తాడు. అందుచేత డిస్కషన్‌చేసే పద్ధతిలేదు. ఒకవేళ డిస్కస్‌చేస్తే స్టాన్‌డింగ్‌కమిటీ చేసినది అమలు అయిపోయింది అంటారు. సుప్రీం బాడీగా ఉండవలసిన జనరల్‌బాడీ అధికారాలు ఏమిటో చెప్పలేదు. ఇది ప్రజాస్వామ్యాన్ని కించపరచే పద్ధతిలో ఉంటున్నది. జిల్లాపరిషత్తు ద్వారా సమితులకు డబ్బు allot చేస్తున్నాం. అందులోఉన్న ఆఫీసర్లు ఏ విధంగా అమలు చేస్తున్నారో చూడాలి. పంచాయితీబోర్డు ప్రసిడెంట్లు సమితి ఛేర్మెన్‌చుట్టూ తిరగాలి. ఏ కాంక్షన్ కావాలన్నా, సమితిలో స్టాన్‌డింగ్‌కమిటీ ఆలాట్ చేస్తుంది. వారు కూడా చేస్తున్నపని ఏమిటి? ప్రైమరీ స్కూల్సును సమితులకు hand over చేశారు. ఫలానా బి.డి.వో డబ్బు వసూలుచేసి అంత జమకట్టలేదు. సగం తనవద్దనే పెట్టుకున్నాడు అంటే next month లో జమకట్టారని అన్నారు. అక్కడ టీచర్సు యూనియన్ రిపోర్టుపై అది సరియైనదే అని తేలినపుడు టీచరును ఎందుకు transfer చేశారు? ఆ టీచరును వేరే బ్లాకులో పడేశారు. అదేవిధముగా ఏ టీచరు అన్యాయం జరిగినదని చెప్పుకొన్నా, పంచాయితీబోర్డు ప్రెసిడెంటు చెప్పినట్లుగా చేయకపోతే ఆ టీచరును ఆ గ్రామంలో ఉండనీయరు. ఇటువంటి పద్ధతి మార్చడానికి ప్రభుత్వం ఏమిచేస్తోంది? మా dissent note గురించి మంత్రిగారు చెప్పారు. జిల్లా పరిషత్తులోగాని పంచాయితి సమితిలోగాని ప్రతి సభ్యునికి ఏదో ఒక Standing Committee లో మెంబరుగా రావడానికి అవకాశముందని మంత్రిగారు అంటారు. కాని మా పార్టీ అనుభవం వేరుగా ఉన్నది. Standing Committee కి జరిగే ఎన్నికలలో Proportional representation రావాలని కమ్యూనిస్టుపార్టీ గట్టిగా కోరింది. ఎందుకంటే Standing Committee లో ఇష్టం ఉండనీ ఉండకపోనీ ఒక మెంబరుగా పడేస్తారు. తరువాత పాల్గొనక పోవడం జరుగుతున్నది. అటువంటిది లేకుండా proportional

representation పద్ధతి ఉంచే ప్రతిపెంబరు రాగలుగుతాడు. అవిధముగా చేయాలంచే co-option కు 8 మందిని ఒప్పుకోండని దానికి దీనికి లెక్క-పెట్టడం సరియైనది కాదని చెబుతున్నాను. co-option పద్ధతిని యీనాడు మనం direct అనుకోండి, Indirect అనుకోండి, ఒక పద్ధతిని పెట్టుకున్నాం. అది direct election కానే కాదు. Indirect గా పంచాయితీబోర్డు ప్రెసిడెంట్సుతో సమితిని సమితి ప్రెసిడెంట్లతో జిల్లా పరిషత్తును ఏర్పరచి పంచాయితీ సమితి ప్రెసిడెంటుగా గాని జిల్లా పరిషత్తు ఛైర్మనుగా గాని తాము అనుకున్నవారు రాని ఎడల co-option పద్ధతి పెట్టుకుని వారిని సమితి ప్రెసిడెంటును, పరిషత్తు ఛైర్మనుగా తేవాలని ప్రభుత్వ పక్షంయొక్క ఉద్దేశ్యము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్ష, ఒక మంత్రిగారు కూడా సభలో లేక పోవడం బాగులేదు.

Mr. Deputy Speaker : You cannot keep the House idle.

Sri Vavilala Gopalakrishnayya : How can the Minister quite the House.

Mr. Deputy Speaker : Somebody has gone to get him.

(Dr. M. Chenna Reddy enters the House).

Dr. M. Chenna Reddy. I have arranged with the Chief Whip.

Mr. Deputy Speaker : You cannot do that.

శ్రీమతి ఎ, కమలాదేవి : అధ్యక్ష, మంత్రిగారు Proportional representation పద్ధతి గురించి ఆలోచిస్తామన్నారు. అది యిప్పుడైనా వెంటనే ఆలోచించడం మంచిది. Minute of dissent ప్రాసినప్పుడు co-option పద్ధతిని వ్యతిరేకించాము. మంత్రిగారు చెబుతూ proportional representation పద్ధతి కావాలంటున్నారు. Standing Committee లో co-option లో కూడా అది ఉండాలని కోరలేదన్నారు. వారు Minute of dissent ని పూర్తిగా చదవ లేదు అనుకుంటాను. 12 వ పేజీలో (o) లో ఉంది. మెజార్టీ పార్టీవారే కాకుండా proportional representation ఉంచే అన్ని పార్టీలవారికి అవకాశం ఉంటుందని Minute of dissent ఉంది. Proportional representation " పద్ధతి

ఉండడం మంచిదనే అభిప్రాయంతో మంత్రిగారు ఆలోచించాలి. మహారాష్ట్రం వారు జిల్లా పరిషత్తుకు ఎన్నికలపద్ధతి పెట్టారు. వారు అధికారం అంతా జిల్లాపరిషత్తు చేతిలో పెట్టుకుని సమితికి అధికారం లేదన్నారు. మన జిల్లా పరిషత్తులకు టీచర్లను ట్రాన్సఫర్ చేసే అధికారం తప్ప, అక్కడ కూర్చుని ఫలానా సమితికి యింత డబ్బుఅని ట్రాన్సఫర్ చేసే అధికారం తప్ప ఇంకొకటి లేనేలేదు. అధికార వికేంద్రీకరణ పద్ధతి అమలు జరగాలంటే direct elections పెట్టాలి. ప్రస్తుతం పంచాయితీలను కలుషితం చేసేపద్ధతి సమితిలో జిల్లా పరిషత్తులో ఉంది. గ్రామస్థాయిలో రాజకీయాలు ప్రవేశపెట్టి ప్రజలను గందరగోళపరచే పద్ధతిని మార్చాలి దీనిని 1964 సంవత్సరంలో అమలులో పెట్టబోతున్నాం. అసెంబ్లీకి, పంచాయితీ బోర్డులకు direct election పెట్టుకుంటున్నాం. అదేవిధముగా పంచాయితి సమితుల ప్రెసిడెంట్లకు జిల్లా పరిషత్తు ఛైర్మనుకు direct elections చేసే పద్ధతి మంచిది. దానినిగురించి ఆలోచించి మంత్రిగారు ఒప్పుకోవాలని మనవి చేస్తూముగిస్తున్నాను.

Sri P. Anthony Reddy (Anantapur): Mr. Speaker Sir, the leader of the opposition has been very elaborately pleading that direct election is better than indirect election and that proportional representation by transferable vote is better than simple majority by non transferable vote. The same idea has been pointed out in the dissent note given at the select committee stage as well as at the regional committee stage. I think the question whether direct election is better or indirect election is better is purely academic. These students of political science will know that even professors of political science have not come to any conclusion as to the merits of direct election or indirect election. Therefore to spend most of our time just arguing in favour of indirect election saying that it is better than direct election I think is not proper at this stage. Take any country in the world. In our country for Assemblies, we have got direct election; for Councils and Rajya Sabha, we have got indirect election. In the United States of America, the election of the President is almost indirect coming to the merits of proportional representation by transferable vote and simple majority election, we see European countries follow proportional representation method of election while England and Commonwealth countries follow a direct

method of election. Therefore just to plead that one is better than the other, I think, is not proper at this stage.

Next Sir, the present Bill as amended contains very many of the defects that were noticed in the implementation of the previous Act of 1959; by some of us who have been working in at Panchayat Samithis have found lot of difficulties and we have been bringing them to the notice of the Minister for Planning; and most of these have been rectified. It may be some points have been missed. I am sure the Minister, will, in due course, study them and bring in an amendment bill by which some of the defects can be rectified in due course. For instance one great important measure in the bill is that the M. L. As, and M Ps., as M. L. As and M Ps cannot be office bearers of the Panchayat Samithis and Zilla Parishads. It is a major amendment. Another amendment is, in the Samithis we have been undergoing great trouble how to collect the loans given to the ryots. The Samithi had absolutely no power to collect and now in the amended bill, it is provided that the arrears due to the Panchayat Samithis can be collected as arrears of land revenue This is a very good amendment and I only request the Minister to give the power of collecting these arrears under Land Revenue Recovery Act immediately to the B.D.Os. If the power is not given to the B D Os., then the clause as it is even if it is passed, will not be effective. Another important provision is giving of power to Panchayat Samithi president to invite experts to attend the meeting of the Samithi and give them advise-expert advice. This is a very healthy amendment I am sure it will greatly help to the smooth working of the Panchayat Samithis. In regard to compelling Panchayat Samithi Presidents to convene meetings there have been cases where for some reason or other Presidents were evading calling for a meeting of the Panchayat Samithi. If they evade for their own personal use, it amounts to abuse of power and if they do not call for the meeting within the specified period, they lose the membership of the samithi as well as the Panchayat also. This is a very healthy move for which also I commend the Minister.

One or two things I feel the Minister will reconsider and try to revise them. Under Section 12 of the amended bill sub-section (x) of Section 12, it is said that if a person refuses or resigns to be a member of the Standing Committee, he would lose his membership of the Panchayat Samithi or Zill Parishad or even of the Panchayat. I think this is a very hard clause. For instance, in our own Parishad recently a member felt that another member is a better man to be a member of the standing committee and then he resigned to give place to that man When such resignations are given, to deprive him of the membership of the Panchayat or Zilla Parished is rather too hard. I request theMinister to revise this. Where a member for bonafide reasons resigns his membership of the standing committee to provide a place for a better man and better qualified to be in the committee concerning with co-operation or committee for irrigation, in such cases at least he should not lose his membership of the Zilla Parishad or Panchayat Samithi. I request the Minister to bring in an amendment bill to revise this or if possible to amend this in the present bill itself. I am referring to the ordinary members of the Panchayat Samithi or the Zilla Parishads who are not M. L. As or M. Ps. Supposing a President of a Panchayat is a member of the Panchayat Samithi. According to the section that I quoted it is clearly stated that if a person refuses or resigns to be a members of the standing committee, he ceases to be a members of the Panchayat Samithi Any how it is not clear. As I understand it, if he refuses to be a member of the standing committee or resigns membership of the standing committee, he is likely to lose his membership of the Samithi as well as his presidentship of the Panchayat Samithi. I request the Minister to study it better and to reconsider and see if there is necessity to revise it. Another suggestion I would like to make is the Standing Committees 2 and 3 of the Panchayat Samithis as well as the Zill Parishads. There is provision for members who are connected with co-operative societies. At present, any voter could be elected to these standing committees. I request if it is possible to make an amendment by which the Presidents or Secretaries of

co operatives alone may be eligible to be co-opeted as members of this committee where we require special knowledge. At present 80 percent of the villages are covered by co-operatives. Every one will be eligible. That does not mean that he possesses expert knowledge. I suggest that in respect of standing commitiee 3 also similar provision may be made that teachers or retired teachers who have been connected with education may alone be co-opted for standing committee 3 and for industries to people who know something about industries may be given a chance to be co-opted in these committees. I feel still that strings are attached in the presen Act for the implementation of the Panchayat Samithi Act. That is, the Collector still is the Chairman of the standing committees. I think in most of the Acts passed by the various States only non-official members are made eligible to be Chairmen of Zilla Parishads as well as standing committees In our State there was a feeling that the Collector should not be the Chairman of the standing committees but that portion of the old Act is not amended. Maharashtra Act provides that only non-official members are to be Chairman of the Standing Committees. There is the problem of co-ordination. Perhaps the Government felt that the presence of the Collector alone will co-ordinate the work of the various district heads. In the Maharashtra Act a person of the status of joint Collector is made Secretary of the Zilla Parishad so that he will be a co-ordinating force to co-ordinate the works of the various districts heads. I request that the Government will take these suggestions and if they feel they are suitable, bring in necessary amendments in this session itself.

(శ్రీ యల్. లక్ష్మణదాసు: (పాతపట్నం)అధ్యక్ష, ప్లానింగు కాకామాత్యులుతీసుకొని వచ్చినటువంటి అమెండింగు బిల్లును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తాను. 1961 లోనుకాని ఇవ్వాలనే ఉద్దేశముతో అమెండింగు బిల్లును తీసుకొని వచ్చారు. కాని ప్రధానమైన కూర్పు లను గురించి ఆలోచన చేయలేదనే విచారము నాకు వున్నది. సంజీవయ్యగారి ప్రభుత్వ ములోనే నేను చెప్పాను. పమితులు, వరిషత్తులు ఏర్పాటు చేసుకొంటున్నాము. అవి వివిధముగా నడుస్తున్నవి. ఇది చాల costly experiment. దీనిలో ఏమైనా

మార్పులు చేయవలసివుంటుందేమో పరిశీలన చేయడానికి ఒక కమిటీని వేయాలని సూచన చేశాము. అప్పటి ప్లానింగుమంత్రి పిడతల రంగారెడ్డిగారు కమిటీవేసి పరిశీలన చేస్తాము అని ఈ House లోనే ప్రకటన చేశారు. కాని దురదృష్టవశాత్తు అటువంటికమిటీని ఇంతవరకు వేయలేదు. ఈ planning వల్ల దేశాన్ని అభివృద్ధి చేస్తున్నామే గాని అని ఆశకలుగుతున్నది, కొంచెము details లోకిపోతే నిరాశకలుగుతున్నది. ఎంతోధనాన్ని ఖర్చుపెట్టుకొంటున్నాము. చాల waste అవుతోందేమో అనిపిస్తోంది. Accelerator చూసుకొంటున్నాము. కాని brakes సరిగావున్నదాలేదా అని చూసుకొనడము లేదేమో అని అనిపిస్తోంది. ఒక కమిటి ప్రెసిడెంటు ఎన్నిక గురించి వేలకొలది ధనము ఖర్చు అవడము ఏ విధముగా సాగుతోందో అనే భయాన్ని ప్లానింగుమంత్రి సామర్లకోటలో ఉపన్యాసముచేస్తూ ప్రకటన చేయడము చాల సంతోషం. చాల bold గా చెప్పారు. చెన్నారెడ్డిగారు Planning Department ను బాగా control చేస్తారని నాకు తెలుసు, సక్రమమైన మార్గములో తీసుకొని పోతారనే ఆశతోవున్న వారిలో నేనొకణ్ణి. ఈ white horse ను control చేయడం సామాన్యమైన విషయముకాదు. మనము experiment చేస్తున్నాము. చెన్నారెడ్డిగారు యువకులు, చాల ఉత్సాహముగా పనిచేస్తారని ఆశిస్తున్నాము, కాని మరల కొంచెము నిరాశకల్గుతోంది. M. L. A. గా వున్న వారు అక్కడ పదవులలో వుండకూడదని అన్నారు చాల సంతోషం. వీరంతా on lookers గా కూర్చుంటే బాగుంటుందనే నా ఉద్దేశము. 35 మంది M. L. A. లు సమితి ప్రెసిడెంట్సుగా వున్నారు అని చెప్పారు. వీరు ప్రెసిడెంట్సుగాను, పరిషత్తు చైర్మన్‌లు గాను వుండకపోతే గట్టిగా ఈ House లో మాట్లాడడానికి వారికి కూడ అవకాశము వుండేది. అనేక మార్పులు తీసుకొనివచ్చి వుందుము. శాసనసభ్యులు వాటిలో మెంబర్స్‌గా వున్నారు. కనుక స్టాండింగు కమిటీలకు కూడా వారిని పిలవాలని వున్నప్పటికీ ఎన్నో సమితులలో బి. డి. వో. లు శాసనసభ్యులను పిలువలేదు. దానికి ఎవరు రెస్పాన్సిబులో వారిమీద ఎలాంటిచర్య తీసుకొన్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను. ప్లానింగ్ డిపార్టుమెంటులో 22 గురు ఆఫీసర్లు వున్నారు; 45 సెక్షన్సు వున్నాయి. మిగిలిన డిపార్టుమెంటులలో ఒక్కొక్క ఆఫీసరు క్రింద 4, 5, 6 సెక్షన్సు వుంటే ప్లానింగు డిపార్టు మెంటులో 45 సెక్షన్సుకు 22 గురు ఆఫీసర్లు వున్నారంటే ఒక్కొక్క ఆఫీసరుక్రింద రెండుకంటె ఎక్కువ సెక్షన్సు లేవని తెలుస్తున్నది. అయినా ఈ డిపార్టుమెంటు ఇలా నడవటానికి కారణాలేమిటో ఆలోచించాలి. ప్లానింగ్‌లో జరుగుతున్న దుబారాను అరికట్టించి ప్రజాసీకాన్ని మంచిమార్గంలోనికి తీసుకువెళ్ళి వారికి దీనిపై మంచి అభిప్రాయం, నమ్మకం కల్గించే ధైర్యం చెన్నారెడ్డిగారికి వుంది. ఈనాడు ప్లానింగ్‌లో ఎంతో ఖర్చు అవుతున్నది. అందులో ప్రజలకు అవుతున్న ఖర్చు ఎంతో

ఆఫీసర్లకు అవుతున్న ఖర్చు ఎంతో చూస్తే ప్రజలకు ఎంత ఉపయోగ పడుతున్నదో అర్థ మవుతుంది. ఎందుకింత ఖర్చు కావాలో నాకు తెలియటం లేదు. ప్రతి నియోజక వర్గం లోనూ తాలూకా ఆఫీసువుంది. అదే తాలూకా ఆఫీసు సమితి ఆఫీసుగాకూడా వుండటంలో తప్పులేదు. అసలు వాటిలో శాసనసభ్యులు వుండవలసిన అవసరం లేదు. చాలా మంది అనుకోవచ్చు, రోజురోజుకు శాసన సభ్యులకు ఎడ్మినిస్ట్రేషన్‌లో సంబంధం లేకపోతే ప్రజలకు సేవ చెయ్యలేరేమో, ప్రజలకు దూరం అవుతారేమో అని. నాకు ఆ అభి ప్రాయం లేదు. సమితులు, పరిషత్తులు నాకు వ్యతిరేకంగా పనిచేసినా నేను పదివేల మెజారి టీతో గెలిచానంటే ప్రజలతో సన్నిహిత సంబంధం వుండటానికి సమితులలో, పరిషత్తులో వుండాలనే లేదు. ఏదో సమితులు, పరిషత్తులు ఎలా పనిచేస్తున్నాయో ప్రశ్నించే అవ కాశం వుండటానికి గాను శాసనసభ్యులు వాటిలో ఆన్ లుకర్స్‌గా వుండాలి. వాటిలో. ఒక సభ్యుడుగా వున్నంత మాత్రాన ఆయన చేసేదొప్పులు లేవు. ఈనాడు ఎన్నికలు తీరు చూస్తుంటే ఇకముందు ఎన్నికలలో డబ్బు లక్షలు వున్నవారే వస్తారేమో, సామాన్య మాన వుడు రావటానికి, వక్తలు రావటానికి తావు లేదేమోననే భయం కూడా వుంది. దానిని అరికట్టటానికి డైరెక్ట్ ఎలెక్షన్ పెట్టాలా ఎలక్టొరల్ కాలేజి సృష్టించాలా అనేది ఏదైనా ఆలోచించి నావద్ద వున్న 30 వేల రూపాయలతో నేను సమితి ప్రెసిడెంటు అవుతాననే గర్వానికి అవకాశం లేకుండా చేయటానికి మంత్రిగారు ఒకమార్గాన్ని ఆలో చించాలని కోరుతున్నాను. ఇక ప్లానింగు డిపార్టుమెంటుకు సామాన్యమైన ప్రజానీకం వెళ్ళినప్పుడు వారిలో ఒక విధమైన నిరాశ, నిరుత్సాహం కలుగుతున్నాయి. మనం అనుకొన్నంతగా, మన పుస్తకాలలో వ్రాసినంతగా అక్కడ ఫలితాలు కన్పించటం లేదు. మా జిల్లా పరిషత్‌వారు పబ్లిష్ చేసిన పుస్తకం ఒకటి మంత్రిగారికి చూపించాము. సమితి ఏరియాలో నవంబర్ ఒకటవ తేదీన ఇన్ని లక్షల రూపాయల పని అయింది. ఇంతమంది వలంటీర్‌గా పని చేశారు అని దానిలో తెలిపారు. చాలా సంతోషము కలిగినది. అయితే సమితి ఏరియాలో పనిచేసేవారికి 5 రూపాయల చొప్పున లెక్కవేసారు. నాన్ సమితి ఏరియాలో పనిచేసేవారికి ఒక రూపాయి చొప్పున వేశారు. సమితి ఏరియాలో వున్న మనిషి అయిదు రూపాయల పని చేయగల్గటం, నాన్ సమితి ఏరియలో ఒక రూపాయి పనిచేయగల్గటం, అవి పుస్తకంలో ప్రింట్ చేసి నెహ్రూగారికి చూపించి పవంబర్ ఒకటవ తేదీన మన ప్రజానీకం 50 కోట్ల రూపాయల కార్యక్రమం సాగిస్తామని చెబితే ఆయన నమ్ముతున్నాడంటే మనం ఎవరిని మోసం చేస్తున్నామని అడుగుతున్నాను. పుస్తకం పబ్లిష్‌చేసిన వారిపై ఏమి చర్యతీసుకొంటారని అడుగుతున్నాను. మనం ఎంత ఖర్చు చేస్తున్నాము, ఏ ఏ కార్యక్రమాలు చేస్తున్నాము, మనం ఖర్చుపెట్టే ప్రతి నయాపైసా

సామాన్య ప్రజానీకానికి అందుతున్నాడా అనేది మనం జాగ్రత్తగా పరిశీలించవలసివుంది. ఏదో ఎక్స్‌పెరిమెంట్ కోసం మైనర్ ఇరిగేషన్ పనులు సమితులకు ఇచ్చాము. కాని ఎన్ని చెరువులను సమితులు బాగుచేశాయో తెలుసుకోవలసిందిగా డిపార్టుమెంటువారికి మనవిచేస్తున్నాను. అది ఫెయిల్ అయినదని తెలుసుకొన్నప్పుడు దానిలోని పెద్దలు రాజీనామా ఇవ్వాలని కోరుతున్నాము. అలాగే మెన్యూర్స్ ఇచ్చారు, విఫలమయింది. రైతులపై జీవన్మరణ సమస్యలుగా వున్నవాటిపై ఎందుకు ఎక్స్‌పెరిమెంట్ చేస్తారని అడుగుతున్నాను. ఎక్స్‌పెరిమెంట్ చేయాలనుకొన్నప్పుడు ఒక బ్లాకులో చేయండి. అది సక్రమంగా నడుస్తున్నదో లేదో చూడండి. అది సక్రమంగా నడుస్తున్నప్పుడు రాష్ట్రం అంతటకు వ్యాపింపచేయండి. మొన్న ఈ విషయాలన్నీ సామర్లకోటలో ఇచ్చిన ఉపన్యాసంలో మంత్రిగారు చాల స్పష్టంగా చెప్పారు. వారు డాంబికంగా సమితులలో పరిషత్తులలో రామరాజ్యం స్థాపించానని చెప్పలేదు. 50 వేల రూపాయలు ఒక సమితి ప్రెసిడెంట్ ఖర్చు పెడుతున్నాడంటే ఆయన ఏ కార్యక్రమాలు సాధించగలడు అని ఆయన ఏనాడో బహిరంగంగా చెప్పగలిగారో ఆనాడే ఆయన తప్పకుండా ఈ కార్యక్రమాన్ని సక్రమంగా ముందుకు తీసుకుపోతాడనే పంపూర్ణమైన నమ్మకం నాకు కల్గింది. ఆయన ఎటువంటి మొగమాటలకు, లొంగుబాట్లకు తల్లొగ్గకుండా సక్రమమైన మార్గంలో పని చేయించటానికి ప్లానింగ్ డిపార్టుమెంటును రీషపుల్‌చేసి, దానిలో నూతన రక్తాన్ని పోయటానికి వారు అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ నర్సిరెడ్డి (పెనుకొండ) : అధ్యక్షా, మూడు సంవత్సరాలుగా మనదేశంలో అమలు జరుగుతున్న పంచాయితి సమితి, జిల్లా పరిషత్తుల యాక్టులో కొన్నిలోపాలు, ఇబ్బందులు వుండటంవల్ల వాటిని తొలగించటానికి ఎమెండ్‌మెంట్ బిల్లును ప్రవేశపెట్టారు. దీని ద్వారా వాటిని తీర్చినందుకు నేను మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యమైన మార్పు మూడుసంత్సరాల నుండి 5 సంవర్సరాలకు టరమ్‌ను పెంచటం. ఎవరికో లాభం చేకూర్చటానికి కాకుండా, సదుద్దేశంతో ఆ మార్పు చేయబడింది. పల్లెలలో ప్రతిసారి తక్కువ సమయంలో ఎన్నికల గొడవలు రాకుండా వుండానికి కొంత సౌమ్యంచే మంచిదనే ఉద్దేశంతో అలా చేసినందుకు నేను అభినందిస్తున్నాను. అన్నిబ్లాకులలో ఒకేసారి ఎన్నికలు జరపటం మంచిది. దానివల్ల ఎన్నికల ఖర్చులు తగ్గుతాయి.

ఈ disqualifications లో, మూడు successive meetings కు గమక ఏ మెంబరైనా రాకపోయినట్లయితే అతడు disqualify అయ్యేదానికి అవకాశం ఉన్నది. కాని ఇదివరకు ఆ clause చాలా vague గా వుండినది. అది vague గా ఉండుట చేత, చాలా సందర్భాలలో మూడు మీటింగులు ఒక్కొక్కసారి 1 నెలలోనే, 2 నెల్లలోనే

జరిపించి, ఒక మెంబరును disqualify చేయడంకోసం, అతడు ఆ మూడు meetings కు రాకుంటే పోతే, అతనిని disqualify చేయడంహూడ జరిగింది. తరువాత కొంతమంది మూడు మీటింగులకు రాకపోయినప్పటికిని కూడా, వారు ప్రసిడెంటు పార్టీ అయిన కారణంచేతనో, లేక వారికి కావలసినవారు అయితేనో, వారిని ఆక్టే మెంబరుగా continue చేయడం జరిగింది. అంతేకాకుండ, ఆవిధంగా జరగడంలో చాలా అన్యాయాలకు గురికావలసివచ్చింది. దానిని తొలిగించటానికి ఈ act లో సవరణపెట్టారు. దానిలో ఆరు నెలలలోనే మూడు మీటింగులు జరిగి, ఆ ఆరు నెలలకాలము గడిచి, మూడు మీటింగులకుహూడా ఒక మెంబరు హాజరుకాకపోయినట్లయితే అతడు disqualify అవుతాడని అప్పుడు B. D O. ఆమెంబరుకు వెంటనే నీకు disqualification వచ్చిందని నోటీసు service చేస్తే మరల ఆమెంబరు restoration కు apply చేసినట్లయితే వెంటనే అతనిని restore చేయడానికి B D. O. కు అధికారము ఇచ్చామని ఉన్నది. ఇది చాలా సంతోషకరమైన విషయం, ఇంతకుముందు ఆ restoration ఇచ్చేదానికికూడా సమితి ఒప్పుకొంటేగాని ఇవ్వడానికి వీలులేకుండ ఉండినది. ఇప్పుడు అట్లాకాకుంటే, దానికి apply చేస్తూనే, restoration అదంతట అదేరావడానికి అవకాశం ఇవ్వడం చాలా ముఖ్యమైనవిషయము.

తరువాత ప్రసిడెంటుగాని, chairman గాని తన బాధ్యతలను మరచిపోయి, meetings ను call for చేయకుండా ఉండడం జరిగినట్లయితే చాలా ఇబ్బందులకు గురిఅవుతారు. administration చాలా దెబ్బతింటుంది. ఆవిధంగా జరగకుంటే ఉండడంకోసం ఈ act లో ఒక సవరణచేశారు, ప్రతిమూడు నెలలకు, మూడునెలలలోపలే ఒక meeting జరగాలని ఒక సవరణ ఉన్నది. ఆవిధంగా మూడు నెలలలోపల meeting call for చేయకుండ ఉంటే, దానికి ఒక నెల time ఇచ్చారు. ఆ నెలలోపల ప్రసిడెంటుగాని, chairman గాని meeting call for చేయకపోతే అతని membership పోతుంది. presidentship కూడా పోతుంది. ఆవిధంగా ఆ position పోవడమేకాకుండా మళ్ళీ ఒక సంవత్సరం వరకు అతడు re-election కు నిలవకుండా debar చేశారు. అది చాలా సంతోషకరమైన విషయము. ఏదో అదొ ప్రసిడెంట్లుగా ఉన్నామంటె ఉన్నాము అనేవిధంగా, బాధ్యతలు వహించకుండా ఉండేదానికి వీలులేకుండా వారు తమ బాధ్యతలను గుర్తెరిగి వారిని వ్యక్తమంగా చేయడానికిగాను ఈ విధంగా ప్రవేశపెట్టినారు. అదేవిధంగా M. L. As., M. L. Cs. full-fledged members గా చేరి సమితి కార్యకలాపాలలో పాల్గొనడానికి అవకాశము కలుగజేసినారు. అదికూడా చాలా మెచ్చుకోతగినది. ఈ సందర్భంలో నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. ఇంకా కొన్ని practical ఇబ్బందులు

ఈ సమితులలో జరిగినాయి, వాటిని కూడా తీర్చేదానికి ప్రభుత్వము ఆలోచించవలసిందని తమద్వారా కోరుతున్నాను. B. D. O. powers లో Extension Officers కు censure ఇచ్చేదానికి వాళ్ళ increments stop చేయటానికి కూడా provision ఉన్నది. Censure ఇచ్చే దానికైతే తనంతకు తానే చేయవచ్చు, కాని increment stop చేసే దానికైతే అతడి District Head తో consult చేయాలి. కాని అది consultation చేసేటప్పుడు ఏమవుతుందంటే, ఆ Department వాళ్ళు తమక్రింద ఉన్నవాళ్లను support చేస్తూ, Department వాళ్ళకు B. D. O. కు Co-ordination లేకుండా పోతుంది. B. D. O. ఏమైనా right గానే చేసి ఉండినా, వాళ్ల తప్పు ఉండినా, ఆ Department Head వారు ఆ తప్పును కప్పిపుచ్చి, దానిని వెనుక వేసుకొని ఆ విధంగా administration లోపము వచ్చేటట్లు చేస్తున్నారు Increment stop చేసేది ఒక చిన్నవని. అంతమాత్రమైన B. D. O. కు అధికారం లేకపోతే, వారిమీద control లేకుండా పోతుంది. సరిగా work చేయించడానికి కూడ అవకాశం ఉండదు. కాబట్టి in consultation with the District Head అనేది తీసివేసినట్లయితే, B. D. O. కు ఎక్కువ control ఉంటుంది, work తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దీనిని గుర్తించాలని కోరుతున్నాను. తరువాత president కు B.D O. మీద administrative control ఉన్నదని చెప్పారు. కాని ఈ control అనేది resolutions ను implement చేసేవరకే ఉన్నదని అన్నారు. కాని దానివల్ల వచ్చే ఇబ్బంది ఒకటి ఉన్నది. ఇంతకు ముందు గౌరవనీయ మంత్రిగారు ఒక విషయం చెప్పారు ప్రసిడెంటు ఆఫీసు అనేది రోజు రోజుకు పెరిగిపోతున్నది. వాళ్లు full fledged workers గా తయారవుతున్నారు. కాబట్టి వాళ్లు M. L A. గా ఉండకపోతే బాగుంటుందని చెప్పారు. అంతపెద్ద ఆఫీసు అయినప్పుడు, అంత పెద్ద responsibility తో కూడుకొన్నప్పటికి కూడా, resolutions implement చేయడంలోనే వాళ్ళకు administrative control ఇచ్చినట్లయితే, వారిద్దరి మధ్య పని ఎట్లా జరుగుతుందనేది ఆలోచించినట్లయితే, అది ఇద్దరు కొట్లాడడానికి దారి తీస్తుంది. Effective గా control ఉండకపోతే అక్కడ పనులు జరగడానికి అవకాశం లేకుండా ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. ఈ విషయం కూడా ప్రభుత్వం అంగీకరించవలెనని కోరుతున్నాను.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు) : అధ్యక్ష, మన planning మంత్రిగారు పంచాయితీ సమితి, జిల్లా పరిషత్ అమెండుమెంటు బిల్లును ప్రవేశపెట్టారు. దానిని ప్రవేశపెడుతూ, మంచి వాదనలతో ఉత్సాహపూరితమైన ఉపన్యాసం కూడా చేశారు. అధ్

విధంగానె, ఈ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు ఒక మంచి ఉద్దేశ్యంతోనే మన రాష్ట్రములో స్థాపింపబడినాయి. రాష్ట్రంలో ఆర్థికంగా, సాంఘికంగా పరిస్థితుల అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులుకూడా ఏర్పడినమువంటి విషయం అందరికి తెలిసినదే. పెద్దలు, ఆర్థిక శాస్త్రజ్ఞులు, సాంఘిక పండితులు అందరుకూడా ఆలోచించి, సామాన్య ప్రజానీకం పల్లెలలో వుండేవారు తమ వ్యవహారాలను తాము అర్థం చేసుకొని తమనుతామే పరిపాలించుకొనే పరిస్థితి ఏర్పడిననాడు, దేశములో పంచాయితీరాజ్ ఏర్పడిననాడు, దేశము క్షేమంగా, సుఖంగా సంతోషంగాఉంటుందనే ఉద్దేశం కలిగినందువల్లనే ఈ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పడినాయి. ఆ ఉద్దేశాన్ని అనుసరించే ప్రభుత్వము వారు, అధికార వికేంద్రీకరణ అనే సూత్రం మూలాన, అధికారాన్ని కొద్దో గొప్పో సమితులకు. పరిషత్తులకు అందచేయడం జరిగింది. ఆ అధికారంతోపాటు అనేక లక్షల డబ్బుకూడా పంచాయితీ సమితులకు, వాటి అభివృద్ధి కార్యక్రమాలకొరకు అందజేస్తూ ఉండడం అందరికి తెలిసిందే. అంతవంటి మంచి ఉద్దేశాలతో నిజంగా అభివృద్ధి చేయాలనుకొన్నప్పుడు, ఈ సూత్రాలు జయప్రదంగా సాగడం లేదంటే, దానికి 1, 2 కారణాలు ఉన్నాయి. ఈ జిల్లా పరిషత్తులుగాని, సమితులుగాని, సమితి ప్రెసిడెంటుగాని, పరిషత్తు chairman గాని, వాటి సభ్యులు గాని రాజకీయాలకు తావు ఇవ్వకుండా, ప్రజల క్షేమాన్నే ప్రధానంగా ఉంచుకొని పదవీ వ్యామోహంతో కాలము గడపక నిష్కల్మషంతో ప్రవర్తించి నట్లయితే, నిజంగా ఈ సూత్రాలయొక్క ఫలితం ఏర్పడుతుందని నాకు నమ్మకం ఉన్నది. కనుక ఈ లోపాన్ని తీసివేసేదానికి ప్రభుత్వము experts తో ఆలోచించి, ఈ విధానం educative గా చేయాలని నేను అనుకొంటున్నాను. కనీసం ఒక సమితికి 12 లక్షల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకై ఖర్చుపెట్టటం అందరికీ తెలుసు. కాని దానికి తగినఫలితం ప్రజలకు చేకూరుతోందో లేదో అనే ప్రశ్న మనమందరం పరిశీలించవలసిన సమయంవచ్చింది. ఖర్చుపెట్టే డబ్బుకు తగిన proportional return, economic return రావటంలేదని, ఎక్కువగా వృధాఖర్చు అవుతోందని విమర్శఉన్నది. ఈ 12 లక్షలకు తోడు అనేకమంది ప్రజలు తమశ్రమను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించటంవల్ల మొత్తం సుమారు 15 లక్షలు, 20 లక్షలు ఖర్చుపెట్టుతున్నారు. కాబట్టి దానికి తగినట్లు ఈ మూడేళ్లకాలములో ఎన్ని గ్రామాలకు ప్రత్యక్షమైన, నిజమైన ఫలితం ఏర్పడిందనేది ఆలోచించాలి. ఈ పంచాయితీ రాజ్యములో ప్రజలను ప్రజలు పరిపాలించుకునే సమయం ఏర్పడింది. ఒక్కొక్క సమితికి 60 గ్రామాలవరకు ఉంటాయి. ప్రతి సమితికి ఒక జీవ్ కొనాలంటే, తరువాత దానిని

maintain చేయాలంటే, దానికి అనేక వేలరూపాయలు ఖర్చుఅవుతోంది. దానికయ్యే పెట్రోలు ఖర్చు, పతినెలా రిపేర్సు ఖర్చు ఎంతవుతోందో ఫైనాన్సు కమిటీలో ఉండే ప్రతి సభ్యునికి తెలుసు. ఇటువంటి ఖర్చు ఈ ఎమర్జెన్సీ టైములోనైనా తగ్గించి, నాలుగయిదు సమితులకు ఒక జీపుయిస్తే, పెట్రోలు maximum ఇంతకంటె ఎక్కువ ఖర్చుపెట్ట కూడదనే నియమంలో ఆ ప్రెసిడెంట్సు వ్యవహరిస్తే ఈ ఎమర్జెన్సీ సమయంలో దేశరక్షణకు ఎంతో తోడ్పడిన వారపుతారని అనుకొంటున్నాను.

సమితులలో, పరిషత్తులలో అనవసరంగా సిబ్బందికి, Village Level Workers అని ఇంకా ఎంతో సిబ్బందిపైన ఖర్చు అవుతోంది. Village Level Workers అక్కడ గ్రామములో పరిస్థితులను అర్థము చేసుకొని ప్రజలకు తగిన సహాయం చేయుటకు సంసిద్ధముగా లేని పరిస్థితులలో ఉన్నారు. V. L. W. అమెరికన్ బుష్ షర్ట్, పాంట్, హవాయీ శాండల్స్ వేసుకొని ట్రాన్సిస్టర్ రేడియో తీసుకు వెళ్తుంటే గ్రామాలలో ఉండే పరిస్థితులను అర్థముచేసుకొని ప్రజలకు సహాయం చేసేందుకు సంసిద్ధముగా ఉన్నాడా లేదా అనేది గమనించవలసిన విషయం. ఆ పదవిలో ఉన్నవారు ప్రజల కష్ట సుఖాలను అర్థము చేసుకోకలిగిన నాడే కొద్దో గొప్పో సహాయం చేయగలుగుతారు. ఇంకా గ్రామసేవక్ సహాయకులని అనేక రకాల ఉద్యోగాలున్నవి. అవన్నీ పరిశీలించి కొంత రిట్రెంచ్ చేస్తే ఖర్చు ఎంతో తగ్గుతుందని అనుకొంటున్నాను.

ప్రతి గ్రామానికి ముఖ్యంగా కావలసినవి—స్కూలు, రోడ్లు, మంచినీటి బావి, వ్యవసాయానికి తగిన సౌకర్యాలు. వీటికి సమితులు, జిల్లా పరిషత్తులు, ప్రయత్నిస్తున్నవి. అయితే ఈ అమెండింగ్ బిల్లు సందర్భములో ఒక విషయం చెప్పాలి. సమితి ప్రెసిడెంటుగాని, జిల్లాపరిషత్తు ప్రెసిడెంటుగాని డైరెక్టు ఎలెక్షన్సులో రావటం మంచిదని నా ఉద్దేశం. ఈ మూడేళ్ళ అనుభవంలో మనకు తెలుసు. పంచాయితీబోర్డు ప్రెసిడెంట్సు 30, 32, మంది ఉండి ఇద్దరు సమితి అధ్యక్షపదవికి పోటీ చేస్తున్నప్పుడు ఆ పంచాయితీబోర్డు ప్రెసిడెంట్సుకు స్వాతంత్ర్యం లేదు. ఎన్నో బాధలు, నిర్బంధాలకు లోబడి ప్రయత్నం చేస్తూండటం చూస్తే దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం పోగొట్టుకొనేకాలం వచ్చిందా అనే అనుమానం ఏర్పడుతోంది. ముఖ్యంగా పంచాయితీ సమితులలో "No confidence motion" తీసుకురావటం పోగొట్టాలంటే direct elections తోడ్పడుతాయని ఉద్దేశపడుతున్నాను. Direct elections ఉంటే ఇటువంటి అన్యాయాలకు తావు వుండదని భావిస్తున్నాను.

ఈ రాజకీయాలు ఉన్నంతకాలం విద్యాశాఖలో టీచర్సును ట్రాన్స్ఫర్ చేయటంగానీ, ప్రమోషన్సు యివ్వటంగాని విద్యాశాఖాధికారులకు అధికారం యిస్తే ఎటువంటి రాజకీయా

లకు, ఉద్రేకాలకు తావు వుండదు. వారికి రక్షణ, భద్రత ఏర్పడుతుందని అనుకొంటున్నాను.

మైనర్ ఇరిగేషన్ వర్క్స్‌కు సంబంధించి ఈ మూడేళ్ళ కాలంలో చూస్తే చిత్తూరు జిల్లాలో ఏ సమితిలో కూడ ప్రమానెంటు కాల్వగాని, చెరువు త్రవ్వడం గాని, రిపేర్లు చేయటంగాని జరుగలేదు. అంటే డబ్బు ఏవిధంగా, అన్యాయంగా, అక్రమంగా పోతోందో ఆలోచించి ఇరిగేషన్ డిపార్టుమెంటువారు పరిస్థితులను అదుపులో పెట్టి పటుత్వంతో పని చేయాలని భావిస్తున్నాను.

కరువు కాలములో వేసిన రోడ్లు సమితులు మరమ్మతు చేయటానికి maintain చేయటానికి, తీసుకోవాలి. అంతోని రెడ్డిగారు చెప్పినట్లు లోన్లు వసూలు చేయిటానికి B. D. O. కు అధికారం యివ్వాలి. Land Revenue Recovery Act provison క్రింద అధికారం యిస్తే లోన్లు యిప్పటానికి, వారిదగ్గర డబ్బు ఉన్నప్పుడు తీసుకొనటానికి అవకాశం ఏర్పడుతుంది.

B. D. O. పైన Confidential Reports వ్రాయటానికి సమితి ప్రెసిడెంట్లకు అధికారం యివ్వటం సమంజసంగా లేదు. Non-officials కు ఈ అధికారం యివ్వటం లోటుగా ఉన్నది. దీనిని ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి (కనిగిరి) : అధ్యక్ష, ఈ నాడు ప్లానింగ్ మంత్రిగారు తెచ్చిన పంచాయితీసమితులు, జిల్లాపరిషత్తు సదరు బిల్లులో గుణాత్మకమైన మార్పుఉన్నదని నేను అనుకొనుటలేదు. ఈ నాడు సమితులకు, జిల్లాపరిషత్తులకు ప్రెసిడెంట్స్ అవటం అనేది, ఆ పరిస్థితులు గ్రామాలలో అనేక అనర్థాలకు దారి తీస్తున్నది అనేది అనుభవంలో చూస్తున్నాము. పంచాయితీబోర్డు ప్రెసిడెంటు అయితే పంచాయితీ సమితి ఎన్నికలలో ఏదో లాట్‌వస్తుందనే పద్ధతిలో తయారై పంచాయితీ ఎన్నికలు అనేకకాల అనర్థకాలకు దారి తీస్తున్నాము; కొట్లాటలకు దారితీస్తున్నాయి. ప్రజలను ఒక త్రాటిమీద, ఒక పద్ధతిలో పోవటానికి అవకాశం ఇవ్వటంలేదు. సమితి ఎన్నికలు వచ్చినప్పుడు ప్రెసిడెంటుగా నిలబడవలసిన వ్యక్తి, అతను ప్రజలకు సేవజేస్తున్నాడా, నిజాయితీపరుడా, అనేది చూడకుండా ఎవరుడబ్బు పెట్టుకోగలుగుతారో, 20 వేలో, 1 లక్షో ఎవరు ఖర్చుపెట్టగలుగుతారు అనేది రాజకీయ పార్టీలు ఆలోచించి అటువంటి వారిని వెతికితెచ్చి సమితి ఎన్నికలలో నిలబెట్టే దుర్గతి ఈ నాడు ఉన్నది ప్రజలకోసం అనేక సంవత్సరాల తరబడి ప్రజాసేవ చేసిన వారికి అవకాశం లేకుండ పోతోంది. ఈ నాడు నిజాయితీపరులు, నిష్ణాతులు అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవచేస్తున్నవారు, ఎన్నికలలో నిలబడటానికి అవకాశం

లేదు. చల్లపల్లి రాజాగారిలాంటి డబ్బు గలవారికే, బాగా డబ్బు ఖర్చుపెట్టగలిగిన వారికే ఎన్నికలలో నిలబడటానికి అవకాశం ఉన్నది. సామాన్య వ్యక్తులకు ఆ అవకాశంలేదని మనవి చేస్తున్నాను. జిల్లాపరిషత్ అధ్యక్షునకు డైరెక్ట్ ఎన్నికల పద్ధతి పెడితే, అ విధంగా ఎన్నుకోబడి వచ్చిన అధ్యక్షుడు సక్రమంగా పరిపాలన సాగించటానికి అవకాశం ఉంటుంది. వారు డైరెక్ట్‌గా ప్రజలచే ఎన్నుకోబడతారు కాబట్టి, ఇతర సభ్యులకు తల వొగ్గవలసిన అవసరం ఉండదు. "ఏది న్యాయము? ఏది చేయవచ్చును; ఏది చేయ కూడదు?" అన్నది ఆలోచించి నిజాయితీగా న్యాయంగా ఆ అధ్యక్షుడు పనిచేయటానికి అవకాశం ఉంటుంది. ఈ బిల్లులో నోకాన్‌ఫిడెన్స్ మోషన్‌కు అధికారం ఇచ్చారు కనుక, ఇతర సభ్యులకు అనుకూలంగా పనులు చేయకపోతే తనకు అధ్యక్షపదవి తీసేస్తారేమోననే భయంతో అధ్యక్షుడు ఇతర సభ్యులకు తలయొగ్గి పనిచేయవలసి ఉంటుంది. అది ప్రజా స్వామిక విధానంకాదు. అది ప్రజలకొరకు నిజాయితీగా, నిష్పక్షపాతంగా ప్రెసిడెంట్ పనిచేయటానికి అవకాశం ఉండేటటువంటి పద్ధతికాదు. ఒక సమితిలో 40 మంది పంచాయితీ ప్రెసిడెంట్స్ ఉంటే, అందులో మెజారిటీగల పక్షంవారే అన్ని స్టాండింగ్‌కమిటీలలో మెంబర్స్‌గా ఉండటం జరుగుతున్నది. ప్రతిపక్షాలకు స్టాండింగ్‌కమిటీలలో సభ్యులుగా ఉండటానికి ఆస్కారం లేకుండాఉంది. జరుగుతున్న లోపాలుచెప్పి, న్యాయంగా చేయవలసిన పనులు ఏమిటో సలహాలివ్వటానికి కూడ ప్రతిపక్షంలోఉన్న సభ్యులకు అవకాశం ఇవ్వటంలేదు. అందువల్ల స్టాండింగ్ కమిటీలకు ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిన ఎన్నికలు జరపాలని కోరుతున్నాను. అప్పుడు కొంతమంది అయినా ప్రతిపక్ష సభ్యులు స్టాండింగుకమిటీలలో ఉండి విలువైన సూచనలు చేయటానికి ఆస్కారము ఉంటుంది. అట్లాంటి పద్ధతి దీంట్లో ప్రవేశపెట్టాలి. 64 వరకు ఇప్పుడు సమితి, పరిషత్ ప్రెసిడెంట్స్‌గాఉన్న ఎం. ఎల్.ఏలు, ఎం. ఎల్. సి లు తమ పదవులలో ఉండవచ్చునని యీ బిల్లులో పేర్కొన్నారు. అది ఎంతమాత్రం సరైనదికాదు. లెజిస్లేటర్స్ జిల్లాపరిషత్‌లలో, పంచాయితీ సమితులలో పదవులు నిర్వహించకూడదని, వారు అధ్యక్షులుగాఉండటం తప్పులని ఒప్పుకొని, ఆ విధంగా సవరించిన తర్వాత కూడ - ఇప్పటి అధ్యక్షులే 64 వరకు కూడ కంటిన్యూ చేయాలని చెప్పటం సరిఅయిన విషయంకాదు. మన లెజిస్లేటర్స్‌లో 35 మంది సమితి ప్రెసిడెంట్స్‌గా ఉన్నారని మంత్రిగారు చెప్పారు. వారు ఆ పదవులు నిర్వహించకూడదనేది ఇప్పటినుండే అమలు జరపవలసిఉన్నది. అ 35 సమితులకు తిరిగి ఎన్నికలు జరపటానికి ఎంతో కాలంపట్టదు. కాబట్టి యీ క్లాజును తక్షణమే అమలు జరిపి లెజిస్లేటర్స్ ఎవరూ సమితి ప్రెసిడెంట్స్‌గా, పరిషత్ ప్రెసిడెంట్స్‌గా ఉండకూడదు చేయాలని కోరుతున్నాను. పరిషత్, సమితిప్రెసిడెంట్స్‌కు డైరెక్టుఎన్నికలుపెడితే చాలాశ్రమతో కూడిన పని అనీ, చాలాడబ్బు ఖర్చు అవుతుందనీ, సాధ్యంకాదనీ మంత్రిగారన్నారు.

మనం పంచాయితీ సమితుల జిల్లాపరిషత్‌ల కాలపరిమితి 4 సంవత్సరాలు తీసివేసి 5 సంవత్సరాలుపెట్టాము. ప్రస్తుతం ఎట్లాగూ ఐదు సంవత్సరాల కొకసారి జనరల్ ఎన్నికలు జరుపుకొంటాము. వాటితోపాటే యీసమితి అధ్యక్షులకు, పరిషత్ అధ్యక్షులకు డైరక్ట్ ఎలక్షన్స్ జరిపితే వేరే గవర్నమెంటుకు అయ్యే ఖర్చు ఉండదని మనవి చేస్తున్నాను. మనం ప్రస్తుత జనతా ఓటింగ్ పద్ధతి అమలు జరిపి, శాసనసభ్యులు ప్రజలచేత ఎన్నుకోబడే ప్రజాస్వామిక సిద్ధాంతాన్ని అమలు జరుపుతున్నాము. శాసనసభ్యులు తమ నియోజక వర్గంలోని ప్రస్తుత జనతా లందరిచేత ఎన్నుకోబడడం ప్రజాస్వామ్యం అనిపించుకో బడుతుందనే ఉద్దేశ్యంతో ఆ పద్ధతి అనుసరిస్తున్నాము. ఆవిధంగానే సమితి అధ్యక్షులు, పరిషత్ అధ్యక్షులు కూడ ఎన్నుకోబడాలనేది నా అభిప్రాయము. ఇండైరెక్ట్ ఎలక్షన్స్ జరపటమే పరైన విధానమని ప్రభుత్వం అనుకొంటే శాసనసభ్యులకు కూడ అదేపద్ధతి ఎందుకు పెట్టలేదు? పంచాయితీ సమితి ప్రెసిడెంట్స్, జిల్లా పరిషత్ ప్రెసిడెంట్స్‌యే శాసన సభ్యులను వుంత్రులను ఎన్నుకొనేటట్లు చేస్తే ప్రభుత్వం జనరల్ ఎన్నికల నిమిత్తం కోట్లరూపాయల ఖర్చు పెట్టవలసిన పనిలేదు. అది సరైన విధానం, ప్రజాస్వామిక పద్ధతి కాదనే ఉద్దేశ్యంతోనే శాసనసభ్యులు ప్రజలచేత డైరెక్ట్‌గా ఎన్నుకోబడే విధానం అనుసరించటం జరిగింది. అదేవిధంగా పంచాయితీ సమితి అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్‌లకు డైరక్ట్ ఎలక్షన్సు పెట్టాలని కోరుతున్నాను బి. డి. ఓ. మీద కాన్‌ఫిడెన్షియల్ రిపోర్టు వ్రాయటానికి ప్రెసిడెంట్‌కు అధికారం ఇచ్చారు. అందుచేత టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం బి. డి. ఓ. చేతిలో ఉన్నప్పటికీ, బి. డి. ఓ. ప్రెసిడెంట్‌కు తెలియకుండా, ప్రెసిడెంట్ సంబంధం లేకుండా టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయటం లేదు. అందువల్ల టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో ప్రెసిడెంట్స్‌కు ఏమీ సంబంధం లేదని అనుకోటానికి అవకాశం లేదు. అమ్మవంటప్పుడు టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం కూడ ప్రెసిడెంట్స్‌కే ఇస్తే బి. డి. ఓ. లకు ప్రెసిడెంట్స్‌కు మధ్య ఏ గొడవలు లేకుండా పోతాయి కాని అది సరైంది కాదు. ఈనాడు విద్యావిధానం బాగా అమలు జరగాలంటే, నిరక్షరాస్యత పోవాలంటే యీ స్కూల్స్ సమితులమండి తీసివేసి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు క్రిందనే ఉంచాలని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషన్ వర్క్స్ సమితులకు అప్పగించిన తర్వాత అవి మరీ అధ్వాన్న పరిస్థితిలో వున్నవి. ఇరిగేషన్ వర్క్స్ రైతాంగానికి చాలా ప్రాణప్రదమైన వంటివి. ఆ మైనర్ ఇరిగేషన్‌వర్క్స్ చేయటంతో రాజకీయాలు ప్రవేశపెట్టి ప్రెసిడెంటుకు ఇష్టం వున్న ప్రాంతాలలోనే మైనర్ ఇరిగేషన్ వర్క్స్ చేసే పరిస్థితి వస్తే దేశం ఎట్లా ముయుకు వస్తుందో, ప్రజానీకం ఎట్లా బాగు పడుతుందో అర్థం కావటంలేదు. ఈ వర్క్స్ సమితులకు ఇవ్వటం సరైందికాదని అభిప్రాయ పడుతున్నాము. కరువు రోడ్స్ అని_వందంతైళ్ల రోడ్స్ వేసినారు. ఒక్కొక్క రోడ్డు 15 మైళ్ళు, 20 మైళ్ళు ఉన్నది.

ఆ రోడ్స్ సమితులకు వదలిపెట్టారు. సమితులకు వస్తున్న డబ్బు ఎంత? ఆ రోడ్స్‌ను సమితులు మెయిన్‌టెయిన్ చేయగలవా? ఆ రోడ్స్‌ను కంకర రోడ్స్‌గా చేయగలిగిన స్థోమత సమితులకు లేదు. కాబట్టి ఈ కరువు రోడ్స్ అన్నీ పరిషత్ రోడ్స్‌గా ప్రకటించమని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్): అధ్యక్ష, ప్లానింగు మినిస్టరుగారు ప్రవేశపెట్టిన యీ బిల్లును సమర్థిస్తున్నాను. మన రాష్ట్రంలో అధికారవికేంద్రీకరణ సూత్రం ఆధారంచేసుకొని పంచాయితీ రాజ్యం సాపించుకొన్నతర్వాత, మూడుసంవత్సరాల అనుభవం తర్వాత, ఇంకా కొన్నిమార్పులు తీసుకువచ్చి పంచాయితీ రాజ్యవ్యవహారాలు ఇంకా సాఫీగా నడుపుకోవాలనే తలంపుతో యీ సవరణలు తీసుకువచ్చారని నేను భావిస్తున్నాను. పంచాయితీసమితుల జిల్లాపరిషత్‌ల కాలపరిమితి ఐదు సంవత్సరాలకు పెంచాలనే నిర్ణయం సమంజసంగా ఉన్నది. పంచాయితీసమితుల, జిల్లాపరిషత్‌ల అధ్యక్షులుగా ఉన్నటువంటి లెజిస్లేటర్స్ ఏదో ఒక పదవిలోనే ఉండాలిగాని, రెండుపదవులు నిర్వహించకూడదని, సమితుల పరిషత్‌ల అధ్యక్షులుగా ఉన్నవారు లెజిస్లేటర్స్‌గా వ్యవహరించకూడదని నిర్ణయించటంకూడ చాలా సమంజసమైనది. పరిపాలనలోని లోపాలు సరిదిద్ది, శాసననిర్మాణము చేసే లెజిస్లేటర్స్‌కు ఇంతవరకు జిల్లాపరిషత్, పంచాయితీసమితి పరిపాలనలో ఉన్న లోపాలను క్షుణ్ణంగా నిర్మొహమాటంగా యీ శాసనసభావేదికముందుకు తీసుకువచ్చి సవరించటానికి అవకాశం లేకుండా ఇంతవరకూ ఉండినది. ఇప్పుడు యీ సవరణద్వారా లెజిస్లేటర్స్ చాలా స్వేచ్ఛగా, తమ అభిప్రాయాలు ప్రకటించి, సమగ్రమైన సూచనలు యీ శాసనసభలో ఇచ్చే అవకాశాలు కలుగుతున్నవి. కో-ఆప్టెడ్ సభ్యులసంఖ్య పెంచే విషయం సెలక్ట్‌కమిటీచర్చలలోకూడ సూచనలు చేయటం జరిగింది. కో-ఆప్టెడ్‌సభ్యుల సంఖ్య పెంచటానికీ మంత్రిగారు ఒప్పుకొన్నారు, ఎప్పుడైతే జిల్లాపరిషత్‌లలో లెజిస్లేటర్స్ అధ్యక్షులుగా లేకుండాపోతున్నారో, అప్పుడు జిల్లాస్థాయిలో సమర్థులైనవారిని యోగ్యులైనవారినెవరినైనా యీ స్థానానికి అర్హులుగా ఉన్నవారిని ఎన్నుకోవాలను కొన్నప్పుడు-అటువంటి అవకాశం లేకుండా పోతుందనే ఉద్దేశ్యంతో జిల్లాపరిషత్‌లలో ఇంకో ఇద్దరు కో-ఆప్టెడ్ సభ్యులను వేసుకొనే వీలుకలుగజేస్తూ, కో-ఆప్టెడ్‌సభ్యుల సంఖ్య పెంచాలని మెజారిటీ సభ్యులు సూచనచేయటం జరిగింది. మొత్తంమైన దానికి అందరూ అంగీకారం వెలిబుచ్చటంజరిగింది. అభివృద్ధికార్యక్రమాల నిర్వహణలో ప్రోత్సాహం, ఉత్సాహం ఉన్నవారిని ఇద్దరిని అదనంగా జిల్లాపరిషత్‌లలో కో-ఆప్టెడ్ సభ్యులుగా ఎన్నుకొనేటటువంటి అవకాశం కలిగించవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను.

ఇక ఎన్నికలసమస్య ఉన్నది. డైరక్ట్ ఎన్నికలా? ఇన్‌డైరక్ట్ ఎన్నికలా అన్నప్పుడు అసలు ఎన్నికలే వివాదగ్రస్తమైన సమస్యగా మనం చూస్తున్నాము. కాకపోతే

కొంత హెచ్చు కొంతతగ్గు స్థాయిలో హడావిడి జరుగుతున్న మాట వాస్తవం. సమితి ఎన్నికలలో వేలకొద్ది డబ్బు ఖర్చుపెడుతున్న మాట వాస్తవం. అట్లాగే direc elections అనుకొన్న వాటిలోకూడా, ఈ శాసనసభలోనే యిదివరకు మనం విన్నాము. లక్షలకొలది రూపాయలు జనరల్ ఎన్నికలలో ఖర్చు పెట్టారు. నానియోజకవర్గంలో ఇన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు అని, ఒక విశాలమైన ప్రాతిపదికపైన హెచ్చుసంఖ్యలో ఖర్చుపెట్టాలి అన్నప్పుడు కష్టం కావచ్చు. మొత్తంమీద యిప్పుడు ఉన్నటువంటి ఎన్నికల పద్ధతి మార్చకుండా ఉంచడం సహ్యంగానే ఉంటుందని నేను భావిస్తున్నాను.

పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్‌లు, ఈనాడు దేశంలో ఉన్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా సమర్థవంతంగా పనిచేయడానికి యిప్పుడు పద్ధతులలో పనిచేస్తున్నామో, ఏ speed తో పనిచేస్తున్నామో ఆ speed ను కొద్దిగా మార్చి హెచ్చించవలసిన అవసరం ఉన్నది. Standing Committee అధ్యక్షులుగా జిల్లాపరిషత్ చైర్మన్‌లు లేక అనధికార సభ్యులు ఎవరైన ఉండాలిఅనే సూచన కంటె కలెక్టర్లు ఉండటం చాలా అవసరం అని నేను అభిప్రాయ పడుతున్నాను. వాటి కార్యక్రమాలు బాగా జరగాలి అన్నప్పుడు, ఉద్యోగ బృందం అమలు చేయవలసి వచ్చినప్పుడు కలెక్టర్లు ఉంటేనే బాగుంటుంది. జిల్లా స్థాయిలో Assistant Commissioner, Planning Commissioner కూడా వ్యవహారం చేస్తున్నారు. కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు కూడా యిప్పుడు వుంటూవున్నారు. రెవెన్యూ, ఇతరపనులు కేవలం కలెక్టర్లు చేస్తున్నారు. ప్లానింగు వ్యవహారాలుకూడా వారికి అప్పగించి జిల్లా స్థాయిలో సమర్థవంతంగా పనిచేయడానికి వీలు కల్పిస్తే బాగా ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇక Standing Committee ఎన్నికలు ఉన్నాయి. ఈ ఎన్నికలు ఏ పద్ధతిమీద జరగాలి అనేది ఒక సమస్యగా ఉన్నది. ప్లానింగ్ మంత్రిగారుకూడ ఒప్పుకున్నారు. Proportional representation మీద జరిగితే బాగా ఉంటుందని ఈ విషయంలో ఎవరికి భేదాభిప్రాయం లేదు. Proportional representation ద్వారా Standing Committee లను ఎన్నిక చేసుకునే పద్ధతిని ప్రభుత్వ పరిశీలనకై పెట్టి ఆమోదింపచేస్తే బాగాఉంటుందని, యిది సక్రమమైన పద్ధతిఅని అభిప్రాయపడుతూ, మొత్తంపైన ఈ బిల్లును నేను సమర్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) . అధ్యక్షా, ఈ సవరణబిల్లు సందర్భంలో, ఒకటి రెండు సూచనలు చేయాలని నేను అభిప్రాయ పడుతున్నాను. Joint Select Committee stage లో యీ బిల్లుమీద గురించి సమగ్రమైన చర్చ జరిగింది. [illegible] మాట్లాడటం కూడ జరిగినాయి. [illegible] సవరణబిల్లు [illegible]

తీవ్రమైన వాదోపవాదాలు జరిగిన తరువాతనే యిక్కడకు వచ్చింది అనే సంగతి అందరికీ తెలుసు. విప్లవాత్మకమైన సంస్కరణగా ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సూత్రాన్ని అనుబంధంగా చేసుకొని మనం ప్రవేశపెట్టాము. గ్రామంలో వుండే ప్రజలందరు ప్రణాళిక పేరుతో జరిగేటటువంటి ప్రజాహిత కార్యకలాపాలలో పాల్గొనడానికి, వారు కూడ నాయకులుగా కావలసిన శిక్షణ నలవరచుకోడానికి, యిది నాదేశం ఈ దేశంలో జరిగే భాగ్యోదయంలో నేనుకూడ భాగస్వామిని అనే అభిమానం, ఆ రకమైన గౌరవం వారు పొందడానికి, ఆ అవకాశం వారికి యివ్వడానికి మొట్టమొదట ఈ సంస్కరణ ప్రవేశపెట్టాము. ఈ సంస్కరణ ప్రవేశపెట్టి 2, 3 సంవత్సరాలు అయిన తరువాత, కొద్ది కాలంలోనే యిటువంటి సవరణలు చేయాలి అనుకున్నప్పుడు చాల జాగ్రత్తగా ఒకుదుడుకులు లేకుండా నెమ్మదిగా ప్రయాణం చేయడం నేర్చుకోవాలేమో ననిపిస్తుంది. మన దేశంలో శాసన నిర్మాణంలో చాల తొందరపాటు జరుగుతోందని అనుకునేవాళ్ళల్లో నేను ఒకడిని. మనం ఒక సంస్కరణ ప్రారంభించాము. దానికి కావలసిన time కూడ యివ్వాలి. అది ప్రజలలో ఎంత చక్కగా, పని చేయగలిగింది. ప్రజలు దానిని అర్థం చేసుకొని, ఎంతవరకు సద్వినియోగం చేసుకోగలిగారు? ప్రజలకు కూడ కొంతకాలం వ్యవధి యివ్వడం చాల అవసరం. మూడునంవత్సరాలలోనే సవరణ చేశాము. మనం అనుకున్నటువంటి ఫలితాలు 100 కి 100 పాళ్లు రాలేదు అని దిగులు పడడంగాని, విమర్శచేయడంగాని న్యాయం కాదేమో ననుకుంటున్నాను. సవరణలు చేసేటప్పుడు ఆలోచించవలసినవి రెండు మూడు సంగతులు శాసనసభ్యులు, శాసనసభలో ఉంటూ సమితిలలోగాని, జిల్లాపరిషత్‌లలో గాని అధికార పదవులలో ఉండడం న్యాయమేనా? వికేంద్రీకరణ పేరులో కేంద్రీకరణ ఏమైన ఉన్నదా అని మనం ప్రశ్నించుకున్నాము. అంధుచేతనే శాసనసభ్యులైన వారు, పార్లమెంటులో ఉన్నవాళు వారే అధికార పదవులలోఉండి వారే అన్నీ గుత్తకొన్నట్లు ఉంటే గ్రామీణ ప్రాంతాలలో వారికి యువకతరానికి చెందిన వారిలో ఉత్సాహవంతులకు అవకాశం లేకపోతుందేమోననే భావంతో వికేంద్రీకరణ అభిప్రాయం మనం ఒప్పుకున్నాము. దానికి కట్టుబడి మనం సవరణబిల్లు తెస్తున్నాము. అయితే ప్రస్తుతం ఉన్నటువంటి శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు కొన్ని పదవులలో ఉండటం తటస్థించింది. అందుచేత 64 జులైవరకు వారు ఈ పదవులలో ఉంటారు అనేభావం వ్రాశారు తప్ప pattern గురించి ఏమి వివాదంలేదు. శాసనసభ్యులుగాని, పార్లమెంటు సభ్యులుగాని అధికార పదవులను అంటిపెట్టుకొని స్వార్థంకోసం పదవీ వ్యామోహంతో వారు ఉంటారు అనే భావం కాదు. వికేంద్రీకరణకు అది విరుద్ధం. దానిని గురించి కాంగ్రెసువారికి గాని, యితరపక్షీయులకుగాని ఎవరికి ఎటువంటిసందేహంలేదు అని మనవిచేస్తున్నాను. Block level లో ఒకటి, రెండు సంగతులు చెప్పవలసి ఉన్నది. అధ్యక్షునిచేతిలో confidentials

ఉండటం మంచిదికాదు అని కొంతమంది చెప్పారు. Block level లో Official Non-officials అనే భేదభావం తగ్గించడానికి ప్రయత్నించాలి. వారు ఒకదేశం నుంచి వీరు ఒకదేశంనుంచి వచ్చినవారుకారు. అందరు కూడ సేవాతత్వంతో పనిచేసే public servants. ఇందులో ఒకరికొకరికి విరుద్ధం ఉండనక్కరలేదు. అందరు కూడ సేవా తత్వంతో సహకార భావంతో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలి తప్ప ఒకరినొకరు అనుమానించుకో నక్కరలేదు. అధికారులు అనేభావం లేకుండా ఉండాలి. వాదానికి administrative control సమితులకు ఉన్నదా ? Disciplinary action ప్రెసిడెంటులకు యిచ్చారా ? మొదలైన ప్రశ్నలు వేయవచ్చు. కొంతకాలం పోయినతరువాత ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవాలి. ఇప్పుడప్పుడే మూలానికి సంబంధించిన సమస్యలను లేవదీసి గందరగోళంచేస్తే జరిగే వ్యవహారం కాదేమోనని అభిప్రాయపడుతున్నాను. Direct elections గురించి చెబుతున్నారు. Direct election అనేమాట గ్రుడ్డి వానిచేతిలో రాయివలె ఉన్నది. ఎవరు ఏ అర్థం ఎలాప్రయోగిస్తున్నారో నాకు తెలియడం లేదు. ప్రజాస్వామికం గ్రీస్ చిన్నదిగా ఉన్నప్పుడు మొలత్రాడు కట్టిన పుగవాడల్లా నేరుగా వెళ్ళి ప్రతి నిర్ణయంలో పాల్గొనాలి. అది direct election, direct democracy. కాని ఎప్పుడైతే Greek State పెద్దది అయిపోయిందో అప్పటినుంచి ప్రతినిధుల ద్వారా నిర్ణయాలు చేయడం అనేది వచ్చింది. మనం కూడ ప్రజాస్వామిక యుగంలో ఉన్నాము. ఇదే direct election, ఇదే indirect election అని చెప్పడం అంత న్యాయం కాదేమోనని నా అభిప్రాయం. ప్రస్తుతం పల్లెటూళ్ళలో పంచాయితీ level లో ఒక రకమైన election జరుగుతోంది. సమితిలో పంచాయితీ అధ్యక్షుల మధ్య మాత్రమే జరుగుతోంది. ఒక ప్రక్క విమర్శిస్తున్నారు. చాల డబ్బు వ్యయం అవుతోంది, ఖర్చుతో కూడినది. కక్షలు తెచ్చి పెడుతున్నాయి. ఇవన్నీ వివాదాలు ప్రోత్సహించినట్లు కాదా అని చెపుతున్నారు. అటువంటి సందర్భములో direct election అంటే ఇంకెంత కష్టంతో కూడుకున్న పని అవుతుందో గ్రహించాలి. Joint Select Committee లో సమగ్రంగా ఆలోచించి తెచ్చిన సవరణలు, చాల భాగం మనం అనుకునేటువంటి సంస్కరణకు ఉపయోగపడేవిగా ఉన్నాయి. మంత్రి గారు చాల విశాలమైన దృక్పథంతో, ఎదుటి పక్షంపారు చేప్పే మాటలలో ఉండే అంతరార్థాన్ని చక్కగా గ్రహించి వారికి కావలసినంత వరకు తోడ్పడుతుందనే ఈ సవరణలు చేయడం జరిగింది. చాల సంతోషం. ఇది ఈ రూపంలోనే అంగీకరించబడాలి అని మనవి చేస్తూ యింతటితో ఫరమిస్తున్నాను.

श्री रामचन्द्रराव देशपांडे (नारायणखेड) : अध्यक्ष महोदय। आज हमारे सामने पंचायत समितीज़ एंड जिल्ला परिषद्स अमेंडमेंट बिल १९६२ चर्चा के लिये है जिसके सबन्ध में समाननीय योजना मंत्रीजी ने कहा है कि यह इस उद्देश्य से लाया गया है कि ओरिजिनल एक्ट में जो त्रुटियां हैं उनको दूर किया जाये। इसके संबन्ध में मैं ज्यादा तफ़सील में जाना नहीं चाहता। मै केवल इस बिल में जो टिया हैं उन्हें समा की दृष्टि में लाने का प्रयत्न करूंगा।

क्लाज ३६ में ये लिखा गया है कि

"Insertion of a new section 68-A."

इसमें यह भी कहा गया है कि

"Injunction not to be granted in election proceedings"

बडे खेद की बात है कि जहां मूलभूत अधिकारों में यह बतलाया दिया है कि हर अधिकार के सरक्षण के लिये जुडीशरी और न्यायालयों की आवश्यकता है तो यहां जो कानून बनाया जारहा है उसके द्वारा त्रुटियों को दूर किया जारहा हैं या नअी त्रुटियों को पैदा किया जारहा है। न्यायालयों के अधिकार को दूर करके यह कहा जारहा है कि आने वाले तमाम दोषों को दूर किया जासकेगा। मैं इस संबन्ध में इस रिपोर्ट में आये हुअे कुछ मतों का उदाहरण देना जरूरी समझता हूं। पेज १४ पर यह बतलाया गया है और रीजनल कमेटी में भी इन कारणों को मान लिया गया है :

"..... Without going into details which are not wholesome or dignified, it is the unanimous opinion of all, that corruption, oppression, intimidation, and wrongful confinement have come to a horrible say on the election of the Panchayat Samithi President"

यह समझा जारहा है कि पंचायत समिति के अध्यक्ष के एलेकशन में यह तमाम चीज़ें काम करती हैं। वहां घूसखोरी होती है। पैसे खर्च किये जाते हैं। कही अैसा भी होता है कि किसी को तिरुपति भेज दिया जाता है। किसी को बन्द

भी कर दिया जाता है इन तमाम चीजों को मान लिया गया है और इनका अस्तित्व है। तो इन कारणों के तहत किसी पंचायत समिति के अध्यक्ष के चुनाव को अवैध ठहराने के लिये न्यायालयों में यह प्रश्न आता है तो इसके संबन्ध में यह कहना कि यह तमाम बातें होने के बाद भी न्यायालय अपनेअधिकारों का उपयोग न करें जिसकी ओर से कोअी इन्जेक्षन आर्डर दिया जाये या आइंदा होने वाले चुनाव को रोक दिया जाये तो मै कहूंगा कि यह घठना के अधीन जो मूलभूत अधिकार दिये गये हैं उनके लेहाज़ से अवैध होजाता है। इस लिये मेरी यह सूचना है कि ६९ ए. के प्राविज़न को सपूर्णतः निकाल दिया जाये ताकि जब अैसी कोअी त्रुटियां या दोष आते हैं तो उनके संबन्ध में कम से कम लोगों को न्यायालयों के द्वारा कोअी समाधान या रिलीफ (relief) मिल सके।

इसके बाद में दो एक और सूचनाअें करना आवश्यक समझता हूं जिनको इस विधयक के पास करते समय दृष्टि में रखना आवश्यक है। एक प्रश्न यह है कि एम. एल. एज़. एम. एल. सीज और एम. पीज़ को अधिकार हो या नहो। अब तक यह था कि वे एक्स-अफीशो मेम्बर थे लैकिन उनको व्होट देने का अधिकार नहीं था। उनके संबन्ध में यह सूचना रखी गई है कि यदि कोई एम. एल. ए. या एम. पी. दो ब्लाक्स से संबन्ध रखता हो तो उसको यह च्वाइस (Choice) दिया गया है कि वह किसी एक ब्लाक में व्होट देने के अधिकार को चुन ले। यह बतलाये कि वह दोनों में से कौनसे ब्लाक में रहेगा। यह बडी अच्छी बात है। लैकिन इसके साथ साथ मैं यह कहूंगा कि जो इस दृष्टि से यह अधिकार दिया गया है कि वह अपने नियोजिकवर्ग की समस्याओं को अच्छी तरह समझ सके और कुछ कार्य करसके तो इसके साथ साथ यह भी आवश्यक होजायेगा कि चूंकि वह एम. एल. ए. या एम. पी. है उनको किसी समिति का मेंम्बर बना दिया गया है तो साथ ही साथ कोई अैसा प्राविज़न भी रखा जाता कि वे आटोमेटिकली हर स्टेनडिंग कमेटी के मेम्बर हों जहाँ कि महत्वपूर्ण निर्णय लिये जाते हैं और जहाँ महत्वपूर्ण आवश्यकताओं पर विचार किया जाता है, वहाँ भी उनको कहने का अधिकार देने के लायक कोई योजना बनाई जाये ताकि हर स्टेनडिंग कमेटी में उनको मेम्बर बना दिया जाये जिस प्रकार उनको समिति का मेम्बर बना दिया जायेगा।

इसके साथ साथ मैं एक और चीज कहूँ तो मैं समझता हूँ कि [illegible]

[illegible]

चूंकि एम. एल. ए. हैं या एम. पी. हैं तो उनको विशेष अधिकार नहीं होना चाहिये तो मैं यह कहूंगा कि जब वे एम. एल. एज़. या एम. पी. चुनकर आते हैं तो उनको जिला परिषद या समिति का मेम्बर बनने का जो अधिकार है वह खुद एक विशेष अधिकार है। इस प्रकार हमने एक विशेष अधिकार देने के सिद्धान्त को मान लिया है तो इसके साथ ही साथ इसी विशेष अधिकार के तहत वह कम से कम आटोमेटिकली स्टेनडिं कमेटीज के मेमबर भी बनाये जाना मैं समझता हूं कि किसी सिद्धान्त के विरुद्ध नहीं होगा।

एक और चीज़ समझमें नहीं आने वाली है।

क्लाज़ ६ जो सेकशन ७ का अमेंडमेंट है उसमें यह शर्त लगाई गई है कि

"6. Amendment of section 7".....

Provided further that the member of either House of the State Legislature or of Parliament, who is a member of the Panchayat Samithi specified in any of the clauses, other than clauses (iii) to (iv) of sub-section (1) of section 4 shall be eligible to be elected as President or Vice-President, he shall however cease to hold such office unless, within fifteen days from the date of election to such office, he ceases to be a member of either House of the State Legislature or of Parliament by resignation or otherwise."

इस संबन्ध में मेरा आक्षेप आखरी शब्दों के बारे में है जिसमें कहा गया है कि

"He shall however cease to hold such office unless within fifteen days....."

मैं इसके संबन्ध में कुछ कहना आवश्यक समझता हूँ। इसमें सब-सेकशन ३ और ४ का हवाला दिया गया है जिसमें यह कहा गया है कि कोई व्यक्ति पंचायत का प्रेसीडेंट हो और टाउन कमेटी का चेरमन भी हो वह युगा-युग से किसी समिति का चेरमन भी बने और एम. एल. ए. भी रहे तो मैं समझता हूँ कि एम. एल. ए. या एम. पी. होने की वजह से समिति का आफिस बेरर बनता है तो उसको इसका अधिकार न दीजिये लेकिन पंचायत प्रेसीडेंट या टाउन कमेटी का मेम्बर बनने के बाद जिसको मेम्बर बनाया गया हैं वह अधिकार पद पर न आते हुए उसको एम. एल. ए. शिप या एम. पी शिप छोडदेने केलिये कहना मैं समझता हूँ कि यह मुनासिब न होगा। अच्छा होगा यदि इन शब्दों को निकाल दिया जाये।

इसके बाद में एक दो बातें ऐसी कहूंगा जो अधिकार कक्षा में आती हैं। और जो पंचायत समिति और जिला परिषद के अध्यक्ष के चुनाव के संबन्ध में

हैं। जैसा कि मैं ने अभी कहा है और जिसको मान भी लिया गया है कि हमारी पंचायत समितियों और जिला परिषदों के अध्यक्ष के चुनाव में बहुत सी ऐसी चीजें काम करती हैं जो अवैध हैं, घूसखोरी रिश्वतखोरी चलती है, जिसकी वजह से फेर एलेक्शन नहीं होता इसके बावजूद यह कहा जारहा है कि हम इनडाइरेक्ट एलेक्शन रखेंगे जबकि पंचायत के प्रेसीडेंट और समिति के चेरमन की हमेशा यह आशा और लालसा रहती है कि हमें कोअी गुत्ते मिलेंगे हमें वी. आर. बना दिया जायेगा या बावोलियों या स्कूल का गुत्ता मिल जायेगा। जब यह बातें हैं तो इनको रोकने के लिये कोअी जनरल कांस्टिटुवेनसी रखी जासकती है जैसी कि एसेम्बली की कांस्टिटुवेन्सी है। और उसी तरह डाइरेक्ट एलेक्शन रखा जाये तो ज्यादा अच्छा होगा। इसके लिये एक आक्षेप यह आसकता है कि पंचायत के भी चुनाव होते हैं और पंचायत के प्रेसीडेंट का भी उसी प्रकार एलेक्शन हो तो ज़ाहेर है कि इससे एक दूसरे में अच्छा संबन्ध नहीं होता. यह भी कहा गया है। लैकिन हमारे पास ऐसे उदाहरण भी हैं जहाँ कोआपटेड मेम्बर्स पंचायत के प्रेसीडेंट हैं, उनके संबन्ध में अब तक कोअी खराबी नहीं आअी है। ऐसी सूरत में पंचायत प्रेसीडेंट को डाइरेक्ट एलेक्ट करने से कोअी आक्षेप करना मैं समझता हूँ कि कोअी अर्थ नहीं रखता।

अंत में मैं एक और समस्या पर अपने विचार प्रकट करूंगा जिसके संबन्ध में और बहुत से मेम्बर्स ने भी कहा है। हमारे पास समितियों में बहुत से एक्सटेनशन आफीसर्स हैं और विशेषतः एजुकेशन एक्सटेनशन आफीसर्स हैं। लैकिन शिक्षकों में या ऐसे ही जो छोटे दरजे के लोग होते हैं उनके तबादले हमेशा राजकीय लेवल पर होते हैं। इनको रोकने के लिये एक ही चीज हो सकती है। वह यह कि इन शिक्षकों को एक्सटेनशन आफीसर्स की बजाये शिक्षण अधिकारियों यानी डी. ओ. के तहत रखा जाये तो अच्छा होगा। उनके तबादलों का अधिकार बी. डी. ओ या पंचायत प्रेसीडेंट को न दिया जाये तो अच्छा होगा और यह बातें राजकीय लेवल पर होना रुक जायेगा। क्योंकि अब जो अमल है उसके परिणामतः शिक्षण अधिकारियों के काम में गडबड होरही है और केवल तबादले ही तबादले होते रहते हैं। विद्यार्थियों की पढाअी की ओर उनका कोअी ध्यान आकर्षित नहीं होता।

मैं इतना कहते हुये आपसे इजाज़त लेता हूँ।

శ్రీ టి. చెంచయ్య (సంతనూతలపాడు) : అధ్యక్ష, మంత్రిగారు సవరణబిల్లును ప్రతిపాదించారు. దీనికి మేము సవరణలు సూచించడం జరిగింది. డైరెక్టు ఎన్నికలు సరైనవి కావని కొందరు గౌరవసభ్యులు అంటున్నారు. ఎన్నికలు ప్రజాస్వామికంగా జరుపుకోవాలనుకుంటున్నాము. ఒక్కొక్కరు పంచాయతీ ప్రశిడెంటు పొలముమీద పని చేసుకుంటుంటే మూడు నెలలు ముందుగానే జీపు మీద తీసుకుపోయి నేరుగా ఒక కాంపుదగ్గర పెట్టడం జరుగుతోంది. ఇటువంటి అన్యాయాలు చాలా జరుగుతున్నాయి. ఇ ఏవిధమైన ప్రజాస్వామ్యమో ఆలోచించడం మంచిది. పంచాయితి ప్రశిడెంట్లుగా ఎన్నిక కావడానికి చాల డబ్బు ఖర్చుచేస్తున్నారు. అనేకమంది అనేకవిధాలు ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. ప్రశిడెంటును ఒకచోట నుంచోనీయడంగాని, కూర్చోనీయడం గాని జరగడం లేదు. వారికి చాల యిబ్బందికరమైన పరిస్థితి వచ్చింది. అందువల్ల డైరెక్టు ఎన్నికలు జరపాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ నాడు పంచాయతీ రాజ్యం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను యిబ్బందుల పాలుచేయడానికే వచ్చిందా అని పిస్తోంది. పంచాయతీసమితి ప్రశిడెంట్లపని కొన్నికారణాలతో ఆ ఉపాధ్యాయులను మార్చడమే అవుతున్నది. ఇందులో ఏమీ అతిశయోక్తిలేదు. ఎడ్యుకేషను పంచాయతి సమితులకు, జిల్లాపరిషత్తులకు గాకుండా గతంలోవలె డిపార్టుమెంటుకే అప్పచెప్పడం మంచిదా అనిపిస్తోంది. ఉపాధ్యాయులలో భార్య ఒకచోట, భర్త ఒకచోట, పిల్లలు మరొకచోట వుండి యిబ్బందులు పడుతున్నారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

స్టాండింగు కమిటీలకు పవర్ యిచ్చారు. జిల్లా పరిషత్తు జనరల్ బాడీకి స్టాండింగు కమిటీచేసినది వినడం తప్ప అందులో లోపాలుంటే తిరగదోడడానికి అవకాశంలేదు. కాని అట్లా చేయవచ్చునని మంత్రిగారు చెబుతున్నారు. గుంటూరు జిల్లాపరిషత్తులలో యిటువంటి సమస్య ఒకటివస్తే స్టాండింగు కమిటీ చేసినదానిని తిరిగి ఆలోచించకపోవడమే జరిగింది. జిల్లాపరిషత్తు ఏమి చేయడానికీ వీలుకాలేదు. అట్టి అధికారం వుండను కుంటున్నాము. కాబట్టి తప్పకుండా చట్టంలో చేర్చాలి.

హరిజనులకు ఇండ్లస్థలాలిచ్చే విషయం సోషల్‌వెల్ఫేర్ స్టాండింగ్ కమిటీకి యిచ్చారు. వారికి సంపూర్ణమైన అధికారం యివ్వాలి. ఇప్పుడు అలాట్‌మెంటు అయిన డబ్బే కాకుండా అదనంగా కూడా సహాయం చేయాలి. పంచాయితీ రాజ్యంలో హరిజనులు పొందగలిగింది యిదొక్కటే తప్ప అధికంగా మరేమీ లేదు. జిల్లాపరిషత్తులలో ఎక్కువ డబ్బు కేటాయించి భూమియిచ్చే సౌకర్యాలు యింకా ఎక్కువ చేస్తారని ఆశిస్తున్నాను. స్టాండింగు కమిటీలలోను, ఇతర కమిటీలలోను, దామాషా ప్రకారం కో-ఆప్షన్ చేసుకోవలసివున్నది. అప్పుడే అందరికీ ప్రాతినిధ్యం వస్తుంది. అట్లా ఏర్పాటుచేయాలి. మైనరు ఇరిగేషను పంచాయతి సమితులకు అప్పచెప్పారు. ఒండ్రగో

తాలుకాలో చాలా చెరువులున్నాయి. వాటికి రిపేర్లు జరగలేదు. ఒక నెల క్రిందటనే పైర్లు వేయడం జరిగింది, కాని తెగుళ్లవచ్చి పోయాయి. ఒక్క చెరువైనా రిపేర్లులో వుందేమో మంత్రిగారు పర్సనల్‌గాగాని, లేక ఎవరినైనా పంపిగాని ఎంక్వయిరీ చేయించాలి. ప్రభుత్వంవారు అజమాయిషీ చేయాలి.

తిరిగి ఒకసారి అలోచించి డైరెక్టు ఎన్నికలను ప్రవేశ పెట్టాలి. గ్రామాలలో భార్యభర్తలుంటే భార్యకు తెలియకుండా భర్తను ఎత్తుకుపోయి—ప్రశిడెంటు కావడం కోసం—దుర్మార్గాలు చేస్తున్నారు. అమోనియం సల్ఫేటు కోటాలు మున్నగు ఆశలు పెట్టడం జరుగుతోంది. ఈ పరిస్థితులను గమనించి వయోజన ఒటింగుతో ఎన్నికలు జరపాలని కోరుతూ విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మిమ్ములను ఉపన్యాసం ఆపుచేయమనడం లేదు కాని, ఒక్క మాట. గౌరవ సభ్యులు చాలామంది సెలక్టు కమిటి రిపోర్టుపైన మాట్లాడే టప్పుడుకూడా జనరల్ డిస్కషనుగామార్చి అభిప్రాయాలన్నీ చెబుతున్నారు. కాని 128 వ రూలు ప్రకారం సెలక్టు కమిటీ రిపోర్టుపైన — వాటిల్లోఉండే విషయాలగురించే ప్రస్తావిస్తే బాగుంటుంది. రూలు 128 లో యీ విధంగా వుంది.

Mr. Speaker :

Rule 128 clearly says :

"The debate on a motion that the Bill as reported by the Select Committee be read a second time shall be confined to consideration of the Report of the Select Committee and the matter referred to in that report or any alternative suggestions consistent with the principle of the Bill."

(శ్రీ జి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట) : అధ్యక్ష, ప్రజాశిక శాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. సెలక్టు కమిటీ రిపోర్టులో క్రొత్తగా ఇద్దరు స్త్రీలను co-opt చేసుకునే ఏర్పాటు చేశారు. చాలా సంతోషం. హరిజన స్త్రీ ఒకరిని షెడ్యూలు ట్రైబ్ స్త్రీ ఒకరిని నిర్ణయంచేశారు. అందులోకూడా ఒక theory పెట్టారు. షెడ్యూలు ట్రైబ్స్ మాటికి 5 మందికి తక్కువ కాకుండా ఉంటేనే వారిలో ఒకరిని co-opt చేసుకోవడానికి వీలుంటుంది. లేని పక్షంలో ఆ అవకాశం కూడా హరిజనులకే ఇవ్వవచ్చునని చెప్పారు. ఉన్నవారిపై ఉన్నవారికి ఇచ్చారు; లేనివారిపైకూడా ఉన్న వారికే ఇచ్చారు. స్త్రీలకు అవకాశం ఇచ్చారంటే సంతోషమే. కాకపోతే నిర్ణయించినట్టు సైయకరి, వీవాడి, లంబాడి వగైరా షెడ్యూలు ట్రైబ్స్ వారికి వీజన్సీలోని కోయ చెంచు

మొదలైన గిరిజనులకు ఏమీ అవకాశం కల్పించబడలేదు. వారికి కూడా సమితులలోను జిల్లా పరిషత్తులలోను అవకాశం కలుగచేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్ష, ఈ బిల్లు సెలక్టు కమిటీలో నేనుకూడా ఉన్నాను. సెలక్టు కమిటీలో జరిగిన చర్చలలో మాకు ఎక్కువ సహకారం చూపించి సానుభూతితో ఆలోచించడానికి ప్రయత్నించిన ఆనాటి అధ్యక్షులైన ప్రజాశీకా శాఖామంత్రి చెన్నా రెడ్డిగారికి మొదట ధన్యవాదాలు చెప్పవలసి ఉంది. ఇచ్చి పుచ్చుకునే పద్ధతిని అనుసరించారు. మిగతా సందర్భాలలో అయన చేతులు కూడా కట్టివేశారు కాబట్టి సానుభూతి చూపించాలి తప్ప అంతకంటె ఏమీలేదు. జనరల్ డిస్కషన్ లోనికి నేను పోవడం లేదు. యుద్ధంలో ఎప్పుడు చెప్పినా egg, egg, egg and nothing else అన్నట్లు ఈ బిల్లులో egg – ఎలక్షన్లు తప్ప మరొకటి తెచ్చింది లేదు. దుకాణంలో ఉన్న సరుకు eggs అవడంవల్ల అదే చెప్పవలసి ఉంటుంది. Report of Rajasthan study team of Andhra Pradesh Panchayat Raj లో నుంచి చదువుతాను—

"Weaker sections are not the so called backward classes alone. Various factors have contributed to their weakness about which we need not enter into here. It was however generally agreed and admitted by all concerned that the richer sections were the one that had mostly benefited from the Panchayat Raj schemes..."

ఆ విధంగా sweeping గా చెప్పారు. మన గవర్నమెంటు అతిథులుగావచ్చి వారి నాయకులు ఆర్. కె. పటేలుగారు చెప్పారు. బిల్లును దాటి వెళ్ళడంలేదు. మేము dissent ఇచ్చినపుడు ఎప్పుడూ ఎలక్షన్ల సంగతేనా అన్నారు. వారు తెచ్చింది ఎలక్షన్ల గురించి, జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా శాసనసభా సభ్యులుండవచ్చునా, సమితులలో ఏమి చేద్దాం, లేక కోఆప్ట్ చేద్దామా—ఇవే ఉన్నాయి. మేము ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ వుంటే కొంచెం బాగా ఉంటుంది అన్నాము. అందులోవుండే భావాన్ని ఒప్పుకున్నారు. అందరూ ఉండితీరాలి, constitute అయి లేకపోతే Convention గా అయినా ఉండి తీరాలన్నారు. Convention break అయిన ఉదాహరణలు చెబితే ఆలోచించాలన్నారు. కో ఆప్షన్‌ను మేము ఒప్పుకున్నామనడం మా యెడ fairness చూపడంకాదని చెపుతున్నాను, మా dissent లో

"In our considered opinion, the very basis on which the members are co-opted to the Panchayat Samithis and Zilla Parishads is questionable and has militated against the whole

democratic character of the bodies " అని ఉంది. అందులోనుంచి మేము ఎవ్వరమూ వెనక్కు పోవడంలేదు. దానిని water down చేసినది. క్రింది భాగం అన్నారు.

" To make these bodies fully representative of all interests and all classes, provision may be made for limited representation of Scheduled Castes and Scheduled Tribes even in Co-operative Societies without resorting to co-option of a large number of members to the bodies and hampering them to contest elections."

అందువల్ల largest number గా పోవచ్చును అన్నారు. కాబట్టి principle ఒప్పుకున్నట్లే అన్నారు. ఒప్పుకోక తప్పదు అన్నారు కాబట్టి limited గా నైనా పెట్టాలని మేము అన్నాము. హరిజనులకు, స్త్రీలకు-వారందరికి basis ఏర్పరచి ఎన్ని కలుపెట్టే పద్ధతి తీసుకు రావచ్చును. మహారాష్ట్రలో direct elections తెచ్చారు. అట్లా తెస్తే, స్త్రీలకు షెడ్యూలు ట్రైబ్సుకు backward classes కు అందులోనే reserved seats పెడితే వారికి representation ఇచ్చినట్లు అవుతుంది. వారు ఒక్కమాట ఒప్పుకున్నారు. జిల్లాపరిషత్తు, సమితి ఎన్నికలలో మనుష్యులమ కార్లలో ఎత్తుకుపోవడం జరుగుతోంది. ఇది బాధగా ఉందని చెప్పారు. చాలా సంతోషం. ఈబాధ మాకు ఒక్కరికే కాకుండా ప్రభుత్వంలో high level లో వున్నవారికి కూడా ఈకంప పెడుతున్నందుకు, అయితే దానిని తొలగించడానికి ఎటువంటి ప్రయత్నం జరుగలేదు. అటువంటి ప్రయత్నం ఇంచుమించు ఎక్కడాలేదు. దానికి మార్పుఅవుతుందా direct elections అన్నారు. Franchise చిన్నది. narrow అయివప్పుడే abuse, corruption ఎక్కువ అవుతుంది. widen అవుతున్న కొద్ది అవకాశం తగ్గుతుంది. 1935 ఇండియాయాక్టు సందర్భంలో adult franchise కావాలని కాంగ్రెసువారు అడిగారు, ముందు ఇవ్వాలని అనుకుని తరువాత బ్రిటిష్ ప్రభుత్వంవారు ఇవ్వము అన్నారు. Property qualification లోనికి పోకుండా just literacy పెట్టి ఇస్తామని అన్నారు. అక్కడికే ఇంగ్లీషు గవర్నమెంటు పడిపోయింది. ప్రజాపముదాయంలో హక్కులను గురించి మాట్లాడేటపుడు vote వస్తుంది. అదేవచ్చింది. ఈ దృష్టితోనే మేము ఒప్పుకోలేదు. నేను dissent లో కూడా చెప్పాము. 6 సంవత్సరాల పరిమితికి పెంచడానికి మేము పూర్తిగా వ్యతిరేకిని, ఆ క్లాజు వచ్చినప్పుడు దానికి సవరణ ఉంటుంది. ఆ సందర్భంలో మళ్ళ మాట్లాడతాము. శాసనసభ్యులకు membership పోకుండా ఉండేటట్లు చేస్తున్నా మన్నారు. అందుకూడా మేమున్నాము. పండిట్ నెహ్రూగారు అన్నారు. నెహ్రూగారి గారైనా చూడండి కాబట్టి అన్నారు. అన్నింటికి వేళ్ళే మీమనుషులంటే local

leadership develop కావడం లేదనేది ఉంది. మరల ఇంకొక దారిని పంచాయితీ సమితులలోను జిల్లాపరిషత్తులలోను కో-ఆప్షన్ ద్వారా తీసుకురావడంతప్పని అంటున్నాము. ఇప్పుడు అంటాము; తరువాత కూడా చెప్పవలసి ఉంటుంది. కమిటీలలో కొంత మార్పు చేశారు. Dissent note లో వ్రాయలేదు కాని అప్పుడు express చేశాను. దాని allotment లో ఎక్కువగా యివ్వవలసి ఉంటుంది. తరువాత చూసుకోవచ్చు. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల administration లో యీమధ్య జరుగుతున్న పరిస్థితి సంతృప్తికరంగా లేదు. మన ఉద్దేశ్యం democratic decentralization మంచిదే. మనం Agricultural Exhibition చూడడానికి వెళ్ళినప్పుడు శ్రీ డే గారు. నవ్వుతూ ఇట్లా అన్నారు "మనం ఇంగ్లీషు గవర్నమెంటుని తిట్టాము. అది పోయింది. ఢిల్లీ ప్రభుత్వం వచ్చింది. దానిని విమర్శించుతున్నాం. స్టేటు గవర్నమెంటు వచ్చింది. అది పోయింది. క్రింద ఉన్న జిల్లా పరిషత్తును విమర్శించుతున్నాం. అట్లాగే పంచాయితీ సమితిని విమర్శించుతున్నాం." అన్నారు. నేను అప్పుడే చెప్పాను. "Abuse is decentralized" అని. Thus, abuse is decentralized, but power is not decentralized. జిల్లా పరిషత్తునుంచి తీసుకొనివచ్చి ప్రతి power prescribed అనేటటువంటి గవర్నమెంటు లెవెల్‌లో పెట్టిన ప్రతి కాగితం అక్కడనుంచి రావలసినదే. శ్రీ సంతానంగారు వచ్చినపుడు కూడా చెప్పినాము. Actual గా పనిచేయడానికి పవర్సు లేవు గాని abuse చేయడానికి కావలసి నన్ని ఉన్నాయి. జిల్లా పరిషత్తుకి వచ్చేటప్పటికి Standing Committee అధ్యక్షుడుగా కలెక్టరును ఉంచుతాం అన్నారు. అది తాత్కాలికంగా, మరొకమార్గం లేదనుకొన్నాం. Concentration of power ఎప్పుడైతే దానిలో వస్తుందో దానిని efficient గా execute చేయడానికి coordinating power కలెక్టరుకు ఉన్నప్పుడు కలెక్టరును జిల్లా పరిషత్తు శక్రటరీగా పెడితే బాగా ఉంటుంది. ఆలోచించండని శ్రీ సంతానంగారు చెప్పారు. చాలామంది చెప్పారు. మనం కూడా ఆలోచించి కలెక్టరుకు inevitable అని ఒప్పుకుంటున్నాం. బొంబాయి స్టేటు ఏమిచేసిదంటే కలెక్టరును పెట్టినపుడు ఒక జాయింట్ కలెక్టరును I. A. S: వారిని అక్కడపెడతాం అన్నారు. కాని కలెక్టరు అనేపేరు మార్చగానే ఆ పవరు పోతుంది. మనస్సులో notional గా కలెక్టరు co-ordinating position లో కూర్చుంటాడు. పేరుమార్చడం బాగులేదు. ఎందుకంటే చిక్కువస్తుంది. గవర్నరు ఉన్నారు. గవర్నరు పేరు తీసివేసి Head of the Department అంటే ఎవరూచూడరు. గవర్నరు అంటే కావ్తఉంది. Bureaucracy లో పాత legacy వచ్చింది. You cannot help it. అందుచేత కలెక్టరును coordinating figureగా ఉంచాలంటే effective

figure కలెక్టరే, కలెక్టరే శక్రటరీగా ఉంటే బాగుంటుంది. దానికి ప్రభుత్వం ఒప్పుకోవడంలేదు. బొంబాయి గవర్నమెంటు దానిని తీసుకువచ్చి ఇంకొక అథారిటీకి యిచ్చారు. Coordinating Officer అనే అతడు notional గా అంత పెద్దవారు కారేక పోతున్నారు. రాజస్థాను విషయం అంత చెప్పుకోతగినది కాదు. కాస్త develop అయినది మహారాష్ట్రం కాని మహారాష్ట్రంలో అమలు జరగలేదు. గుజరాతులో కొంత అమలు జరిగింది. అయినప్పటికే democratic set up లో వారు తీసుకు వచ్చిన బీజములను పోషించి ఉద్ధరించి చెట్లు అయేటట్లు ఎందుకు ప్రయత్నించకూడదు ? ఆధైర్యం ఎందుకు రాకూడదు ? మా dissent note లోని రెండు అంశాలుమాత్రమే ఉదాహరణగా చెప్పారు. బాగానేఉంది, కాని ఎక్కువ భాగం agreement వచ్చిందనేది dissent note చూస్తేనే తెలుస్తుంది. Basic గా ఎక్కడ oppose చేస్తున్నామంటే Standing Committee all powerful గా హుర్చుంటున్నప్పుడు దాని ఎన్నికలలో repesentative character లేకపోతే ఒకరిచేతిలోనే అధికారం ఉంటుంది. సర్వాధికారాలు వారికి వస్తున్నాయి. జిల్లాపరిషత్తుకి కొంత డబ్బు ఉంది. బ్లాక్సుకి డబ్బులేదు. ఎప్పుడైతే సెంట్రలు గవర్నమెంటు గ్రాంటు యివ్వదో అప్పుడు డబ్బులేని అధికార్లు మిగిలి పోతారు. ఈ నాడు ఉన్న emergency లో re-ordentation చేయవలసి ఉంది. Unproductive works వదులు కోవాలి. General body కి కొంత ఎక్కువ పవరు ఇవ్వాలి. ప్రతిదానికి ratification తప్పితే రెండోది ఏమీలేదు. ఈ మార్పులు తీసుకు రావాలి. ఆ వైపున adjustment చేసుకోవాలి. 5 సంవత్సరాలు తీసుకు రావడం అన్యాయం. 3 సంవత్సరాలు ఉండాలని చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) : అధ్యక్ష, ఈ సవరణ బిల్లును గౌరవనీయులైన మంత్రిగారు ప్రవేశపెట్టడంలో అనుభవంలోవస్తున్న చిక్కులను చాలవరకు పరిష్కారం చేయడానికి ఆస్కారంగా తోడుపడ్డారు. అయితే నేను direct election గాని indirect electionగాని పెట్టడంకంటె మంత్రిగారు మధ్యేమార్గంలో పోతారనుకున్నాను. గ్రామ పంచాయతీ అధ్యక్షులు వోటర్లుకాకుండా పంచాయతిసమితి అధ్యక్షులను ఎన్నుకోవడానికి అన్నిగ్రామాల పంచాయితీ సభ్యులందరూ కలిసి ఎన్నుకోవడానికి ప్రయత్నించేపై ఏకాది మందినో కారులో తీసుకొని దాచుకొవడానికి అవకాశం లేకుండా కొంతమంది ఎక్కువ మెంబర్సు ఉండానికి అవకాశం ఉంటుంది. కాబట్టి గ్రామపంచాయతీ అధ్యక్షులను సమితి మెంబర్లుగాపెట్టి corruption తగ్గించడానికి ప్రయత్నం చేస్తారని అనుకున్నాము. అధికార వికేంద్రీకరణకు మనము ప్రాధాన్యం చేశారు. కాని ఒక్కొక్క ఉద్యోగికైన

అయిదారుమంది అధికారాలు కలిగిఉన్నారు. పనిచేయించుకోవలసినవారు B D O పంచాయితి సమితి అధ్యక్షులు. వారికి casual leave గాని ఇతర leave గాని ప్రొమోషన్సుగాని యివ్వడం technical heads. ఆపిధముగా కాకుండా technical instructions మాత్రమే జిల్లా Heads యివ్వడానికి, వారి casual leave leave confidential sheets వ్రాయడం, ప్రొమోషన్సు B.D O level లోనో పంచాయితి సమితి అధ్యక్షునికో యిస్తే బాగుంటుంది. ప్రొమోషను విషయంలో టెక్నికల్ హెడ్సు పంచాయితీసమితి లెవెల్‌లో B. D. O. యొక్క రిపోర్టుపైన ఆధారపడి చేస్తే బాగుంటుంది. అప్పుడు అది వికేంద్రికరణ అనిపించుకొంటుంది. అప్పుడువారు పంచాయితీ సమితి అధీనంలో ఉండి పనిచేయడానికి సౌలభ్యం ఉంటుంది. చాలమంది ఒక వైపున decentralization కావాలంటూ అధికారాలను మాత్రం నార్మల్ డిపార్టుమెంట్లకు యివ్వాలంటున్నారు. ఇది చాల విచిత్రముగాఉంది. నేను పంచాయతిసమితి అధ్యక్షునిగా ఉన్నాను. బావి కావాలన్నా రోడ్డు కావాలన్నా స్కూలు కావాలన్నా గ్రామ పంచాయతీ అధ్యక్షునికో లేక పంచాయతిసమితి అధ్యక్షునికో చెబితే వెంటనే అది చేసుకొనడానికి అవకాశం ఉంది. పంచాయితిసమితి లెవెలులో చాలా భాగాలు అందజేయవలసి ఉంటుంది. సోషల్ వెల్ఫేరును జిల్లాపరిషత్తుకు యిచ్చారు. పంచాయతీసమితియొక్క funds జిల్లాపరిషత్తులో ఉండిపోతున్నాయి. జిల్లాపరిషత్తునుండి పంచాయితి సమితికి direct-గా యిస్తే బాగుంటుంది. అదే విధముగా equalization fund, rural water supply జిల్లాపరిషత్తులకు యిస్తున్నారు. అది కూడా పంచాయతి సమితులకు యిస్తే బాగుంటుంది. వెంటనే కార్యక్రమం సాగించడానికి అవకాశం ఉంటుంది. నార్మలు డిపార్టుమెంటులు అగ్రికల్చరు ఏనిమల్ హజ్బెండరీ ఉన్నాయి. ఒకవైపు అగ్రికల్చరు డిపార్టుమెంటుకు సంబంధించి Extension officer పంచాయతీ సమితిలో ఉన్నారు. కొన్ని ఫండ్సు డెవలప్‌మెంటు డిపార్టుమెంటు క్రింద పంచాయితి సమితులకు యిస్తున్నారు. Loans నార్మలు డిపార్టుమెంటుల ద్వారా యిస్తున్నారు. ఆ విధముగా కాకుండా నార్మలు డిపార్టుమెంటు functions తీసివేస్తూ పంచాయతీ సమితులకే animal husbandry agriculture లు అందజేయాలని కోరుతున్నాను. రైతులకు Land Improvement Act క్రింద loans యిస్తున్నారు. అవి పంచాయితి సమితుల ద్వారాను, రివిన్యూ డిపార్టుమెంటు ద్వారాను యిస్తున్నారు. అందువల్ల ఒకేమనిషి రెండుసార్లు తీసుకొనడానికి అవకాశముంది. ఆ విధముగా కాకుండా ఆలోన్సు అన్నీ యివ్వడం పంచాయితీ సమితులకే అప్ప చెప్పాలని కోరుతూ విరమిస్తున్నాను.

(శ్రీ జి. మల్లికార్జునరావు (చిల్లంచర్ల) : అధ్యక్ష మహాశయా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తూ సెలక్టు కమిటీలో యివ్వబడిన సూచనలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని

భావిస్తున్నాను, పంచాయతీరాజ్యవ్యవస్థ ఏర్పడి మూడుసంవత్సరాలు దాటిపోయి నాలుగవ సంవత్సరం ప్రవేశించింది. ఇది మనకు ఒక experiment గా ఉన్నమాట వాస్తవం. నూతన విధానాన్ని అమలుజరపడంలో ఎన్నోచిక్కులు వస్తే వాటిని అధిగమించి మనం విజయవంతంగా చేసుకొనవలసిన బాధ్యతకూడా ఉంది. కమ్యూనిటీ డెవలప్‌మెంటు ప్రోగ్రామ్సు, ప్లానింగు కార్యక్రమాలను నిర్వహించడానికి పంచాయతి రాజ్యవ్యవస్థలు ఎంతయినా ఉపయోగపడుతుంది. కాని అమలు జరపడంలో practical గా వస్తున్న యిబ్బందులు కూడా చాలా ఉన్నాయి. వాటిగురించి అనేకమంది సభ్యులు చెప్పారు. కొంతవరకు వాస్తవం. మంత్రిగారు కూడా స్పష్టంగా చెప్పారు. పమితి అధ్యక్షుని ఎన్నికలలో గందరగోళం జరుగుతోంది, గ్రామాలలో కలుషితమైన వాతావరణం ఏర్పడుతోంది, సభ్యులను కూర్చోపెట్టి వారిపై వత్తిడి తెస్తున్నారని చెప్పారు.

Narrow franchise కంటె broader franchise పెడితే బాగుంటుంది కాబట్టి direct elections ను పెట్టండి అని కొందరు సూచనలు ఇచ్చారు. అంత మాత్రముచేత అవినీతి ఆగుతుందని, గందర గోళము ఆగిపోతుందని నేనునమ్మడము లేదు. ఎందుకంటె direct elections జరుగుతున్న శాసనసభ నియోజకవర్గాలలోకూడ మనము వింటున్నాము. ఎంతో డబ్బు ఖర్చు అయినదని, ఎన్నోతగాదాలు, కొట్లాటలు జరిగినట్లు వింటున్నాము. కాబట్టి broader line లో పెడితే బాగుంటుంది. కాని ఈ అవినీతిని ఎదుర్కొనగల శక్తి పుట్టవలసినదేతప్ప ఈ చట్టముద్వారా ఆపడము సాధ్యపడదని ఎంతో కాలము అనుభవము తరువాత తెలిసినది. కాబట్టి direct elections అనేవి ఇప్పటిలో సాధ్యము కాదని నేను భావిస్తున్నాను. పంచాయితీ రాజ్ వ్యవస్థను క్రియాత్మకముగా అమలు జరపడానికి ఉపయోగపడే సూచన గమనించదగినదే అని భావిస్తున్నాను. Sec. 43 (iii) (b) ప్రకారం స్థాయీ సంఘాలలో కలెక్టరు అధ్యక్షత వహించడము పై గౌరవసభ్యులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. కలెక్టరు కాకుండా పరిషత్తు ఛైర్‌మన్ స్థాయీ సంఘాలకు అధ్యక్షత వహిస్తే బాగుంటుంది. అప్పుడే పంచాయితీ రాజ్య ఉద్దేశాన్ని నెరవేర్చడానికి ఉపయోగపడుతుంది అని చాలమంది గౌరవసభ్యులు చెప్పారు. మంత్రిగారు వారి ఉపోద్ఘాతములో చెప్పుతూ, జిల్లా అధికారులు తమ చుట్టూ కోటగోడలు కట్టుకున్నారు. వారందరిని ప్లానింగు కార్యక్రమాలలో ఇమడ్చటానికి కలెక్టరువంటి బలవత్తరమైన వ్యక్తివుంటే బాగుంటుంది అని ప్రభుత్వముయొక్క అభిప్రాయముగా ఉన్నట్లు చెప్పారు. కాని జిల్లా పరిషత్తు అధ్యక్షుడయ్యే వ్యక్తియొక్క సమర్థతను గురించి కాని దక్షతనుగురించి కాని శంకించడము అంత ఉపయోగము, సరియైన ఆలోచన కాదని భావిస్తున్నాను. కాకపోతే కలెక్టరు స్థాయీసంఘం

సమావేశాలకు హాజరు కావచ్చు. ఉద్యోగస్తులు ఏరీతిగా పనిచేస్తున్నదీ, ఎంతవరకు సహకరిస్తున్నదీ చూచుకోవచ్చు. కలెక్టర్లను డెవ్యూటీ కమిషనరు ఆఫ్ పంచాయితీ రాజ్‌గా గుర్తించాలని అనుకొంటున్నాము. ఆ హోదా ఇవ్వాలని అనుకొంటున్నాము. ఆ హోదాలో జిల్లా అధికారులను అదుపులో పెట్టవచ్చు. కాబట్టి జిల్లా పరిషత్తుయొక్క స్థాయీ సంఘాలకు జిల్లా పరిషత్తు ఛైర్మనే అధ్యక్షులుగా వుండేటట్లుగా సవరణ చేస్తే బాగుంటుంది. ప్లానింగు డెవలప్‌మెంటు కార్యక్రమాలను అమలు జరపడానికి ఒక ఆఫీసరును పెట్టి, అయన ద్వారానే అన్ని కార్యక్రమాలు నడపాలనే ఒక ఆచారము ఏర్పాటు చేసుకొనడము అంత బాగుండదు. ఇప్పటికి 3 సంవత్సరాలుగా చూస్తున్నాము. జిల్లా పరిషత్తులు సక్రమముగా పనిచేస్తున్నవి. అధ్యక్షులు బాగానే వ్యవహరిస్తున్నారు. సమితి వ్యవహారాలు ఎలా వున్నప్పటికి జిల్లా పరిషత్తులు బాగానే పనిచేస్తున్నవి. కనుక ఈ మార్పుచేస్తే బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను.

శ్రీ పి. వి. రమణ (కొండకర్ల) : అధ్యక్ష, పంచాయితీ సమితీ, జిల్లాపరిషత్తుల అమెండింగు బిల్లు తెచ్చినపుడు చాలవిషయాలు మొదటిచర్చలలోనే ప్రభుత్వదృష్టికి తీసుకొని రాబడినవి. సెలక్టుకమిటీ స్టేజిలో సభ్యులు చెప్పిన అభిప్రాయాలు పూర్తిగా అంగీకరించినట్లు కన్పించడములేదు. మొట్టమొదట 1959 లో ఈ చట్టమును తీసుకొని వచ్చినపుడే direct elections వుండాలని ప్రతిపక్షములవారు స్పష్టముగా చెప్పడము జరిగింది. ఆనాడు ప్రభుత్వము అంగీకరించలేదు. ఈ నాడు పంచాయితీ అధ్యక్షులను కొన్నవారు ఇతర ఓటర్సును కొనలేరాఅని అంటున్నారు. ప్రపంచములో అనేక దేశాలలో అనేకరకములయిన పద్ధతులున్నవి. ఏది దేనికన్న మెరుగు అయిన పద్ధతో చెప్పలేము. అందుచేత ఇది మంచి పద్ధతి కాదని చెప్పుకోడానికి తగిన అవకాశాలు లేవు అని అన్నాడు. పంచాయితీ అధ్యక్షుల ద్వారా వెళ్ళిన వాడు ప్రజల అందరి తాలూకు అభిప్రాయాన్ని represent చేస్తాడు. ఈ నాడు ఇంకా మనము experimental stage లో వున్నాము. కాబట్టి దీనిని మార్చవలసిన అవసరము లేదనే రకరకాలయిన అభిప్రాయాలు కనుపిస్తున్నవి, కాని ఏది మంచి పద్ధతి, ఏది చెడు పద్ధతి అనే విచక్షణలోకి పోయేముందు మనము సమితులు, పరిషత్తులు ఏర్పాటు చేసుకొన్న తరువాత 3 సంవత్సరాల అనుభవమును సంపాదించుకొన్నామనేది దృష్టిలో పెట్టుకోవాలి. ఆ అనుభవమును దృష్టిలో పెట్టుకొన్నపుడు సమితి అధ్యక్షుడు ప్రజలందరిచేత ఏన్నుకో బడేటట్లుగా వుండాలని స్పష్టమయినది. ఒక్కొక్క సమితిలో 30, 40 మంది పంచాయితీ ప్రెసిడెంట్లకన్న ఎక్కువవుండరు. మెజారిటీ కావాలని అనుకొనేవారు వారిని డబ్బుయిచ్చి కొనడమేకాదు, జిల్లాలోని ఏ మారుమూల ప్రదేశానికో తీసుకొనిపోయి అక్కడ దాచి సరిగా ఎలక్షనువాడు తీసుకొని

వచ్చిన సంఘటనలు అనేకము వున్నవి. జిల్లా పరిషత్తు ఛైర్మన్ కాదలచుకొన్నవారు ప్రతి సమితిలో కలుగ చేసుకొని సమితిలో వున్న మెంబర్సును తీసుకొనిపోయి ఎలక్షనునాడు తీసుకొని వచ్చిన పరిస్థితులు ఎన్నో కన్పిస్తున్నవి. ఇలా ఎన్నిచేసినప్పటికి వారికి కావలసిన ప్రెసిడెంట్లు సమితులకు రాజీపోయినట్లయితే ఎన్నిక అయిన ప్రెసిడెంట్లమీద అవిశ్వాస తీర్మానం ఈసుకొని రావడానికి అనేక ప్రయత్నాలు చేయడము జరుగుతున్నది. ప్రజలు ఎన్నుకొన్న ప్రెసిడెంటుకదా ప్రజలయొక్క అభిప్రాయాన్ని ఆయన ప్రతిబింబించలేడా అని అంటున్నారు. అధ్యక్షా, మనము అనుభవములో చూస్తున్నాము. కొన్ని గ్రామాలలో ప్రజలందరు ఒకటి చెపుతూవుంటే ఆ అభిప్రాయానికి వ్యతిరేకముగా వెళ్ళిన ప్రెసిడెంట్లు చాలమంది వున్నారు. పంచాయితీలలో no confidence motion తెచ్చే పద్ధతి లేకపోవటము చేతగాని లేకపోతే చాలామంది ప్రెసిడెంట్లు దిగిపోయేవారు, కాబట్టి గ్రామ ప్రజలందరి అభిప్రాయాన్ని ప్రతిబింబింప చేస్తున్నాడనే మాట నిజము కాదు. ఒకవేళ అలాచేస్తే సంతోషమేకాని చాలచోట్ల జరగలేదని స్పష్టముగా తెలుస్తున్నది. అవిశ్వాస తీర్మానము తీసుకొని రావడానికి అవకాశము లేని పరిస్థితులవల్ల బడ్జెటును ఒక్క ఓటు మెజారిటీతో ఓడించినట్లయితే సమితి dissolve అవుతుందని, President automatic గా దిగిపోతాడని, అవిధముగా దించివేయడం జరుగుతున్నది. ఈ విధముగా ఒక్క ఓటు మెజారిటీతో బడ్జెటును ఓడించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. పంచాయితీల ప్రెసిడెంట్లచేత ఏన్నుకోబడ్డ సమితి ప్రెసిడెంటును తీసివేయడము కొరకు ఇలాంటి రకరకాలయిన ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది. ఈనాడు ఈ పద్ధతులన్నింటికి స్వస్తిచెప్పి ప్రజల సానుభూతిని సంపాదించిన ప్రెసిడెంటు అయినట్లయితే తప్పనిసరిగా వీరందరిపైన అధికారము చెలాయించగలుగుతాడు. పంచాయితీ సమితి ప్రెసిడెంటు ఎంతమంచివాడయినప్పటికి తమమురాలో వున్నవారిని మంచిచేసుకొనకపోతే ప్రతిపక్షములోచేరి అవిశ్వాస తీర్మానము ఈసుకొని వస్తారేమో అనే భయముతో అలా వారిలో చేరకుండా వుండడము కొరకు తానుమంచిది అనుకొన్నది కూడ చెడుగా చేసిన సందర్భాలున్నవి. Direct elections ద్వారా వచ్చినట్లయితే పంచాయితీ ప్రెసిడెంట్ల యొక్క పలుకుబడికి లొంగిపోసక్కరలేదు.

తాను ఏది న్యాయంగా వుంటుందో, ఏది పద్ధతిగా ఉంటుందో, ఏది చట్ట విరుద్ధంగా కాకుండా వుంటుందో దానిని నిర్వహించడానికి అవకాశాలు వుంటాయి. అదిగాక కమిటీలలో నామినేషన్స్ వున్నాయి. కాని ఈ నామినేషన్స్‌లో చాలా తక్కువమందిని నామినేట్ చేసే పద్ధతులు వెదుకుతున్నామని అన్నారు. సహకార రంగంలో అనుభవం వున్నవారిని నామినేట్ చేసుకోవాలనివుంది. అంటే ఆయన సభ్యులుగా వుంటేనా, డైరెక్టర్‌గా

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1962

వుంటేనా, లేక ఏ సొసైటీకైనా ప్రెసిడెంటుగా వుంటేనా, ఫలానావారిని కోఆప్ట్ చేసుకోవాలని నిర్దుష్టంగ రూల్స్‌లో లేవు, అందువల్ల కేవలం సభ్యుడుగా వున్నంతమాత్రంచేత కూడా కోఆప్ట్ చేసుకొన్న సంఘటనలు వున్నాయి. ఏ పేరు పెట్టుకొని అయినా అతను కోరిన వ్యక్తిని, తనకు కావలసిన వ్యక్తిని కోఆప్ట్ చేసుకొనే అవకాశాలు లేకపోలేదు. అలాకాక సహకార రంగంనుండి ఒకరు పుండి తీరాలనుకొన్నప్పుడు ఆ సమితిలో వుండే సహకార రంగాలయొక్క డైరెక్టర్స్ అందరూ కలసి ఎన్నుకొనే పద్ధతి పెడితే బాగుంటుం దని నేను భావిస్తున్నాను. వివిధ సహకార సంఘాలు వున్నాయి వాటిలో రిప్రజెంటేటివ్ బాడీస్ అనేవి ఏర్పాటు చేసే పద్ధతి సరైనది కాదని, దానిని రద్దు చేసి సభ్యులందరూ కలసి ఎన్నుకొనే పద్ధతి ప్రవేశపెట్టడం జరిగింది. ఒక రంగంలో ఎక్స్‌పెరిమెంట్ చేసి అది ఫెయిల్ అయినదని తెలుసుకొన్న తరువాత, ఆ లోపాన్ని దృష్టితో పెట్టుకొని దానిని సవరించడానికి డైరెక్ట్ ఎలక్షన్ తీసుకురావలసిన అవసరం వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు మనకు అధికార వికేంద్రీకరణ కాగితాలమీద కన్పిస్తున్నది కాని ఆచరణలలో అధికార కేంద్రీకరణే కన్పిస్తున్నది. సమితిలో మెజారిటి సభ్యులు ఫలానా చోట హాస్పిటల్ వుండాలి, ఫలానా చోట హెడ్‌క్వార్టర్స్ వుండాలి అని రూల్స్ ప్రకారంగా, పద్ధతి ప్రకారంగా తీర్మానం చేసినప్పటికీ ప్రభుత్వం కలుగచేసు కొని దానికి విరుద్ధంగా ఆర్డర్ వేసిన సంఘటనలు వున్నాయి. ఒక్కసారి వేసిన ఆర్డరే కాదు, ఒక సమితికి సంబంధించి ఒకచోట ఒక హాస్పిటల్ వుండాలని ఒక ఆర్డర్ వేస్తే ఆ ప్రభుత్వం మారి మరో ప్రభుత్వంరాగానే ఆ ఆర్డర్‌ను కాన్సిల్‌చేసి ఇంకో ఆర్డర్ వేయటం, దాని తరువాత ఇంకో ప్రభుత్వం రాగానే ఆ రెండు ఆర్డర్స్‌ను కాదని మరో ఆర్డర్ రావటం జరుగుతున్నదంటే ఎలా జరుగుతున్నాయో మనకు అర్థమవుతుంది. మనకు కోర్టులద్వారా, ఇతరత్రా వచ్చిన అనుభవాన్నిబట్టి మనం దానిని సవరించు కొంటున్నాము. కాని ఎక్కడైనా ఎవరైనా తప్పు చేసినప్పుడు కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఇంతవరకూ అలాంటి చర్యలు తీసుకోలేదు. ఇకముందైనా అంతా సవ్యంగా జరిగేటట్లు చూడాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

శ్రీ పి. నరసారెడ్డి (నిర్మల్) :- అధ్యక్ష, మన ప్లానింగుమంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లుకు సంబంధించి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. 1959 వ సంవత్స రంలో ఈ చట్టం చేసేముందు ఎమ్. ఎల్. ఏ. లు ఎమ్. ఎల్. సి. లు పంచాయితిసమితి జిల్లాపరిషత్తులకు అధ్యక్షులుగా వుండవచ్చునా, వుండకూడదా అనే సమస్య ఉత్పన్నం కాలేదు. అప్పుడు ప్రెసిడెంటు పార్టైమ్‌గా పనిచేస్తాడు, మెజారిటి సభ్యులు పాస్‌చేసిన తీర్మానాన్ని బి. డి. వో. సెక్రటరి అమలు చేయటంలో జాప్యంచేస్తే లేదా అవకతవకలు

కలుగచేస్తే కొంత ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోలుకోసం వుండే విధంగా పనిచేసేవాడు. కాని ఇప్పుడు అధ్యక్షుడు చాలాపనులు నిర్వహించటానికి ఫుల్‌టైమ్‌వర్కర్‌గా వుండాలంటే యం. ఎల్. ఏ లు ఎం. ఎల్. సి. లు వుండవచ్చునా లేదా అనే సమస్య ఉత్పన్నమైంది. అప్పుడు ఇటు శాసనసభ్యులుగా ఉంటూ, ఇక్కడ వ్యవహారాలు చూసుకొంటూ, ఇక్కడి కార్యక్రమాలలో పాల్గొంటూ అక్కడి కూడా తన డ్యూటిని సక్రమంగా నెరవేర్చలేడనే దృష్టితో a man cannot serve two masters అనే ధోరణిలో పెలక్టుకమిటి స్థాయిలో తగు విధంగా మార్పు చేయబడింది యం. ఎల్. ఏ. లు, యం. ఎల్. సి. లు సమితి పరిషత్తులకు అధ్యక్షులుగా వుండకపోతే బయటవారు ఆ పదవిలోకి వస్తే కొన్ని పనులు వారు నిర్వహించలేరేమో, సెక్రటేరియేట్ లెవెల్‌లో పైరవీ చేయించి పనులు చేయించుకోలేదేమో అని కొందరు సభ్యులు చెప్పిన దానితో నేను ఏకీభవించ లేకుండా వున్నాను. మరికొందరు సభ్యులు డైరెక్టు ఎలక్షన్ పెడితే పొలిటికల్ కరప్షన్ తగ్గుతుం దనే ఆశను ప్రకటించారు. అది కూడా సక్రమంగా లేదని నేను అభిప్రాయపడుతున్నాను. డైరెక్టు ఎలక్షన్‌వల్ల చాలా ఇబ్బందులు వున్నాయి. అతడు అయిదు సంవత్సరములవరకు కూర్చునే హక్కుకలిగి వుంటాడు. అతని సభ్యులకు పడకపోవచ్చు. వాళ్ళంతా కలసి గవర్నమెంటు వద్దకు డెప్యూటేషన్‌వస్తే అప్పుడు గవర్నమెంటు ఇంటర్‌ఫియర్ కావలసి వస్తుంది. ఇలాంటి ఇబ్బందులన్నీ డైరెక్టు ఎలక్షన్‌లో వున్నాయి. ఇక ప్రతివిషయంలోను గవర్నమెంటు మండే సూచన వెళ్లటంవల్ల డిసెంట్రలైజేషన్ దెబ్బ తింటుంది. మహాత్మా గాంధిగారు యంగ్ ఇండియాలో వ్రాస్తూ "Gram Panchayats should be self-governing units and they should be small republics." అని చెప్పినట్లు గవర్నమెంటు ప్రతి దానికి ఇంటర్‌ఫియర్ అయితే బాగుండదు అని, అలాచేస్తే మనం డిసెంట్రలైజేషన్ అంటూ మరల సెంట్రలైజేషన్ వైపు పోతామేమో ననే భయం వుంటుంది.

అందుకొరకు direct elections పద్ధతిని పంచాయితీలలోగాని, పంచాయితీ సమితి level లో గాని Inspection way of election ను అక్కడ పెట్టుకొని English system కు మనము అసెంబ్లీ level లో పెట్టుకొంటె, అంత uniformity ఉండదేమోనని నేను మీతో మనవిచేస్తున్నాను. తరువాత select committee report గురించి కొందరు సభ్యులు, ముఖ్యంగా section 68 లో మార్పు రావాలని సూచించారు. ఈ elections procedure లో court కు injunction అధికారం ఇస్తే, ఆ political corruption అంతా పోతుందని కొందరు సభ్యులు సూచించారు. కోర్టుకు ఒకసారి అధికారం ఉంటె, మరి ఏవాటికైనగాని, political corruption ఉండినా ఉండకపోయినా, election సక్రమంగా జరిగినా, జరిగక

పోయినా గాని. ఏసభ్యుడికైనా గాని, chairm anకావాలని గాని లేక పంచాయితీ సమితి అధ్యక్షుడు కావాలని గాని ఆశ ఉన్నట్లయితే ఆటువంటివారు District Munsiff Court నుంచి High Court కు High Court నుంచి Supreme Court కు వెళ్ళి, election ఎన్నో రోజులవరకు ఆపివేసి అక్కడ elections రాకుండా చేసేదానికి court injunction ఇవ్వగలుగుతుంది. మరి ఈ election పద్ధతి ఈ procedure దీని వలన పంచాయితీ సమితి bodies, జిల్లా పరిషత్తు bodies గాని కావాలంచె చాల కష్టం అవుతుంది. Kerala Education Bill సందర్భంలో కూడా Supreme Court వారు అదేవిధంగా చెప్పారు. ప్రభుత్వము ఎప్పుడైతే injunction ద్వారా restrain చేసే అధికారము కోర్టుకు తీసివేసి ఉంచుతుందో అది ఒక against justice గాని against equity కాదు అని వారు అభిప్రాయ పడినారు. అందుకొరకు section 68 (c) ని మార్చివైచి తీసివేస్తే సక్రమంగా ఈ పంచాయితీ సమితులకు గాని జిల్లా పరిషత్తులకు గాని ఆ విషయంలో కష్టం అపుతుందని మనవి చేస్తున్నాను. తరువాత section 43 (b) క్రింద, జిల్లా పరిషత్తు స్థాయిలో Standing Committee కి Chairman గా Collector ఉండవలెనా వద్దా అనే విషయంలో అనేకమంది సభ్యులు వారి వారి అభిప్రాయాలు తెలిపినారు. ముఖ్యంగా గోపాల కృష్ణయ్యగారు చాలా progressive గా చెప్పినారు. కలెక్టరు జిల్లా పరిషత్తు సెక్రటరీగా ఉంచే, ఈ decentralisation అనే పద్ధతిని సక్రమంగా నిర్వహించినట్లు అవుతుందా అని వారు సెలవిచ్చినారు. Rajasthan Act లో అతనిని District Development officer గా భావించి, ఒక I. A. S. senior officer ను Zilla Panchayat Secretary గాపెట్టి Standing Committeesకి ఒక non-official ను పెట్టినారు. మనం కూడా అదే పద్ధతిని పెట్టుకొంచె బాగుంటుందని మీద్వారా సభవారికి మనవి చేస్తున్నాను. ఎందుకంచె Collector would be a good co-ordinating officer అని మంత్రిగారు శెలవు నిచ్చారు. Standing Committees లో ఇతర సభ్యులు non-officers ఉంచె Chairman Zilla Parishad ఒక necessary member గా ఉన్నపుడు మరి కలెక్టరుకు ఆ Standing Committee లో ఉంచే కూడ ఆయన influence చేయజాలడు. ఒకవేళ చేసినాగాని ఆ సూచనకూడ సభ్యులు over power చేయగలరు గనుక duel administration వచ్చే. అవకాశం ఉండదు. అందువల్ల మన జిల్లాపరిషత్తుయొక్క executive work అంతా Standing Committees చేయాలని అనుకొంటున్నప్పుడు Collecters ను Standing Committees కు Chairman గా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

మంత్రిగారు దీనిని ఇప్పుడు కాకపోయిన మరొకసారి ఆలోచించి తగిన మార్పులు చేస్తారని ఆశిస్తున్నాను. మంత్రిగారు తన పర్యటనలో జిల్లాపరిషత్తులుగాని, పంచాయితీ సమితులుగాని, బాగా సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని review చేసుకుంటూ orders ఇస్తున్నారు. అవిధంగా చేస్తే, అనేకపనులు సక్రమంగా జరగడానికి వీలవుతుంది. ఉద్యోగులలో non-officials లలో coordination ఉంటుంది. ఇపుడు ఒక Chairman గారు హైదరాబాదుకు వచ్చినప్పుడు వారు ఏమి అన్నారంటే, Planning portfolio ను Chief Minister.లకు ఉంచుకొని వారేప్వయముగా పర్యటన చేస్తూ జిల్లాపరిషత్తు మీటింగులకు attend అవుతూ కలెక్టరును ఇతర ఉద్యోగులను మంద లిస్తూ జిల్లాపరిషత్తు పనులు సక్రమంగా జరిగేటట్లు చేస్తున్నారు. ఆలాగే మీరుకూడా చేస్తే బాగుంటుందని వారు సూచన చేశారు.

(శ్రీ జి. రామరావు (గుడివాడ) : అధ్యక్ష ! ఈ పంచాయితీ బిల్లులో కొన్ని మార్పులుచేస్తూ మంత్రిగారు ఈ రోజున దీనిని ప్రతిపాదించారు. పంచాయితీసమితులలో కొన్నిమార్పులు చేయాలని సూచిస్తున్నాను. పంచాయితీ ప్రెసిడెంట్లు ప్రతిపక్షములో ఉన్న సభ్యులను, తమ అవసరాలనుబట్టి సమయం వచ్చినప్పుడు, వారికి majority లేనప్పుడు suspend చేసే అధికారాన్ని ఉపయోగించుకొని వారిని suspend చేస్తున్నారు. అందువల్ల ఆ చట్టమునుంచి ఆ క్లాజును తీసివేయాలని కోరుతున్నాను. ఆ విధంగా చేయకపోయినట్లయితే, ప్రెసిడెంటుకు వ్యతిరేకంగాఉన్న పక్షంవారికి చాలా అన్యాయం జరుగుతుంది. ఆ విధంగా జరిగినకేసు కూడా మాజిల్లాలో ఒక సమితిలో ఉన్నది. తరువాత M. L. A. లు, M. P. లు సమితి ప్రెసిడెంట్లుగాని, పరిషత్తు Chairman గా గాని ఉంటే దానికి వీలులేదని చట్టాన్ని మార్పుచేశారు. సాధారణంగా ఈ M. L. A. లు, M. P. లు ఎక్కువగా పలుకుబడి కలిగిన వ్యక్తులుగా ఉంటారు. గనుక రాజకీయాలు ఈ పంచాయితీరాజ్ లోకి, ఈ పంచాయితీ సమితులలో పరిషత్తులలోకి రాకుండా వాటిపనులు అవి సక్రమంగా చేసుకోగలవనే, ఉద్దేశంలోనే ఈ మార్పుచేశారు. కాని Co-opted members సమితులలోను, పరిషత్తులలోను ప్రెసిడెంటుగా పోటీ చేయడానికి వీలులేదనే ఒక సవరణ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటె పంచాయితీబోర్డు ప్రసిడెంటుల ద్వారా పంచాయితీలోను సమితులలోను పరిషత్తులలోను పరిపాలనా విధానము సాగాలని కోరేటప్పుడు, ఒక Co-opted member కు direct గా ప్రసిడెంటుగా అవకాశం ఇవ్వకూడదు. సమితిప్రెసిడెంటు పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లు ద్వారానే రావాలి. ఈ సమితి ప్రెసిడెంట్లనుంచి పరిషత్తు Chairman రావాలి. ఆవిధంగా ఈ చట్టాన్ని మార్పు చేయాలని కోరుతున్నాను. సాధారణంగా ఈపంచాయితీ సమితులలో majority లేని పరిస్థితులలో ఈ ప్రెసిడెంట్లు మెంబర్లకు నోటీసు జారీ చేయకుండానే మూడు

మీటింగులకు రాలేదని disqualify చేస్తున్నారు. ఆ పరిస్థితులలో ఆ మెంబర్లు తిరిగి కోర్టుకు వెళ్ళితే గాని వాళ్ళకు అవకాశం చిక్కటం లేదు. అందుచేత మెంబర్లకు ఇచ్చే నోటీసులు register post ద్వారా అందజేసి ఆ acknowledgments ఆఫీసులో వచ్చిన తరువాతనే ఆవిధంగా మూడు మీటింగులకు రాకపోయినట్లయితే disqualify చేయాలనే చట్టంలో మార్పు చేయాలని కోరుతున్నాను. తరువాత elementary school teachers అంటే అన్ని Departments లోను, అన్ని వర్గాలలోను కొంచెము లోపముగా, తక్కువగా చూస్తూ ఉంటారు. సమితులలో ఉన్న B. D. O. లు ప్రెసిడెంట్లు ఆ teachers ను అనేక రకములైన కష్టాలకు గురి చేస్తున్నారు. అందువల్ల ఏ పరిస్థితులలోను school teachres ను అన్యాయంగా కొందరుగా transfer చేయకుండా ఉండే, దానికొరకు ఏ teacher అయినా transfer చేయాలంటే దాని సమితి general body లో ఒక resolution తీసుకు వచ్చి, సభ్యులముందు చర్చించి, దానిని వారు అంగీకరిస్తేనే చేయాలి గాని లేకపోతే చేయకూడదు అనే విధంగా చేస్తే బాగుంటుంది కాన న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఆవిధంగా కాదంటే, జిల్లా విద్యాశాఖాధికారికే ఈ teachers ను transfer చేసే అధికారాన్ని ఇచ్చివేస్తే సరిపోతుంది. ఆ విధంగానైనా చేయాలని కోరుతున్నాను. తరువాత పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లు సమితిద్వారా works contract తీసుకొని చేయడానికి చట్టములో అవకాశం ఉన్నది. ఆ విధంగా పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లు పంచాయితీసమితి order లో గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలలో contract తీసుకొని పనిచేస్తూ ఉంటే, పంచాయితీ సమితిలో ఉన్న officers సరిగా supervise చేసి ఆ పనులు సక్రమంగా జరగడానికి అవకాశం ఉండదు, వారితో ఆఫీసర్లు కఠినంగా ఉండలేరుగనుక, అందువలన పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లు పంచాయితీసమితిలో contract works తీసుకొనే అవకాశం లేకుండా చేయాలని సూచిస్తున్నాను. ముఖ్యంగా teachers గురించి, మంత్రిగారు తగిన సవరణ చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

Mr. Speaker: I now adjourn the House to meet again at 8-30 a. m. tomrrow, the 11th December, 1962.

1-30 P. M. The House then adjourned till Half past Eight of the clock on Tuesday, the 11th December, 1962.